అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 19-3-2023 సమగ్ర తెలుగు దినపత్రిక www.navatelangana.com

సంపుటి : 09 సంచిక : 77 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 10 పేజీలు + సోపతి (వెబ్‌లో) వెల : 8.00



మహారాష్ట్రలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో జరిగిన గిరిజన రైతుల లాంగ్ మార్చ్‌కు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. ఈనెల 12న నాసిక్ నుంచి ముంబయికి అన్న దాతలు చేపట్టిన 200 కిలోమీటర్ల సుదీర్ఘ యాత్రకు ప్రభుత్వం ఎట్టకేలకు స్పందించి వారి డిమాండ్లకు అంగీకరిం చింది. ఎండ, వాన, రాత్రి, పగలును లెక్క చేయ కుండా అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటూ వేలాది మంది రైతులు పాల్గొన్న ఈ లాంగ్ మార్చ్ 'మహా' విజయం సాధించిడం పట్ల రైతులు, రైతు నాయ కులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. డిమాండ్ల విషయంలో ప్రభుత్వం మోసగిస్తే భారీ సంఖ్యలో తిరిగి వస్తామని హెచ్చరించారు.

మహా విజయం

రైతుల ఆందోళనతో దిగొచ్చిన మహారాష్ట్ర సర్కార్

- అన్నదాతల డిమాండ్లకు ఓకే
- ముగిసిన ఏఐకేఎస్ లాంగ్ మార్చ్
- ఆందోళనలు వాయిదా : ప్రకటించిన రైతు నాయకుడు జెపి గవిట్
- మోసం చేస్తే పెద్ద సంఖ్యలో తిరిగి వస్తామన్న రైతులు

ముంబయి : మహారాష్ట్రలో రైతులు గొప్ప విజయాన్ని సాధించారు. డిమాండ్ల కోసం ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో జరిపిన లాంగ్ మార్చ్‌తో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చింది. అన్నదాతల డిమాండ్లకు ఆమోదం తెలిపింది. దీంతో ఏఐకేఎస్ నాయకులు లాంగ్ మార్చ్‌ను ముగించారు. పోరాటాన్ని వాయిదా వేశారు. మార్చ్ ఆగిపోయిన వాసింద్‌లోని ఈద్గా మైదానంలో జరిగిన బహిరంగ సమావేశంలో రైతు నాయకుడు జె.పి గవిత్ ఈ మేరకు ప్రకటన చేశారు. అన్నదాతలు చేపట్టిన లాంగ్ మార్చ్‌లో ఎన్నో ఆటంకాలు, ఇబ్బందులు ఎదురయ్యాయి. రైతులు అనేక బాధలు, ఇబ్బందులను ఎదుర్కొని మరీ ముందుకెళ్లారు. నాసిక్ నుంచి ముంబయికి తమ యాత్రను సాగించారు. ఈ ...5లో

పౌర సంఘం నాయకులు, కార్మికులు, విద్యార్థుల నుంచి మద్దతు

రైతన్నలు చేపట్టిన సుదీర్ఘ మార్చ్‌కు అన్ని వర్గాల నుంచి మద్దతు, సహకారం లభించింది. యాత్ర సమయంలో పలువురు పౌర సంఘం నాయకులు సహాయం చేశారు. వందలాది మంది విద్యార్థులు కూడా ఈ చారిత్రక పోరాటంలో భాగమై అన్న దాతలకు తోడ్పాటునందించారు. రైతులకు సహాయం అందించేందుకే తన తోటి విద్యార్థి నాయకులతో కలిసి వారి పోరాటంలో భాగమైనట్టు మహారాష్ట్ర యూనిట్ ఎస్ఎఫ్ఐ నాయకుడు రోహిత్ తెలిపాడు. రైతు మహా పోరాటంలో పలువురు సీఐటీయూ నాయకులూ పాల్గొన్నారు. వచ్చే నెల 5న ఢిల్లీలో లక్షలాది మంది రైతులు, కార్మికులతో ఆందోళన జరగనున్నదనీ, మహారాష్ట్ర ప్రభుత్వం తలవంచినట్టే కేంద్రంలో మోడీ సర్కారు కూడా దిగొచ్చేలా చేస్తామని రైతులు, రైతు నాయకులు తెలిపారు.

వచ్చే నెల 5న ఢిల్లీలో ఆందోళన

రైతన్నల లాంగ్ మార్చ్, ప్రభుత్వంతో జరిగిన చర్చలలో కార్మిక నాయకులు, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు బి.ఎల్ కరాడ్ సైతం పాల్గొన్నారు. రైతుల డిమాండ్లతో పాటు కార్మికులకు సంబంధించిన అంశాల్లోనూ ప్రభుత్వం సానుకూలంగా చర్యలు తీసుకోనున్నదని కరాడ్ అన్నారు. అయితే, ప్రభుత్వం ఆమోదించినవి రాష్ట్రస్థాయి డిమాండ్లేననీ, ఇంతకంటే పెద్ద సమస్యలు ఇంకా ఉన్నాయని తెలిపారు. తమ సమస్యలపై వచ్చే నెల 5న రైతులు, కార్మికులు దేశ రాజధానిని చుట్టుముడుతారని కరాడ్ అన్నారు. మహారాష్ట్ర నుంచి దాదాపు 10 వేల నుంచి 15 వేల మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.



ప్రజలకు ద్రోహం చేస్తున్న

మోడీ సర్కారు

మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దు

- రాజ్యాంగం స్థానంలో మనుధర్మం అమలవుతుంది..
- పేదలకు ఉచిత విద్యుత్ అందించడమూ ప్రశ్నార్థకమే
- నిరుద్యోగులకు ఏటా 2 కోట్ల ఉద్యోగాలేవీ
- రూ.17 లక్షల కోట్లు కాజేసిన అదానీపై విచారణ లేదు
- రాష్ట్రాల హక్కులను లాగేసుకుంటున్న కేంద్రం
- భూపాలపల్లిలో జనచైతన్య యాత్ర సభలో తమ్మినేని

భూపాలపల్లి నుంచి బొల్లె జగదీశ్వర్

దేశంలోని బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. మోడీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం స్థానంలో మనుధర్మం అమలు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రభుత్వరంగ ప్రయివేటీకరణతో ఇప్పటికే రిజర్వేషన్లు అమలు కావడం లేదన్నారు. భవిష్యత్తులో రిజర్వేషన్లు రద్దయ్యే అవకాశముందని అన్నారు. నమ్మి ఓటేసిన ప్రజలకు బీజేపీ ప్రభుత్వం ద్రోహం చేస్తున్నదని విమర్శించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర శనివారం రెండోరోజు ములుగు, భూపాలపల్లి, పర్ర పట్టణాల్లో సాగింది. భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలన దేశానికి ప్రమాదకరమని అన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీ ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోని నాయకులను సంతలోని గేదెల్లా కొనేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీని కాలుమోపకుండా చేసేందుకే ఈ యాత్రను చేపట్టామని వివరించారు. ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకపోగా.. పకోడీలు అమ్ముకోవడం కూడా ఉద్యోగమేనని బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు యువతను హేళన చేస్తున్నారని చెప్పారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అది చేయకపోగా వ్యవసాయాన్ని, రైతులను ప్రమాదంలోకి నెట్టే మూడు నల్లచట్టాలను తెచ్చారని విమర్శించారు. రైతులు వీరోచితంగా పోరాడి ఆ చట్టాలను రద్దయ్యేలా పోరాడారని గుర్తు చేశారు. 2022 నాటికి ఇల్లు లేని పేదలు దేశంలో ఉండబోరంటూ హామీ ఇచ్చారని ...2లో

అభ్యర్థులకు భరోసానిద్దాం

మరింత పకడ్బందీగా పరీక్షలను నిర్వహిద్దాం

- టీఎస్‌పీఎస్సీపై ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం కేసీఆర్ నిర్ణయం
- సీఎంతో చైర్మెన్ జనార్థన్ రెడ్డి భేటీ
- హాజరైన మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం హాట్‌హాట్‌గా మారిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ శనివారం అత్యవసరంగా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ వ్యవహారంలో గత కొన్ని రోజులుగా రాష్ట్రం అట్టుడుకుతున్నది. నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీల నుంచి నిరుద్యోగులకు న్యాయం చేయడంతో పాటు లీకేజీ బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలనే డిమాండ్ బలంగా వినపడుతున్నది. నిందితుల్లో బీజేపీ క్రియాశీలక కార్యకర్త ఉండటంతో ఆ పార్టీ ప్రమేయంపై బీఆర్ఎస్ పార్టీ వర్గాల నుంచి అనుమానం వ్యక్తమవుతున్నది. టీఎస్‌పీఎస్సీ రద్దు చేయాలనీ, మంత్రులు రాజీనామా చేయాలనే రకరకాల డిమాండ్లను ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముందుకు తెచ్చిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. కేసీఆర్ నిర్వహించిన సమావేశానికి టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ జనార్ధన్‌రెడ్డి హాజరయ్యారు. శనివారం ప్రగతిభవన్‌లో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మెన్ ఘంటా చక్రపాణి కూడా పాల్గొన్నారు. లీకేజీకి దారి తీసిన పరిస్థితులు, అందులో రాజకీయ, సాంకేతిక, ప్రభుత్వ అధికారుల ప్రమేయంపై సీఎం ఆరా తీశారు.

అభ్యర్థులకు భరోసానిచ్చేలా పరీక్షలను మరింత పకడ్బందీగా నిర్వహించాలని నిర్ణయిం చారు. లీకేజీకి ఏ మాత్రం అవకాశం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. విమర్శలకు తావు లేకుండా తదుపరి కార్యాచరణ ఉండాలని కేసీఆర్ ఆదేశించారు.

ఎవరున్నా వదిలిపెట్టం.. కఠినంగా శిక్షిస్తాం

పేపర్ లీకేజీలో బీజేపీపై అనుమానం : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేపర్ లీకేజీ కేసులో ఏ2 ముద్దాయిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి వెనుకాల ఎవ్వరున్నా వదిలేది లేదనీ, కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కె.తారకరామారావు హెచ్చరించారు. సీఎం కేసీఆర్‌తో మంత్రులు, ఉన్నతాధికారుల భేటీ ముగిసిన అనంతరం కేటీఆర్ హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ వ్యవహారం ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పే గానీ.. సంస్థాగత వైఫల్యం కాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. " రాజశేఖర్ రెడ్డి బీజేపీ క్రియాశీలక కార్యకర్త. ఆయన వెనుకాల ఎవరైనా ఉన్నారా..? ఏదైనా కుట్రకోణం ఉందా..? అనే ...2లో

జనంలోకి కాంగ్రెస్

కష్టంగా కలుస్తున్న 'చేతు'లు

- కొనసాగుతున్న రేవంత్‌రెడ్డి యాత్ర
- భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రారంభం
- అనుమతి రాగానే ఉత్తమ్ లేదా మధుయాష్కీ యాత్ర





వివరాలు 5లో..

ఉద్యోగాల పేరుతో

మహిళలకు వల

మత్తు మందు ఇచ్చి లైంగిక దాడులు 5లో..

- ఆస్ట్రేలియాలో 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' సభ్యుడి దుశ్చర్య

బండి సంజయ్‌పై

మహిళా కమిషన్ సీరియస్

రెండున్నర గంటల పాటు విచారణ

- మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయొద్దంటూ హితవు

వివరాలు 5లో..

రవాణా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఏం చేసింది ?

- ట్రాన్స్‌ఫోర్టు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి: సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్



నవతెలంగాణ - అడిక్‌మెట్

సమాజ గమనంలో కీలకపాత్ర పోషిస్తున్న రవాణారంగ కార్మికుల సంక్షేమానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఏమిచేసిందో సమాధానం చెప్పాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ప్రశ్నించారు. ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద 48 గంటల రిలే నిరాహార దీక్ష ముగింపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మోటార్ వెహికల్ యాక్ట్ 2019ని తెచ్చి ట్రాన్స్‌పోర్ట్ కార్మికులపై భారాలు వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి అరకొర ఆదాయాలను కూడా కొల్లగొడుతోందన్నారు. రైతుల పోరాట స్ఫూర్తితో ఈ భారాలకు వ్యతిరేకంగా ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు కదలాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అలా ఆలోచించేలా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ చైతన్యంతో పోరాడాలని సూచించారు. సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ నగర కార్యదర్శి కె.అజయ్ బాబు, టీఆర్ సీపీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు కె.సతీష్ మాట్లాడారు. అన్ని రంగాల కార్మికులతోపాటు ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి సమస్యల్ని పరిష్కరించకపోగా విపరీతమైన చలాన్లు, పెనాల్టీలు వేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల కనుగుణంగా ఆదాయాలు లేక ఇబ్బందులు పడుతున్న కార్మికుల్ని వేధించడం ఎలా సమంజసం అని ప్రశ్నించారు. ఏదైనా ప్రమాదం జరిగి గాయపడితే, జబ్బు చేస్తే ఆదుకునే దిక్కులేదని, వీరి సంక్షేమానికి ఏ స్కీములు లేవని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో తెలంగాణ ఆల్ డ్రైవర్స్ యూనియన్ సెక్రెటరీ కిరణ్‌బాబు, ఏఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ నాయకులు ఎండి కలీమ్, ఉమేష్ రెడ్డి, అహ్మద్‌ఖాన్, గౌస్, సురేష్, మహేష్, జునైద్, ఆర్బుస్ ఖాన్, అనీఫ్ తదితరులు కూర్చున్నారు. హరి, శ్యామ్, వాహిద్, ఫారీద్, మోహినుద్దీన్, మోయిన్, శ్రీను, భిక్షపతి, నబి, ఆసిఫ్, నసిర్ తదితరులు పాల్గొన్నారు.

మనువాద పునరుద్ధరణను తిప్పికొడదాం : టీపీఎస్కే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మనువాద పునరుద్ధరణను తిప్పికొట్టాలని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (టీపీఎస్కే) పిలుపునిచ్చింది. శనివారం టీపీఎస్కే కార్యదర్శి కె.హిమబిందు అధ్యక్షతన రాజ్యాంగ హక్కులన్నీ మహిళల హక్కులే అనే అంశంపై సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వాలు హిందుత్వం పేరుతో మనవాద పునరుద్ధరణను తీసుకొస్తున్నాయనీ, అన్ని రంగల్లో స్త్రీని బానిసగా చూసే విధానాన్ని ముందుకు తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీలపై జరిగే హింసను, అణచివేతను, వివక్షను వారు తిరస్కరిస్తున్నారని వివరించారు. పురుషాధిక్యతను ప్రశ్నించే గొంతుల తీవ్రత పెరిగిందని తెలిపారు. టీపీఎస్కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆకాశంలో సగం మాత్రమే కాదు...అవకాశాల్లోనూ సగం కావాలనీ,, ఐక్య మహిళా పోరా టాలను బలోపేతం చేసుకుంటూ ప్రజలే రాజ్యాంగ రక్షకులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళలను కించపరిచే సోషల్ మీడియా యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళలు ప్రదర్శించిన డ్యాన్సులు, జానపద నృత్యాలు, పాడిన మహిళా చైతన్య గీతాలు ఆకర్షించాయి. ప్రజా పాటకు వీణా వాయిద్యం వాయించిన పద్మ సభికుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో శైలజ మోహన్, కృష్ణ కుమారి, సుజావతి, శాస్త్రి, రమ, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ద్రోహం చేస్తున్న మోడీ సర్కారు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. అది ఎక్కడా అమలు చేయలేదన్నారు. 2022 నాటికి బుల్లెట్ రైలు తెస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ దాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతున్నారని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమాధికారం, సామాజిక న్యాయం, ఫెడరలిజం ప్రమాదంలో పడ్డాయని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారనీ, విమర్శించిన వారిపై రాజద్రోహం కేసులు పెడుతున్నారని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చివరికి ఎమ్మెల్సీ కవిత మీద ఈడీ కేసులు పెట్టినా బెదరకుండా బీజేపీకి వ్యతిరేకంగా కేసీఆర్ పనిచేస్తున్నారని చెప్పారు. కవిత నేరం చేస్తే శిక్షపడాల్సిందేనని అన్నారు. అయితే మోడీ స్నేహితుడు అదానీ రూ.17 లక్షల కోట్లు కాజేశారని విమర్శించారు. ఆయన మీద కేసు ఎందుకు నమోదు చేయలేదనీ, విచారణ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా ప్రయివేటు సంస్థలకు కట్టబెడుతున్నారని అన్నారు. దానివల్ల రిజర్వేషన్లు అమలు కాకుండా పోతాయన్నారు. కరెంటు మీద రాష్ట్రాల అధికారాలను కేంద్రం గుంజుకుంటున్నదని విమర్శించారు. దానివల్ల ఉచిత విద్యుత్ అమలయ్యే అవకాశం లేదన్నారు. దీనివల్ల పేదలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కులవ్యవస్థ అలాగే కొనసాగాలని బీజేపీ కోరుకుంటున్నదని చెప్పారు. మనువాదం ప్రకారం స్త్రీ, పురుషులు సమానం కాదన్నారు. గోల్వాల్కర్ రాసిన గ్రంథంలో ఆడవారు మనుషులే కాదని అన్నారు. దీనిపై చర్చకు సిద్ధమా? అని బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. బీజేపీ ప్రమాదానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో పోడు భూములు, ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య, ధరణిలో లోపాలను సరిదిద్దాలని కోరారు. పోడు భూములకు 11 లక్షల ఎకరాలకు పట్టాలివ్వాలని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలివ్వాలనీ, ఆ భూములను క్రమబద్ధీకరించాలని కోరారు.

రాజకీయ పునరేకీకరణ జరగాలి : గండ్ర

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామికవాదులంతా ఒకే వేదిక మీదకు రావాలనీ, రాజకీయ పునరేకీకరణ జరగాలని అన్నారు. అప్పుడే ప్రజాస్వామ్యం ముందుకుపోతుందన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలదోసేందుకు కుట్ర చేస్తున్నారని చెప్పారు. కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవాలో మెజార్టీ లేకున్నా అధికారంలోకి వచ్చారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకే అదానీ కుబేరుల జాబితాలో చేరిపోయారని చెప్పారు. రైల్వే, ఎయిర్‌పోర్టులు, బీహెచ్‌ఈఎల్ వంటి సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణకే తలమానికమైన సింగరేణి బొగ్గును పవర్ ప్రాజెక్టుకు కేటాయించకుండా నష్టాలపాలు చేసేందుకు కుట్ర చేసిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నిటినీ అదానీ, అంబానీలకు ఇవ్వాలని మోడీ భావిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా కూలదోసేందుకు చేసిన ప్రయత్నాలను కేసీఆర్ గమనించారు కాబట్టే బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని చెప్పారు. దీంతో కేసీఆర్‌ను జైల్లో పెడతామంటూ బీజేపీ రాష్ట్ర నాయకులంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కవితను ఈడీ ఇబ్బంది పెడుతున్నదనీ, న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఆమెను విచారణ చేస్తున్నారని విమర్శించారు. ఈడీ, సీబీఐ దాడులకు భయపడేది లేదన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని దేశం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఐ(ఎం), బీఆర్ఎస్‌తోపాటు ఇతర లౌకికశక్తులన్నీ కలిసి ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని చెప్పారు. త్వరలోనే పోడు భూములకు పట్టాలిస్తామన్నారు. 58,59 జీవోల ప్రకారం ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న పేదలకు ఇండ్ల స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామని అన్నారు. కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా మోటార్లకు మీటర్లు పెట్టేది లేదంటూ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించారని చెప్పారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు అందరం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ ఎదగకుండా కేంద్రంలో అధికారంలోకి రాకుండా ప్రజాస్వామిక, లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని సీపీఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ చెప్పారు. బీజేపీ ఆజాదీకా అమృత్ మహోత్సవాలు కాకుండా అంబానీ, అదానీ అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బి సాయిలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అదానీపై విచారణలో జాప్యం ఎందుకు? : ఏచూరి



తిరువనంతపురం: అదానీ అక్రమాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రశ్నించారు. సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ యాత్ర ముగింపు సందర్భంగా తిరువనంతపురంలోని పుత్తిరికందం మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేరళలోని140 నియోజక వర్గాల మీదుగా సాగిన పాదయాత్రలో దేశాన్ని ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలపై చర్చించగలిగామని అన్నారు. మోడీ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ధ్వంసమవుతోందని విమర్శించారు. భారతదేశంలో క్రోనీ క్యాపిటలిజం కనిపిస్తోందని తెలిపారు. అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచార ణను ప్రకటించేందుకు మోడీ ఎందుకు వెనుకాడుతున్నారని ఏచూరి ప్రశ్నిం చారు. ఎవరైనా విమర్శిస్తే దేశ వ్యతిరేకులు అవుతారని అన్నారు. కేరళను కేం ద్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేస్తోందని విమర్శించారు. ప్రజాధనాన్ని దోచు కుంటున్న వారికి కేంద్రం అండగా నిలుస్తోందని ఏచూరి తెలిపారు.

రాష్ట్రపతి ప్రశంసలే మోడీ, అమిత్ షాలకు సమాధానం

రాష్ట్రపతి స్వయంగా కేరళ ప్రభుత్వానికి సర్టిఫికెట్ ఇచ్చారని పేర్కొన్న ఏచూరి.. కేరళ ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలను ప్రోత్సహిస్తోందని సూచించారు. ప్రశ్నించిన వారిని దేశ వ్యతిరేకులుగా మార్చే వైఖరికి వ్యతిరేకంగా ఈ మార్చ్ అని ఏచూరి తెలిపారు. తనకు140 కోట్ల మంది భారతీయుల మద్దతు ఉందని మోడీ చేస్తున్న ప్రచారం హాస్యాస్పదమన్నారు. గత ఎన్నికల్లో ఓటేసిన వారిలో 37 శాతం మందే బీజేపీ అనుకూలంగా ఓటు వేశారని తెలిపారు. కేంద్రం సబ్సిడీ కింద ఆహార ధాన్యాలకు కోత విధించిందన్నారు. ఈ విషయంలోనూ మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. అందుకోసం గవర్నర్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

వచ్చే నెల మూడు నుంచి పదో తరగతి పరీక్షలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

వచ్చే నెల మూడు నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశించారు. పరీక్షల నిర్వహణపై శనివారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయంలో మంత్రి సమీక్షించారు. విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 24 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచటమే గాక, పాఠశాలలకు కూడా పంపుతామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారనీ, ఇందు కోసం 2,652 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

ఎవరున్నా వదిలిపెట్టం.. కఠినంగా శిక్షిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కోణంలో దర్యాప్తు చేయాలని డీజీపీని కోరాం. నిరాధారంగా మాట్లాడటం లేదు. బీజేపీ కార్యకలాపాల్లో రాజశేఖర్ రెడ్డి పాల్గొంటున్నారు. ఆ పార్టీకి అనుకూలంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు. ఆ పార్టీకి ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్న ఫోటోలు కూడా బయటకు వచ్చాయి. అలాంటి వ్యక్తి దీని వెనుకాల ఉన్నాడంటే మాకు చాలా అనుమానం ఉంది...." అని కేటీఆర్ తెలిపారు. " ఇలా వరుసగా నోటిఫికేషన్లు ఇస్తూ పోతుంటే దాన్ని కుట్ర అని బండి సంజయ్ అన్నారు. నోటిఫికేషన్లు ఇచ్చి మా దగ్గరికి రాకుండా కుట్ర చేస్తున్నారని ఆయన గతంలో వ్యాఖ్యానించారు. నోటిఫికేషన్లు ఇవ్వడం, పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం కుట్ర అని మాట్లాడుతున్న సంజయ్ పార్టీకి చెందిన వ్యక్తే ఏ2గా దొరికాడు. దీని వెనుకాల ఏదైనా కుట్ర కోణం ఉందా?

ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం జరుగుతుందా..? అప్రతిష్టపాలు చేయాలనే కుట్ర ఏమైనా ఉందా..? అనే అంశాలపై విచారణ జరిపించాలని డీజీపీని కోరాం. పేపర్ లీక్ వెనుకాల బీజేపీ, టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎవరున్నా వదిలిపెట్టేది లేదు. వెయ్యికి వెయ్యి శాతం వందకు వంద శాతం తప్పకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.." అని కేటీఆర్ స్పష్టం చేశారు.పిల్లల జీవితాలతో ఆడుకోవద్దు అని ఆయా రాజకీయ పార్టీలకు కేటీఆర్ ఈ సందర్భంగా సూచిం చారు. రాజకీయాల్లో విజయాలు, ఓటములు సర్వసాధారణం. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రభుత్వాన్ని బద్నాం చేయడం కోసం, పిల్లల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టడం సరికాదని హితవు పలికారు. ' మంచేదో... చెడోదో ప్రజలకు తెలుసు. మీ వ్యాఖ్యానాల వల్ల సున్నిత మనస్కు లైన పిల్లలను ఇబ్బంది పెట్టొద్దు ... ' అని కేటీఆర్ ప్రతిపక్షాలకు సూచించారు. కమిషన్‌లో ఇద్దరు వ్యక్తులు చేసిన తప్పు మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలో పరీక్షలు.. మళ్లీ ఫీజు చెల్లించక్కర్లేదు..

"టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణను మరింత పకడ్బందీగా చేపట్టేందుకు చేయాల్సిన మార్పులను చేస్తాం. నాలుగు పరీక్షలు రద్దయ్యాయి. ఈ పరీక్షలను రాసే విద్యార్థులు ఎవరూ ఫీజు చెల్లించనవసరం లేదు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నవారెవరూ ఫీజు చెల్లించనక్కర్లేదు. మార్పులు తీసుకొచ్చి మరోసారి ఇలాంటి పొరపాటు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకొని సాధ్యమైనంత త్వరగా పరీక్షలు నిర్వహిస్తాం. గతంలో దరఖాస్తు చేసుకున్న వారంతా పరీక్ష రాసేందుకు అర్హులే. ఈ నాలుగు పరీక్షలకు సంబంధించి కోచింగ్ మెటీరియల్ అంతా ఆన్‌లైన్లో పెడతాం. ఉచితంగా మెటీరియల్ ఇచ్చే బాధ్యత మాది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టడీ సర్కిళ్లను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాం. రీడింగ్ రూమ్‌లను సైతం 24 గంటలూ తెరిచే ఉంచాలని నిర్ణయించాం. ఉచిత మెటీరియల్‌తో పాటు ఉచిత భోజన వసతి కూడా అందిస్తాం. ఆయా జిల్లాల కలెక్టర్లు వీటిని పర్యవేక్షిస్తారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావడానికి సహకరిస్తాం" అని కేటీఆర్ వివరించారు.

రాజకీయ నిరుద్యోగుల మాటలు పట్టించుకోవద్దు

తెలంగాణ యువత రాజకీయాలకు అతీతంగా గతంలో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం పాల్గొన్నదని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాజకీయ నిరుద్యోగులు చేసే వ్యాఖ్యలను పట్టించుకోవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. ఎనిమిదేండ్లుగా టీఎస్‌పీఎస్సీ ఎంతో చిత్తశుద్ధితో పని చేస్తున్నదని తెలిపారు.

చిన్న లోపం తలెత్తినా సరిదిద్దుకొనే సంస్కారం తమకు ఉందన్నారు. అపోహలు సృష్టించే వారిని విశ్వసించవద్దని కోరారు. దేశంలోనే అత్యుత్తమ పబ్లిక్ సర్వీస్ కమిషన్లలో ఒకటిగా టీఎస్‌పీఎస్సీ పేరుగాంచిందని మంత్రి తెలిపారు. ఎన్నో రకాల సంస్కరణలు, మార్పులు, కాలానుగుణంగా సాంకేతికతను జోడించి కీలక నిర్ణయాలతో ముందుకెళ్తోందన్నారు. ఎలాంటి అనుమానాలు రావొద్దనే పరీక్షలు రద్దు చేశాం. క్వాలిఫై అయిన వాళ్లు పెద్ద మనసుతో అర్థం చేసుకోవాలని కోరారు. అపోహలు, అనుమానాలు, దుష్ప్రచాలు నమ్మొద్దని సూచించారు. సిట్ విచారణ పూర్తయితే అన్ని విషయాలూ బయటకు వస్తాయని ఆయన చెప్పారు.

అక్కడ ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేశారా?

ఐటీశాఖ మంత్రి రాజీనామా చేయాలన్న బీజేపీ డిమాండ్‌పై మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటీ శాఖ మంత్రికి, లీకేజీకి ఏం సంబంధం? రాష్ట్రంలో కంప్యూటర్లన్నింటికీ నేను బాధ్యుడినా? బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్ లో 13 సార్లు పేపర్ లీకైంది. మధ్యప్రదేశ్‌లో ముఖ్యమంత్రిపైనే ఆరోపణలు వచ్చాయి. అస్సాంలో పోలీసు పరీక్ష పేపర్ లీకైంది. అక్కడ ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేశారా? అని కేటీఆర్ ఎదురు ప్రశ్నించారు. రాజకీయాల కోసం బీజేపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

రవాణా ఆదాయం రూ.6,285 కోట్లు

- ఉన్నతాధికారులతో మంత్రి పువ్వాడ సమీక్ష



నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రవాణాశాఖ ఆదాయం రూ.6,285 కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆ శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారంనాడాయన ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మొత్తం 1.53 కోట్ల వాహనాలు ఉన్నాయనీ, 2021–22లో రూ.3,971 కోట్ల ఆదాయం రాగా, 2022–23లో మార్చి 17వ తేదీ నాటికి రూ.6,055 కోట్ల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. గతేడాదితో పోలిస్తే రూ.2,309 కోట్ల ఆదాయం అదనంగా వచ్చిందని వివరించారు. ఈనెలాఖరు నాటికి ఈ ఆదాయం రూ.6,285 కోట్లకు చేరుతుందని అంచనా వేశామన్నారు. రవాణాశాఖకు పన్నులు కట్టకుండా తిరుగుతున్న వాహనాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ ద్వారా తనిఖీలు చేసి 21,347 వాహనాలను గుర్తించినట్టు తెలిపారు. వీటి నుంచి ప్రభుత్వానికి కట్టవలసిన రూ.54.21 కోట్ల పన్నులు, పెనాల్టీగా రూ.9.37 కోట్లు...మొత్తంగా రూ.63.58 కోట్లు వసూలు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాలు, రవాణాశాఖ కార్యదర్శి కే శ్రీనివాసరాజు, కమిషనర్ బుద్ధ ప్రకాశ్‌జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆటలు

తీరంలో తేల్చేస్తారా?

సిరీస్ విజయంపై భారత్ గురి

వన్డే సిరీస్‌పై భారత్ కన్నేసింది. వాంఖడేలో విజయంతో బోణీ కొట్టిన భారత్ నేడు విశాఖ తీరంలో సిరీస్ విజయాన్ని తేల్చేం దుకు సిద్ధమవుతోంది. మరోవైపు కంగారూ సేన సైతం సిరీస్ ఆశలను చెన్నై చెపాక్‌కు తీసుకెళ్లేందుకు సర్వశక్తులూ ఒడ్డనుంది. విశాఖ తీరంలో భారత్, ఆస్ట్రేలియా రెండో వన్డే పోరు నేడు.



తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, కెఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి.

ఆస్ట్రేలియా : ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లబుషేన్, జోశ్ ఇంగ్లిశ్, కామెరూన్ గ్రీన్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, సీన్ అబాట్, మిచెల్ స్టార్క్, ఆడం జంపా.

- ఆసీస్‌తో రెండో వన్డే పోరు నేడు - మధాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-విశాఖపట్నం

సుమారు మూడేండ్ల విరామం అనంతరం విశాఖపట్నానికి వన్డే క్రికెట్ ఉత్సాహం వచ్చింది. 2019లో ఇక్కడ చివర వన్డే జరుగగా.. నేడు భారత్, ఆస్ట్రేలియాలు 50 ఓవర్ల ఫార్మాట్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. అగ్రజట్ల నడుమ పోరుతో అభిమానులు రెట్టించిన ఉత్సాహంతో ఎదురుచూస్తున్నారు. 1–0తో విశాఖకు వచ్చిన టీమ్ ఇండియా నేడు రోహిత్ శర్మ సొంతగడ్డపై సిరీస్‌ను చుట్టేయాలని చూస్తోంది. స్మిత్ సారథ్యంలోని ఆసీస్ ఎప్పుడూ పోరాట స్ఫూర్తి కనబర్చుతుంది. వన్డేల్లోనూ కంగారూ జట్టు సిరీస్‌ను సమంచేసేందుకు బరిలోకి దిగుతోంది.

రోహిత్ వస్తున్నాడు

వ్యక్తిగత కారణాలతో తొలి వన్డేకు దూరమైన కెప్టెన్ రోహిత్ శర్మ.. అమ్మమ్మ ఊరు విశాఖపట్నం మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చాడు. రెగ్యులర్ కెప్టెన్ రాకతో టీమ్ ఇండియా మరింత ఉత్సాహంతో సిరీస్ వేట సాగించనుంది. టెస్టు సిరీస్‌లో ఫామ్ సాధించిన రోహిత్ శర్మ.. అదే జోరులో వైట్‌బాల్ ఫార్మాట్‌లో చెలరేగుతాడని జట్టు భావిస్తోంది. రోహిత్ రాకతో ఇషాన్ కిషన్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. వన్డేల్లో నిరాశపరుస్తున్న సూర్యకుమార్ యాదవ్.. వాంఖడేలో డకౌట్ అయ్యాడు. విశాఖలో సూర్యకు మరో అవకాశం లభించనుంది. అతడు ఈ ఫార్మాట్‌లో వీలైనంత త్వరగా సత్తా చాటితేనే తుది జట్టులో నిలువగలడు. టెస్టుల్లో విఫలమైన కెఎల్ రాహుల్ తొలి వన్డేలో దంచి కొట్టాడు. రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యలు మెప్పించారు. ఇక సీమర్లు సిరాజ్, షమిలు అద్భుతంగా ఆసీస్‌ను కట్టడి చేశారు. చైనామన్ కుల్దీప్ యాదవ్ తన మ్యాజిక్‌కు పదును పెట్టాల్సి ఉంది. నేడు విశాఖ మ్యాచ్‌లో భారత్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.

పుంజుకుంటారా?

వాంఖడే వన్డేలో ఆస్ట్రేలియా తేలిపోయింది. తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 50 ఓవర్ల పాటు వికెట్లను నిలుపుకోలేదు. మిచెల్ మార్ష్ ఒక్కడే ఆసీస్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. టెస్టు సిరీస్‌లో రాణించిన ట్రావిశ్ హెడ్, మార్నస్ లబుషేన్, కామెరూన్ గ్రీన్‌లపై ఆసీస్ భారీ అంచనాలు పెట్టుకుంది. జోశ్ ఇంగ్లిశ్, మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేస్తే ఆసీస్‌కు తిరుగుండదు. మిచెల్ స్టార్క్ పేస్ విభాగానికి సారథ్యం వహిస్తున్నాడు. సీన్ అబాట్‌తో కలిసి అతడు భారత టాప్ ఆర్డర్‌కు సవాల్ విసరాలని భావిస్తున్నాడు. ఆడం జంపా విశాఖలో స్పిన్ అనుకూలతను సొమ్ము చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. విశాఖ వన్డేలో ఓడితే సిరీస్‌పై ఆశలు ఆవిరి కానున్న పరిస్థితుల్లో ఆస్ట్రేలియా చావోరేవో తేల్చుకోనుంది.

వర్షం ముప్పు?

విశాఖ వన్డే మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. నేడు విశాఖలో భారీ వర్షం సూచనలు కనిపిస్తున్నాయి. మధ్యాహ్నం వర్షం కురు వనుండగా.. సాయంత్రం 8 గంటల సమయంలో భారీ వర్ష సూచనలు ఉన్నాయి. డక్‌వర్త్ లూయిస్ పద్ధతిని దృష్టిలో ఉంచుకుని టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకోనుంది. ఇక్కడ జరిగిన 9 వన్డేల్లో 7 వన్డేల్లో ఫలితం తేలగా.. ఏడింట్లో భారత్ విజయాలు నమోదు చేసింది. చివరగా ఇక్కడ విండీస్‌తో జరిగిన వన్డేలో భారీ స్కోర్లు నమోదయ్యాయి. నేటి మ్యాచ్‌లోనూ పరుగుల వరద పారేలా పిచ్ సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.



భైరి ఇందిర గొప్ప సృజనకారిణి

హైదరాబాద్ : భైరి ఇందిర కథకురాలిగా, విమర్శకురాలిగానే కాక తెలంగాణలో తొలి గజల్ కవయిత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారనితెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ చివరి వరకు సాహిత్యంతో మమేకమై జీవించారని ఆమెకు నివాళులర్పించారు. ఇందిర సాహితీ స్రవంతిలో, తెలంగాణ సాహితిలో కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అద్భుతమైన కవయిత్రిని సాహితీ లోకం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 19వ తేదీన కన్నుమూసిన ప్రముఖ కవయిత్రి భైరి ఇందిర సాహిత్య స్మరణ కార్యక్రమాన్ని తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ రచయిత్రి ఇందిర స్నేహితురాలైన సమ్మెట ఉమాదేవి మాట్లాడుతూ నిక్కచ్చిగా, సూటితత్వంతో ఉన్నా అందరినీ స్నేహించే స్వభావం ఆమె సొంతం అని ఆమె పేరిట తెలుగు యూనివర్సిటీ, మిత్రులు, కుటుంబ సభ్యులు కలిసి భైరి ఇందిర గజల్ పురస్కారం ఒకటి ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు. వీలునామా సంకలనం తీసుకురావడం ఆమె చివరి కోరికని, దాన్ని తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో త్వరగా తీసుకొస్తే మంచిదని ప్రముఖ రచయిత్రి జ్వలిత అన్నారు. ఆమె రాసిన సాహిత్యాన్ని ఈ సందర్భంగా సాహిత్య కారులు గుర్తు చేసుకు న్నారు. భైరి ఇందిర కుమార్తె హిమజ తల్లి రాసిన గజల్ పాడి కన్నీటి పర్యాంతమయ్యారు. ఆమె కుమా రుడు రఘురాం తల్లి గురించి ఓ కవిత రాసుకొచ్చి సభలో వినిపించారు. ఈ సభకు తెలంగాణ సాహితి రాష్ట్ర సహాయకార్యదర్శి సలీమ అధ్యక్షత వహించగా నాయకులు రాంపల్లి రమేష్, తంగిరాల చక్రవర్తి, రూప రుక్మిణి, మెరెడ్డి రేఖ పాల్గొన్నారు.

ప్రారంభమైన భారత్ గౌరవ్ రైల్

ప్రయాణీకులకు స్వాగతం పలికిన జీఎం అరుణ్‌కుమార్ జైన్



నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి మొదటి భారత్ గౌరవ్ రైలు శనివారం ప్రారంభమైంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రయాణీకులను సంప్రదాయబద్ధంగా సాదర ఆహ్వానం పలికి, స్వాగత కిట్‌లను అందచేశారు. ఈ సందర్భంగా రైలును, రైల్వేస్టేషన్‌ను సుందరంగా ముస్తాబు చేశారు. రైలు ప్రారంభానికి ముందు సంప్రదాయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్‌తో పాటు కాజీపేట, ఖమ్మం రైల్వే స్టేషన్లలోని ప్రయాణీకులకూ సాదర స్వాగతం లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని అన్ని స్టాపింగ్ స్టేషన్లలో వంద శాతం యాత్రీకులతో రైలు నిండిపోయింది. ఐఆర్‌సిటిసి చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రజనీ హసిజా తదితరులు ప్రయాణీకులకు స్వాగతం పలికారు. "పుణ్య క్షేత్ర యాత్ర: పూరి – కాశి – అయోధ్య" పేరుతో ఈ పర్యాటక రైలును ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సిటిసి) నిర్వహిస్తున్నది. రైలు, రోడ్డు రవాణాతో సహా, వసతి సౌకర్యం, క్యాటరింగ్ ఏర్పాట్లు (ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సమకూరుస్తారు. ఈ పర్యటనలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్‌లోని ముఖ్యమైన చారిత్రక ప్రదేశాలను 8 రాత్రులు / 9 పగలు వ్యవధిలో సందర్శించడం జరుగుతుంది. రైలు ప్రయాణీకుల డిమాండ్లకు అనుగుణంగా ఏసీ, నాన్–ఏసీ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో 9 స్టేషన్లలో మాత్రమే ఈ రైలు ఆగుతుంది. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జాన్‌ప్రసాద్, డివిజనల్ రైల్వే మేనేజర్ సికింద్రాబాద్ డివిజన్ అభయ్ కుమార్ గుప్తా, జీజీఎం ఐఆర్‌సిటిసి పి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రధాని మోడీకి కృతజ్ఞతలు : అమ్మనబోలు ప్రకాశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి తెలంగాణ స్టేట్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ అసోసియేషన్స్ అధ్యక్షులు అమ్మనబోలు ప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెక్స్‌టైల్ పార్కు రాకతో ఈ రంగంలో వ్యాపారుల కష్టాలు తీరుతాయని తెలిపారు. గతంలో ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెచ్చుకుని నిల్వ ఉంచుకోవడం ద్వారా ఆ డిజైన్లు కాలం చెల్లి నష్టాలు వాటిల్లే దుస్థితి తప్పుతుందని పేర్కొన్నారు. పత్తి అధికంగా ఉత్పత్తి అయ్యే తెలంగాణలో ఈ పార్కు ఏర్పాటుతో యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు ప్రభుత్వానికీ ఆదాయం పెరుగుతుందని వివరిచారు.

కథ ముగిసింది

- సెమీస్‌లో ఓడిన గాయత్రి జోడీ
- ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్



బర్మింగ్‌హామ్: స్టార్ షట్లర్లు నిరాశపరుస్తున్నా.. సెమీఫైనల్స్‌కు చేరుకుని ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్‌లో టైటిల్ ఆశలు రేపిన యువ జోడీ కథ ముగిసింది. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ జంట సెమీఫైనల్లో పోరాడి ఓడింది. వరుస గేముల్లో దక్షిణ కొరియా జోడీ భారత జంటపై విజయం నమోదు చేసింది. 10–21, 10–21తో 46 నిమిషాల్లోనే ఫైనల్స్ బెర్త్‌ను ప్రత్యర్థికి కోల్పోయారు గాయత్రి, ట్రెసా. మంచి అంచనాలతో సెమీస్ సమరానికి వచ్చిన గాయత్రి, ట్రెసా జంట రెండు గేముల్లోనూ నిరాశపరిచారు. అంచనాలను అందు కోలేకపోయారు. తొలి గేములో 6–11తో విరామ సమయానికి భారీ వెనుకంజ వేసిన గాయత్రి, జాలీ జంట మళ్లీ పుంజుకోలేదు. రెండో గేమ్‌లో సైతం గాయత్రి, ట్రెసాలు ఏమాత్రం పుంజుకోలేక పోయారు. 1–1 తర్వాత ఏ దశలోనూ దక్షిణ కొరియా అమ్మాయిలను అందు కోలేక పోయారు.

4–11తో బ్రేక్ సమ యానికి వెనుకంజ వేసిన మనోళ్లు.. ద్వితీ యార్థంలోనూ చతికిల పడ్డారు. ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ చాంపియన్‌షిప్ ఫైనల్లో అడుగుపెట్టే చారిత్రక అవకాశాన్ని చేజార్చుకున్నారు.



24న చలో విద్యుత్ సౌధ జయప్రదం చేయండి

- విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ, ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలి : టీఎస్‌పీఈజేఏసీ పిలుపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఉద్యోగుల పీఆర్సీ, ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌లోకి మార్పుతో పాటు ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న చలో విద్యుత్ సౌధ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్టు తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీఎస్‌పీ ఈజేఏసీ) పిలుపునిచ్చింది. విద్యుత్ ఉద్యో గులు ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరింది. శని వారంనాడిక్కడి టీఎస్‌ఆర్టీసీ కళ్యాణ మండపంలో టీఎస్‌పీఈజేఏసీలోని కార్మిక, ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశం జరి గింది. పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జేఏసీ చైర్మెన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్ రావు, కో చైర్మెన్ శ్రీధర్, కో కన్వీనర్ బీసీ రెడ్డి, జాయింట్ సెక్రటరీ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 ఏప్రిల్ 1 నుంచి వేతన సవరణ ఇవ్వాలని యాజమాన్యానికి నోటీసు ఇచ్చామనీ, దానికి అనుగుణంగానే ఆందోళనలకూ పిలుపు ఇచ్చామన్నారు. అయితే పలు మార్లు యాజమాన్యం చర్చలకు ఆహ్వానించినా, అవి ఓ కొలిక్కి రాలేదనీ, మరికొంత గడువు కావాలని యాజ మాన్యం కోరడంతో తమ ఆందోళనలను వాయిదా వేసుకున్నామని వివరించారు. అయితే మార్చి 24న చలో విద్యుత్‌సౌధ ఆందోళనను జరుపుతామని ముందుగానే చెప్పామని తెలిపారు. దాన్ని జయప్రదం చేయడం కోసం 18వ తేదీ హైదరా బాద్‌లో, 20న వరంగల్, 21న పాల్వంచలో సన్నాహక సమావేశాలు జరపాలని నిర్ణయించామన్నారు. దానిలో భాగంగానే శనివారం సమావేశం నిర్వ హించినట్టు వివరించారు. పెన్షనర్లు, ఆర్టిజన్లకూ వేతన సవరణ జరగాలని కోరారు. సన్నాహక సమావేశాలను జయప్రదం చేస్తూ, 24న జరిగే 'చలో విద్యుత్ సౌధ'లోపెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ వైస్ చైర్మెన్ అనీల్, వజీర్, జాయింట్ సెక్రటరీలు శ్యామ్ మనోహర్, వెంకన్న గౌడ్, సుధాకర్‌రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నారాయణ్ నాయక్, నాగరాజు, మోజెస్, శ్రీనివాస్, నితిన్ కుమార్, అరవింద్ కుమార్, రవీందర్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సదానందం, శ్రీనివాస్, పివి రావు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వానతో నష్టమైన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- తక్షణమే పంటల నష్టాన్ని అంచనా వేయాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవల ఈదురుగాలులు, వడగండ్ల వానతో రాష్ట్రంలోని మొక్కజొన్న, మామిడి, మిరప, అరటి వంటి పంటలు నాశనమయ్యాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతుకు పంట చేతికొచ్చే సమయంలో ఈదురు గాలుల వల్ల నష్టం జరగడంతో వారు కోలుకున్న పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏ యే పంటలు దెబ్బతిన్నాయి.., ఎన్ని ఎకరాల్లో నష్టం వాటిల్లిందో, ఎంతమంది చనిపోయారో, ఎన్ని మూగజీవాలు చనిపోయాయో తక్షణమే సర్వే చేయాలని కోరారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతే కాకుండా పిడుగుపాటుతో మూగజీవాలు, పశువుల కాపర్లు ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ఔషధ, సుగంధ మొక్కలను విరివిగా పెంచాలి

కిసాన్ మేళాలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఔషధ, సుగంధ మొక్కలను విరివిగా పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్‌లో ఆయా మొక్కల పెంపకంపై కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ మరియు ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ మరియు అరోమటిక్ ప్లాంట్స్ (సీఐఎంఏపీ) సంయుక్తంగా నిర్వహించిన కిసాన్ మేళాలో మంత్రి మాట్లాడారు.

చేనేతపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలి : ఎమ్మెల్సీ ఎల్ రమణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల శాసనమండలి సభ్యులు ఎల్.రమణ శనివారం ఒక ప్రకటనలో దన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించిన అజాంజాహి మిల్లు గతంలో మూత పడిందనీ, దీంతో అందులో పని చేసిన కార్మికులతో పాటు, ఉమ్మడి కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాకు చెందిన నేత కార్మికులు రాష్ట్రంలో పని లేక భీవండి, సోలాపూర్, అహ్మదాబాద్, సూరత్ తదితర ప్రాంతాలకు వలసపోయారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సీఎం కేసీఆర్ నేత కళాకారుల కోసం దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి, చేనేత, మరనేత వృత్తిలో ఉన్న వారికి అనేక ప్రోత్సాహకాలు అందించారని పేర్కొన్నారు. కేంద్ర జౌళి శాఖ, ఆర్థిక శాఖ మంత్రులను మంత్రి కేటీఆర్ స్వయంగా కలిసి, అనేక సార్లు మెగా టెక్స్‌టైల్ పార్క్ మంజూరు చేయాలంటూ విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న ఐదు శాతం జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత క్లస్టర్లను మంజూరు చేసి కళాకారుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రద్దు చేసిన హ్యాండ్లూమ్ బోర్డ్‌ను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

సెర్ప్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ నెరవేరిన 23 ఏండ్ల కల

- సీఎంకు ఉద్యోగ సంఘాల స్టేట్ జేఏసీ ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెర్ప్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీ కరించింది. దీంతో గత 23 ఏండ్లుగా వారు కోరుకున్న కల సాకారమైంది. ఈ సందర్భంగా సెర్ప్ కాంట్రాక్ట్ ఉద్యోగుల స్టేట్ జేఏసీ నాయకులు కుంట గంగాధర్ రెడ్డి, నరసయ్య, సుదర్శన్, సుభాష్, జానయ్య, వెంకట్, సురేఖ సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయనున్నట్టు ప్రకటించారు. సెర్ప్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు జీవో విడుదల చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర జీవో నెంబర్ 16 కాంట్రాక్టు ఉద్యోగుల, లెక్చరర్ల క్రమబద్ధీకరణ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో సెర్ప్‌లో పని చేస్తున్న 3,972 మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుంది. దీంతో రాష్ట్ర ఖజానాపై ఏడాదికి రూ.58 కోట్ల అదనపు భారం పడనున్నది.

అదాని ఆస్తులు పెంచుతున్న కేంద్రం

- నిత్యావసరాల ధరలతో నిరుపేదలపై భారాలు: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అదాని ఆస్తులు పెంచుతూ.. ప్రజలపై భారాలు మోపుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు అన్నారు. గ్యాస్, డిజీల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలు పెంచి నిరుపేదలపై భారం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ, జీపు జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు బతికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో కార్పొరేట్ల ఆదాయం పెరిగిందనీ, పేదల జీవనం భారమైందనీ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5వ తేదీన చేపట్టనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చేవెళ్ల డివిజన్ కన్వీనర్ దేవేందర్, రైతు సంఘం శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు ఏసురు మల్లారెడ్డి, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్ కుమార్, శ్రీనివాస్, బీసీ ఉద్యమ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు ప్రభుదాస్, శంకర్‌పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బి.పోల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంపాదకీయం

తెలుగు పాటకు జేజేలు

విశ్వవేదికపై తెలుగుపాట తన విశ్వరూపాన్ని చూపింది. భారతీయులంతా గర్వపడేలా ఆస్కార్ అవార్డుకు ఎంపికయి ఆనందాలు నింపింది. భారీయెత్తున నిర్మించిన ఆర్ఆర్ఆర్ సినిమాలో చంద్రబోస్ కలం నుండి జాలువారిన తెలుగుపాట "నాటు నాటు"కు హాలీవుడ్ అత్యున్నత ఆస్కార్ పురస్కారాన్ని బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో పొందటం. ఇక్కడి

> ఇక త్రిబుల్ ఆర్ సినిమాను ఆస్కార్ కోసం, మన దేశం తరపున అధికారిక ఎంట్రీగా వెళ్తుందని అంతా అనుకున్నారు. కానీ మన ఘనత వహించిన సర్కారు మాత్రం ఇక్కడ కూడా తన వివక్షతను ప్రదర్శించి గుజరాత్ సినిమాను ప్రమోట్ చేసింది. దానివల్ల స్వతంత్రంగానే భుజాలపై వేసుకున్న జక్కన్న ఆ ప్రయత్నాలనన్నీ కొనసాగించి విజయం పొందారు. ఇకపోతే, భారతదేశానికి మరో ఆస్కార్ అవార్డును తెచ్చిపెట్టిన డాక్యుమెంటరీ ఫిల్మ్ "ది ఎలిఫెంట్ విష్పరర్స్" దర్శకురాలు కార్తీకి గోన్సాల్వేస్, నిర్మాత గునీత్ మాంగాకూ వీటిని అందుకున్నారు. ఆదివాసీలకు ప్రకృతికీ ఉన్న మానవీయ సంబంధాన్ని కళాత్మకంగా తీసిన షార్ట్ ఫిల్మ్ ఇది.

సృజనాత్మకతకు అందిన ప్రతిఫలంగానే భావించాలి. పాటకూ మనిషి జీవితానికి విడదీయలేని సంబంధముంది. పాట ఒక జీవన లయ. మానవ పనిలో అదొక ఆసరా. ఆలంబన. మనిషి మనసులోని భావోద్వేగాలనన్నీ పాట రూపంలోనే వ్యక్తమవుతాయి. పాటలో గొప్పశక్తి యిమిడి ఉంటుంది. ఎంతటి వారినైనా కదిలించే గుణం దాని సారం. అందుకే ప్రజా సమూహపు ఏ ఉద్యమానికైనా పాట ముందు పీఠిన కవాతు చేస్తుంది. అశేషజనావళిని ఉరకలెత్తిస్తుంది. పాటెప్పుడూ సమూహపు ప్రతిఫలనమే. అందుకే సినిమాలో ఒక దేశపు ప్రజలకు ప్రాతినిధ్యం వహించి చైతన్య పూరితమై నిలిచింది. ముఖ్యంగా తెలుగు, తెలంగాణ భాషా పద బంధాలకు, పల్లె పద నుడికారాలకు ప్రత్యేక భావార్థ ధ్వనులున్నాయి. శబ్దమాధుర్యమూ ఉంటుంది. సంగీతంలో కలిసిపోగలిగిన లయాన్విత భాష మనది. అందుకే తెలుగు పాట హాలీవుడ్ కళాకారుల నోట కదం తొక్కిగలిగింది.



సినిమా పరిశ్రమ అనేది వ్యాపార విషయమైనప్పటికీ అవార్డులూ, పురస్కారాలు మొదలైన ఎంపికల ప్రక్రియల్లోనూ, ప్రకటనలలోనూ ఎన్ని మతలబులున్నప్పటికీ 'నాటు నాటు' పాట ఈ స్థాయికి రావటానికి సినిమాలోని సన్నివేశమూ, సందర్భమూ, పాటలో స్వతఃసిద్ధమయిన ధిక్కార స్వరం కారణంగా చెప్పుకోవచ్చు. కల్పనా భరితంగా ఉన్నప్పటికీ మన దేశంలోని ఇద్దరు విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్‌లకు ప్రతిబింబంగా ఉన్న రామ్, భీమ్‌ల హుషారైన నృత్యగీతం కావడం. రెండోది వలస పాలకులకు వ్యతిరేకంగా, వారి చులకతనానికి జవాబుగా గళమెత్తిన సందర్భమూ ఆ పాటకు మరింత క్రేజీని తీసుకుని వచ్చింది. ఒక ఆత్మగౌరవ పతాకమై నిలిచిన పాట కావటమూ ఓ కారణము. ఇక పోతే పాటలో పండిత, ఉన్నత వర్గాల భాష కాకుండా, గ్రామీణ ప్రజల భాషను ఉపయోగించడం, తెలుగు ప్రాంతాలలోని ఇరు రాష్ట్రాలకూ ప్రాతినిధ్యం వహించడం ఈ పాటలోని ప్రత్యేకతలు. 'పొలం గట్టు దుమ్ములోన పోట్ల గిత్త దూకినట్టు, పోలేరమ్మ జాతరలో పోతరాజు ఊగినట్టు, కిర్రు చెప్పు తీసుకుని కర్రసాము చేసినట్టు, మర్రిచెట్టు నీడలోన కుర్రగుంపు కూడినట్టు, ఎర్రజొన్న రొట్టెలోన మిరపతొక్కు కలిపినట్టు" అన్న పాటలోని పదాలు గ్రామీణ సంస్కృతికి అద్దం పడతాయి. జనం నాల్కలపై కదలాడే పదాలను పాటగా అల్లడంలోనే రచయిత ప్రతిభ దాగి ఉన్నది. అందుకే ఇది నాటు పాటయింది. అయితే ఇంత కన్న గొప్ప సాహిత్యం సినిమా గీతాలలో లేదా అంటే, ఉంది. కానీ ఇదొక సందర్భం మాత్రమే. కొన్ని సందర్భాలలో మాత్రమే అన్ని కలసివచ్చే అవకాశాలుంటాయి. ఏదిఏమైనా మన పాటకు ఆ స్థానం లభించడం మనకందరికీ గర్వకారణమే. 'చీకటితో వెలుగు చెప్పిన ధైర్యవచనాన్ని, 'మౌనంగానే ఎదగమని మొక్క చెప్పిన' నీతిని, 'ఎవరేమీ అనుకున్నా నీవుండే రాజ్యాన రాజువు, బంటువూ' నీవేనన్న ఆత్మస్థైర్యాన్నిచ్చే పాటలను అందించిన చంద్రబోస్ ఈ పాటనూ అందించినందుకు అభినందనలు.

ఇక సినిమాకు దర్శకత్వం వహించిన రాజమౌళి నిర్మాణదక్షత కూడా దేశం మొత్తంగా ప్రశంసలు అందుకుంది. ప్రజల పక్షాన నిలబడి, ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన ధిక్కార స్వరాల చరిత్రను సినిమాకు నేపథ్యంగా తీసుకోవటం వల్లనే ఇంతటి ప్రచారానికి, ఆదరణకూ పాత్రమైంది. పాటను పాడిన రాహుల్ సిప్లిగంజ్ మన హైదరాబాద్ మంగళ్‌హాట్, ధూల్‌పేట గల్లీ కుర్రాడు కావటం, విలక్షణ సంగీత కారుడు కీరవాణి బాణీలు తీర్చి పాటలో అద్భుతమైన వేగాన్ని, బీట్‌ను పొందుపర్చటం ప్రత్యేకతను సంతరించుకుంది. అయితే ఆరు వందల కోట్ల రూపాయల బడ్జెట్‌తో సినిమాను నిర్మించిన నిర్మాత మాత్రం ఈ ఉత్సవాల్లో పాలుపంచుకోలేకపోవడంపై అనేక రకాల వ్యాఖ్యానాలు వినపడుతున్నాయి. ఇక త్రిబుల్ ఆర్ సినిమాను ఆస్కార్ కోసం, మన దేశం తరపున అధికారిక ఎంట్రీ గా వెళ్తుందని అంతా అనుకున్నారు. కానీ మన ఘనత వహించిన సర్కారు మాత్రం ఇక్కడ కూడా తన వివక్షతను ప్రదర్శించి గుజరాత్ సినిమాను ప్రమోట్ చేసింది. దానివల్ల స్వతంత్రంగానే భుజాలపై వేసుకున్న జక్కన్న ఆ ప్రయత్నాలనన్నీ కొనసాగించి విజయం పొందారు. ఇకపోతే, భారతదేశానికి మరో ఆస్కార్ అవార్డును తెచ్చిపెట్టిన డాక్యుమెంటరీ ఫిల్మ్ "ది ఎలి ఫెంట్ విష్పరర్స్" దర్శకురాలు కార్తీకి గోన్సాల్వేస్, నిర్మాత గునీత్ మాంగాకూ వీటిని అందుకున్నారు. ఆదివాసీలకు ప్రకృతికీ ఉన్న మానవీయ సంబంధాన్ని కళాత్మకంగా తీసిన షార్ట్‌ఫిల్మ్ ఇది. ఇందులో జంతురక్షకులైన బొమ్మన్, బెల్లీ అనే భార్యా భర్తల నిజ జీవిత పాత్రలే తెరపైకి ఎక్కాయి. దర్శక నిర్మాతలయిన ఇద్దరు మహిళల ప్రతిభ దేశానికి గర్వకారణంగా నిలిచింది. ఏదేమయినా తెలుగు పాటకు ఆస్కార్ తెచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా చేసిన సృజన కారులకు జేజేలు.

మార్క్సిస్టు మహారథికుడు నంబూద్రిపాద్



తెలకపల్లి రవి

ఇరవయ్యో శతాబ్దపు ప్రపంచ యవనికపై ఇంఎంఎస్ నంబూద్రిపాద్‌ది విలక్షణ స్థానం. ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన నిలుస్తూ మరోవైపు ఎన్నికల్లో ఘన విజయాలు సాధించి భారత రాజకీయాలలో కీలకమైన మలుపునకు కారణమైన యోధుడాయన. ఎన్నికల ద్వారా ముఖ్యమంత్రి పీఠమెక్కిన తొలి కమ్యూనిస్టుగా ఆయనను ప్రపంచం గుర్తుంచుకుంది. కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి గండికొట్టిన తొలి ముఖ్యమంత్రిగా చరితార్థుడైన ఉద్దండుడు. సిద్ధాంతకర్తగా, పాలనావేత్తగా బహుముఖ ప్రజ్ఞచాటి. కమ్యూనిస్టు ఉద్యమానికి వూపిరులూదిన అతిరథ మహారథుడు. ఎలంకులం మనక్కల్ శంకర నంబూద్రిపాద్ దేశంలో అరవయ్యేళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమానికి జీవనాడిగా నిలిచిన పేరది. సనాతన ఆచారవ్యవహారాలకు కట్టుబడిన సంపన్న భూస్వామ్య కుటుంబంలో పుట్టిన ఇంఎంఎస్ అలుపులేని సేవానిరతితో కేరళ ప్రజలకు ప్రియతమ నాయకుడైనాడు. ఇప్పటికీ కేరళలో అరుణపతాకం రెపరెపలాడుతుందంటే అందుకు ఆయన వేసిన పునాదులు, ఇచ్చిన వారసత్వం కీలకపాత్ర వహిస్తాయి.

1909 జూన్ 14న దక్షిణమలబార్ ప్రాంతంలోని ఎలంకులం గ్రామంలో ఆయన జన్మించారు. వేదవిద్యలను నిష్ఠగా అభ్యసించిన బాల్యం తనది. సోదరుడితో పాటు 1925లో పాఠశాలకు వెళ్లడం మొదలెట్టాకే ఆనకు సమాజ స్థితిగతులపై అవగాహన కలిగింది. క్రమంగా సంఘసంస్కరణ స్వాతంత్రోద్యమాల పట్ల ఆకర్షితులైనారు. 1932లో కళాశాల విద్యకు మధ్యలోనే స్వస్తి చెప్పి జాతీయోద్యమబాట పట్టారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. అక్కడే ఆయనకు కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుడైన కృష్ణపిళ్లైతో పరిచయమేర్పడింది. బెంగాల్ విప్లవకారుల సాన్నిహిత్యమూ కలిగింది. కాంగ్రెస్‌లో అంతర్భాగంగా 1934లో కాంగ్రెస్ సోషలిష్టుపార్టీ ఆవిర్భవించినప్పుడు నంబూద్రిపాద్ దానికి ప్రధాన కార్యదర్శుల్లో ఒకరైనారు. మద్రాసులో కృష్ణపిళ్లై సుందరయ్యలతో సుదీర్ఘ చర్చల అనంతరం ఆయన కమ్యూనిస్టు ఉద్యమ స్థాపనకు నడుం కట్టారు. అప్పుడు పార్టీపై నిషేధం ఉంది. అయినా వెనకడుగు వేయలేదు. వైనాడ్‌లో పేద ప్రజల ఇళ్లలో ఉండి వారి స్థితిగతుల పట్ల ప్రత్యక్ష అవగాహన ఏర్పరుచుకున్నారు. సనాతన కుటుంబంలో పుట్టినా తాను శ్రామిక ప్రజల దత్తపుత్రుడనని సగర్వంగా ప్రకటించుకున్నారు. 1939లోనే కాంగ్రెస్ తరపున శాసనసభకు ఎన్నికయ్యారు. అయితే అది కొద్దికాలమే ఉంది. ఆ స్వల్ప కాలంలోనే ఆయన బాధ్యతలలో భాగంగా కౌలురైతుల సమస్యలు అధ్యయనం చేసి వారి విముక్తికోసం ఒక నివేదిక రూపొందించారు. 1940లో కృష్ణపిళ్లై అరెస్టు కావడంతో ఇంఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. తనపై అరెసు వారంటు ఉన్నా నత్తి కారణంగా తనను గుర్తుపట్టే అవకాశం ఉన్నా సరే చివరి వరకూ రహస్య జీవితం గడిపారు. ఆ రహస్య కాలంలోనే మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలనూ సాహిత పుస్తకాలను విపరీతంగా చదివేశారు. కేరళ సమాజ స్థితిగతులు, ఆర్థిక రాజకీయాంశాలు సమగ్రంగా అధ్యయనం చేశారు.

తొలి కమ్యూనిస్టు ముఖ్యమంత్రి

1952 ఎన్నికల్లో మద్రాసు శాసనసభకు పోటీ చేసి ఓటమి పాలైన నంబూద్రిపాద్ కొన్నేళ్లపాటు ఢిల్లీలో కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి పనిచేశారు. ఆ సమయంలో అనేక జాతీయ సమస్యలు, అంతర్జాతీయ సంబంధాలు ఆకళింపు చేసుకున్నారు. సదస్సులలో పాల్గొంటూ అంతర్జాతీయ అంశాల అవగాహన వివిధదేశాల ప్రతినిధులతో సంబంధాలు పెంచుకున్నారు. ఈ నేపథ్యంతోనే 1957 ఎన్నికలలో కేరళలో కాంగ్రెస్‌ను ఓడించి తొలి కమ్యూనిస్టు ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. అధికారంలోకి రాగానే భూసంస్కరణలు అమలు చేశారు. భూస్వామ్య వ్యవస్థ నడ్డివిరిచే చర్యలు చేపట్టారు. కార్మికోద్యమాలు ప్రజాందోళనల పట్ల పోలీసులు అణచివేత విధానాలు అనుసరించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ప్రజాస్వామిక సంస్కృతి తీసుకొచ్చారు. తర్వాత కాలంలో కేరళ విద్యారంగంలో ప్రథమ స్థానంలోకి వచ్చిందంటే నాడు ఆ ప్రభుత్వం వేసిన పునాది ముఖ్యకారణం. ఎయిడెడ్, ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడటానికి ఓ బిల్లు ప్రవేశపెట్టారు. తమ ఆధిపత్యాన్ని ఆర్థిక ప్రయోజనాలను ఏమాత్రం వదులుకోవడానికి సిద్ధపడని మత వ్యాపార వర్గాలు ఈ బిల్లుపై గగ్గోలు పెట్టాయి. నాడు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న ఇందిరాగాంధీ తండ్రి ప్రధాని నెహ్రూ ఆశీస్సులతో విమోచన ఉద్యమం అంటూ ఈ స్వార్థపర శక్తులతో కలసి ప్రహసనం నడిపించారు. శాంతిభద్రతలు దెబ్బతిన్నాయన్న మిషతో నెహ్రూ ప్రభుత్వం 356వ అధికరణనాన్ని ఉపయోగించి ఇఎంఎస్ ప్రభుత్వాన్ని 1959లో రద్దుచేసింది. రాష్ట్రాల హక్కులపై ఆనాడు పడిన వేటు ఇప్పుడు మోడీ హయాంలో పరాకాష్ఠకు చేరింది. ఆ వేటుకు గురైన తొలి ప్రభుత్వం ఆయనదే కావడం దేశాన్ని అప్రమత్తం చేసింది.

యాభయ్యవ దశకం మధ్యకాలం నుంచి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో పెరుగుతూ వచ్చిన సైద్ధాంతిక విభేదాలు 1962 విజయవాడ మహాసభ తర్వాత తారస్థాయికి చేరాయి. రివిజనిజంపై పోరాటం ఉధృతమైంది. అక్కడ సమన్వయ కోణంలో కార్యదర్శిగా ఎన్నికైన అజయ్‌ఘోష్ చనిపోయారు. ఆ సమయంలో అందరికీ ఆమోదయోగ్యుడైన నాయకుడుగా ఇఎంఎస్ కార్యదర్శి అయ్యారు. సర్దుబాటు కోసం చైర్మన్ పోస్టు సృష్టించి డాంగేను ఎన్నుకున్నారు. ఆ క్లిష్టసమయంలో ఇఎంఎస్ ఎంతో చాకచక్యంగా బాధ్యతలు నిర్వహించారు. కానీ సయోధ్య ఎక్కువ కాలం సాగలేదు. చైనాతో సరిహద్దు సమస్యను సాకుగా చూపి కేంద్రం ఇఎంఎస్, సుందరయ్య, జ్యోతిబాసు వంటి నాయకులపై దుష్ప్రచారం చేసింది. అరెస్టు చేసింది. అయితే ఆయన ప్రపంచానికి తెలిసిన నాయకుడు గనక వ్యూహాత్మకంగా కొద్దికాలంలోనే విడుదల చేయాల్సి వచ్చింది. తర్వాత కాలంలో ఏర్పడబోయే సీపీఐ(ఎం) నాయకత్వంలో అత్యధిక భాగం జైలులో ఉన్నా నంబూద్రిపాద్ తదితరులు చాలా సమర్థంగా బాధ్యతలు నిర్వహించారు. 1964లో ఆ పార్టీ ఏర్పడిననాటి నుంచి తొలి పొలిట్‌బ్యూరో సభ్యుడుగా, సైద్ధాంతిక మార్గదర్శకులలో ఒకడుగా ఇఎంఎస్ అసమాన ప్రజ్ఞ కనపర్చారు. 1965లో జరిగిన కేరళ ఎన్నికల్లో మరోసారి సీపీఐ(ఎం) విజయం సాధించినా ఎన్నికైన వారంతా జైలులో ఉండటం వల్ల ప్రమాణ స్వీకారం కుదరలేదు. కేంద్రం కుట్రతో ఆ కారణం చూపి ఎన్నికనే రద్దుచేసింది.

పరిపాలన.. ఉద్యమం అధ్యయనం

1967లో మళ్లీ వామపక్ష ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఇంచుమించు మూడేండ్లు ఉన్న ఆ ప్రభుత్వం అంతకుముందు అసంపూర్ణంగా మిగిలిపోయిన ప్రజానుకూల కర్తవ్యాలు విధానాలు పూర్తి చేసింది. 1970లలో మరో రెండుసార్లు కేరళ శాసనసభకు ఎన్నికైనప్పటికీ ఇఎంఎస్ ప్రధానంగా సీపీఐ(ఎం) కేంద్రంలో బాధ్యతలు నిర్వహించారు. ఇందిరాగాంధీ నిరంకుశ పోకడలు పెరిగిన కాలమది. వీటిని ఎదుర్కోవడంలోనూ ఆ రాజకీయ పంథా రూపకల్పనలోనూ ఆయన ఒక ముందున్నారు. మళయాలంలో దేశాభిమాని తదితర పత్రికలతో ఆయనకు చాలా ప్రగాఢ అనుబంధం ఉంది. పీపుల్స్ డెమోక్రసీకి కూడా దీర్ఘకాలం సంపాదకులుగా



> జీవితం చరమ దశలో మరోసారి దేశాభిమాని గౌరవ సంపాదక బాధ్యతలు స్వీకరించి చివరివరకూ రచనలు కొనసాగించారు. ఆయన కన్నుమూసే రోజున కూడా మరుసటి రోజు దేశాభిమాని పత్రికలో రాయాల్సిన వ్యాసం పూర్తిచేసి ఉంచారట! ఇంతటి మహోన్నత ప్రజాపుత్రుడు, విజ్ఞాన సర్వస్వం 1998 మార్చి 19న తిరువనంతరపురంలో కన్నుమూశారు. రాజకీయ భేదాలకు అతీతంగా దేశమంతా ఆయనకు నివాళు లర్పించింది. కరుడు కట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకి ఎల్‌కె అద్వానీ తన ఆత్మకథలో.. హోంమంత్రిగా తాను చేసిన మొదటిపని నంబూద్రిపాద్‌కు నివాళులర్పించడమేనని రాసుకోవడం ఇందుకు నిదర్శనం.

వ్యవహరించారు. అత్యవసర పరిస్థితిలోనూ ఇందిర నిరంకుశపాలనను తీసుకొచ్చిన అప్రజాస్వామిక రాజ్యాంగ సవరణలనూ నిరసిస్తూ దేశమంతా విస్తారంగా పర్యటించి ప్రజలను చైతన్యపరిచారు. 1977 ఎన్నికలలో ఆమె ఓడిపోయిన తర్వాత ఆయన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. పదిహేనేండ్లపాటు అన్ని కీలక సందర్భాల్లో నాయకత్వం వహించారు. 1980లో కేరళలో మరోసారి వామపక్ష ప్రభుత్వం ఏర్పడినా ఆయన ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకోకుండా అధ్యయనం ఆధారంగా సలహాలు సూచనలు అందిస్తూ అండగా నిలిచారు.

1977-19ల మధ్య కాలం దేశ రాజకీయాలలోనూ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోనూ పరీక్షా కాలం వంటిది. దేశంలో మతతత్వ రాజకీయాల పెరుగుదల మొదలైంది. సోషలిస్టు శిబిరం విచ్ఛిన్నమైంది. ఈ రెండు విషయాల్లోనూ నంబూద్రిపాద్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేశారు. మతతత్వ శక్తులకు అవకాశం లేకుండా అడ్డుకోడం కోసం అహరహం కృషి చేశారు. కేరళ ఐక్య సంఘటన నుంచి ముస్లింలీగ్ వర్గాలు లేకుండా ఐక్యసంఘటనను లౌకిక శక్తులతో నిర్మించాలని సైద్ధాంతిక నిర్ణయానికి రావడంలో ఆయనది ముఖ్యపాత్ర అని చెప్పాలి. 1987లో ఆ విధంగానే ప్రభుత్వం ఏర్పడటానికి ఇది దారితీసింది. ఉద్యమ నిర్మాణం, సైద్ధాంతిక నిర్దేశంతో పాటు సామాజిక సంస్కరణలు స్థానిక సంస్థల పటిష్టత, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఉండాలని నిరంతరం తపించడమే గాక అందుకు తగు పద్ధతులను కూడా తీసుకొచ్చారు. కేరళ సామాజిక సూచికలలో ముందు నిలవడానికి ఇదో ప్రధాన కారణం. ఇన్ని బాధ్యతల మధ్యనా మతిస్థిమితం లేని తన సతీమణిని శ్రద్ధగా చూసుకున్నారు. ఆయన సంతానం కూడా ఉద్యమంలో పనిచేశారు.

విజ్ఞాన సర్వస్వం

నంబూద్రిని ప్రేమించని మళయాళీ అంటూ నాకెవరూ కనిపించలేదని ప్రసిద్ధ పాత్రికేయుడు ఎన్ రామన్ ఒకసారి అన్నారు. ఎందుకంటే ఆయనను కేరళ రాజకీయాలలో భీష్మ పితామహుడిగా పరిగణిస్తారు. ఎకె గోపాలన్ కృష్ణపిళ్లై నంబూద్రి ఒక త్రయం. ఎన్నో ఉన్నత స్థానాలు అలంకరించడం ఎన్నో కీలకబాధ్యతలు నిర్వహించడం మాత్రమే గాక వ్యక్తిగత జీవితంలోనూ మచ్చలేని వ్యక్తి. కార్యకర్తలకు రాజకీయ స్పష్టత నివ్వడం ఆయన ప్రథమ కర్తవ్యంగా తీసుకునేవారు. సభలో మాట్లాడినా రాసినట్టుండే ఆయన శైలి ఎన్నో ప్రసంగాలు అనువదించిన ఈ వ్యాసకర్తకు సుపరిచితం.

ఇంతటి మహారథుడూ చమత్కార భాషణకూ పేరెన్నిక గన్నారు. బిబిసి విలేకరి ఒకసారి మీకు నత్తి ఎప్పుడూ ఉంటుందా' అని ప్రశ్నిస్తే లేదు మాట్లాడేప్పుడే అని చమత్కారంగా జవాబిచ్చారు. 'విపి సింగ్ ప్రభుత్వం మరెన్ని రోజులుంటుందని విలేకరి ప్రశ్నిస్తే 'ఊహాగానాలు నాపని కాదు. మీ పత్రికల గుత్తసొమ్ము' అని ఠక్కున సమాధానం. ఇందిరాగాంధీ హయాంలో ఒకసారి జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో ఎందుకో థాంక్‌గాడ్ అన్నారట. పక్కనే ఉన్న ఒక కేంద్రమంత్రి 'మీకు దేవుడిపై నమ్మకం ఎప్పుడు ఏర్పడిందని' ఎగతాళి చేయబోయారు. 'అబ్బే నాకు దయ్యాలను చూసినప్పుడల్లా దేవుడు గుర్తుకు వస్తాడని' ఎదురువడ్డించారు నంబూద్రిపాద్. తన ఆత్మకథకు మళయాలంలో ఉత్తమ గ్రంథంగా పురస్కారం లభించింది. జీవితం చరమ దశలో మరోసారి దేశాభిమాని గౌరవ సంపాదక బాధ్యతలు స్వీకరించి చివరివరకూ రచనలు కొనసాగించారు. ఆయన కన్నుమూసే రోజున కూడా మరుసటి రోజు దేశాభిమాని పత్రికలో రాయాల్సిన వ్యాసం పూర్తిచేసి ఉంచారట! ఇంతటి మహోన్నత ప్రజాపుత్రుడు, విజ్ఞాన సర్వస్వం 1998 మార్చి 19న తిరువనంతరపురంలో కన్నుమూశారు. రాజకీయ భేదాలకు అతీతంగా దేశమంతా ఆయనకు నివాళులర్పించింది. కరుడు కట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకి ఎల్‌కె అద్వానీ తన ఆత్మకథలో.. హోంమంత్రిగా తాను చేసిన మొదటిపని నంబూద్రిపాద్‌కు నివాళు లర్పించడమేనని రాసుకోవడం ఇందుకు నిదర్శనం. 2009లో ఆయన శతజయంతి ఘనంగా జరిగింది. ఆయన స్మారకార్థం నిర్మించిన ఇఎంఎస్ అకాడమీ తన వారసత్వానికి తగినట్టే సాంస్కృతిక రాజకీయ అధ్యయనాలకు కేంద్రంగా విరాజిల్లుతున్నది. ఆ కేంద్రంలో మూలమూలనా నంబూద్రిపాద్ నిలువెత్తు చిత్రాలు ఆయన స్ఫూర్తిని సజీవంగా నిలుపుతున్నాయి.

(నేడు ఇఎంఎస్ 25వ వర్ధంతి)

గర్భ 'సంస్కారం'



"ఏమిటి రమేష్! ఫోన్లో ఎంటో వెతుకుతున్నావు? నేనొచ్చింది నీకు తెలుసా లేదా!" అంటూ వచ్చాడు శివ.

శివ ఫోన్లో ఉన్నాడు. తలెత్తి కూడా చూడలేదు.

"ఆయన ఈ మధ్య ఫోన్లోనే జీవిస్తున్నాడు. మనను పట్టించుకోవటం లేదు" అంటూ ఛాయి తీసుకుని వచ్చింది వాణి. తను రమేష్ భార్య. ఆరు నెలల గర్భిణి.

"అయ్యో! నీవు ఎందుకు శ్రమ పడుతున్నావమ్మా! ఆరోగ్యం ఎలా ఉంది?" అడిగాడు శివ అప్యాయంగా.

"ఆరోగ్యం బాగుందన్నయ్యా! ఈయన పరిస్థితే ఏమీ బాగాలేదు!" అన్నది వాణి బెంగగా.


"వీడికేమయ్యిందమ్మా! బాగానే కనబడుతున్నాడు!" అన్నాడు శివ.

"అది కాదన్నా! ఈ మధ్య వాట్సప్ సందేహాలు చదవమని నన్ను సతాయిస్తున్నాడు" అన్నది వాణి.

వాళ్ళిద్దరూ ఇంత మాట్లాడుకుంటున్నా రమేష్ మాత్రం వాట్సప్ నుండి బయటకు రావటం లేదు.

"ఒరేయ్ రమేష్!" అని ఓ మోస్తరు గొంతుతో పిలిచాడు శివ.

"ఆఁ ఏంటీ!" అన్నాడు రమేష్. వాల్తేర్ వీరయ్య సినిమాలో చిరంజీవిలా తల ఎగరేస్తూ.



"ఏం చేస్తున్నావు? ఆ ఫోన్లో నుండి బయటికి రా!" అన్నాడు శివ.

"ఏమనుకున్నాడో గాని ఫోను పక్కన పెట్టాడు శివ. ఆ తర్వాత మెల్లిగా అన్నాడు.

"ఎంతైనా పురాణ విజ్ఞానం ఎంతో గొప్పది!"

"ఫోను, వాట్సప్‌లో పరిశోధించి, ఇదే కనుకున్నావా?" అన్నాడు శివ నవ్వుతూ.

"రేయ్ నవ్వకురా! గర్భంలో ఉన్న శిశువుకి అన్ని విషయాలు నేర్చుకునే అవకాశం ఉందంట. మన పురాతన గ్రంథాల్లో చెప్పారు!" అన్నాడు రమేష్.

"అవున్నా! ఆ మధ్య శస్త్రవేత్తలు కూడా ఇలాంటిదే చెప్పినట్లు గుర్తు!" అన్నాడు శివ.

"ఏడిచారు! ఆ శాస్త్రవేత్తలకేం తెలుసు! ఆ ఇంగ్లీషువాడొచ్చి మన దేశంలోని పురాతన గ్రంథాలు ఎత్తుకెళ్ళి, వాటిల్లోంచి ఒక విషయాన్ని తామే కనుక్కున్నామని ఫోజులు పెడుతున్నారు!" అన్నాడు రమేష్.

"అంతేనా!" అన్నాడు శివ.

"ముమ్మాటికీ అంతే!" అన్నాడు రమేష్ కుండ బద్దలు కొడుతూ.

"అందుకేనా! మీరు వాట్సప్ సందేశాలు నాతో చదివించుతున్నారు!" అన్నది వాణి.

"మీ అన్నా చెల్లెళ్ళు ఇంతే! ఓ పట్టాన విషయం అర్థం కాదు గదా! మీరిద్దరూ రెండు పేద్ద ట్యూబ్‌లైట్లు!" అన్నాడు రమేష్ వేళాకోళంగా నవ్వుతూ!

వాణి, శివ కూడా నవ్వారు.

"ఇట్లా గర్భంలోని శిశువు నేర్చుకోవటానికి ఏమైనా ఆధారాలున్నాయా?" అమాయకంగా అడిగింది వాణి.

"నీకు ఎన్నో వాట్సప్ సందేశాలు చదివించినా నీవు జ్ఞానం సంపాదించుకోలేక పోయావు. నీవే ఇలా ఉంటే, నీ కడుపులో ఉన్న నా కొడుకు ఎట్లా తయారవుతాడో!" అన్నాడు రమేష్.

"హిరణ్యకశ్యపుని కొడుకు ప్రహ్లాదుడు తన తల్లి కడుపులోనే హరికథలు విని విష్ణుభక్తుడయ్యాడు! రమేష్‌కి కూడా అట్లా ఉందేమో!" అన్నాడు శివ.

"నిజమే అన్నా! నాకు రామాయణ భాగవతాలు విన్పించినా బాగుండు! ఆ వాట్సప్‌లో వచ్చే నమో కథలంటూ చదివి విన్పించుతున్నాడు. వినలేకపోతున్నాను" అన్నది వాణి.

"నోర్ముయ్! నమో అంటే ఎవరుకున్నావు. సాక్షాత్తూ భగవంతుడి అవతారం! భారతదేశాన్ని, మన హిందూ ధర్మాన్ని కాపాడటానికి భూమి మీది వచ్చిన దేవతా స్వరూపం! ఆయన లేకపోతే ఈ దేశాన్ని చైనానో, పాకిస్థానో ఆక్రమించేది! ఇప్పుడు మన దేశం ఇంత గొప్పగా ఉండటానికి ఆయనే కారణం తెలుసా?" కోపంగా అన్నాడు రమేష్.

"మన దేశ గొప్పతనానికంతా ఆయనే కారణమా?" అడిగాడు శివ.

"నా విష్ణూనాం! పృధ్వీపతిః" అంటే రాజే దేవుడు. కాబట్టి ఆయన దేవుడు. ఈ దేశం ఉపగ్రహాలు విజయవంతంగా ప్రవేశపెడుతున్నా, దేశంలో వర్షాలు పడుతున్నా, ఎండలు కాస్తున్నా ఆయనే కారణం. క్రికెట్‌లో ఇండియా గెలిచినా, బాక్సింగ్‌లో మనకు పతకాలు వచ్చినా, ఆఖరుకి ఆస్కార్ అవార్డు వచ్చినా ఆయనే కారణం! ఇంకా...

రమేష్ మాటలు పూర్తి కాలేదు.

"ఆపు నాన్నా ఆపు! వినలేకపోతున్నాను" అంటూ సన్నటి గొంతు వన్పించింది.

రమేష్‌తో పాటు అందరూ అటూ ఇటూ చూశారు.

"మీరు అటూ, ఇటూ చూడకండి! నేను కనబడను. ఎందుకంటే నేను మా అమ్మ బొజ్జలో వెచ్చగా ఉన్నాను. మా నాన్న ఇప్పుడు మాట్లాడిందే కాదు, కొన్ని రోజులుగా వాట్సప్ సందేశాలు విని, విని భరించలేకపోయాను. ఏమిటి నాన్నా నీవు విన్పించిన సందేశాలు? ఆడపిల్లలు వంటిల్లు దాటకుండా ఎప్పుడూ ఒక మగవాడి సంరక్షణలోనే ఉండాలా? ఏం ఆడపిల్ల స్వతంత్రంగా జీవించలేదా? సత్యభామ, దుర్గామాతలు తమ భర్తల వల్ల కానిది, శత్రువులను జయించారు కదా! వారి గురించి ఎందుకు చెప్పరు?" ప్రశ్నించింది మళ్ళీ సన్నటి గొంతు.

అంతా ఆశ్చర్యంగా వింటున్నారు.

"దేశంలో ఉన్న ప్రజలను కులాలు, మతాలు అంటూ విడదీస్తారా? ఒక్క మతానికే దేవుడుంటాడా? ఎదుటి మతానికి దేవుడు ఉండడా? ముస్లింలు, క్రిస్టియన్లు, సైతానును హిందువులు రాక్షసులను పూజిస్తున్నారా? మీరు అధికారంలో ఉండటానికి దేవుడిని వాడుకుంటారా? ఇది దుర్మార్గం కాదా?" దేవుడే సృష్టించిన మనుషుల మధ్య కులాలు, మతాలు అంటూ కొట్లాటలు పెడతారా? ఇది ఆ దేవుడికి నచ్చుతుందా?" ప్రశ్నించిందా గొంతు.

"మీరు వాట్సప్‌లు, కంప్యూటర్లు, శాటిలైట్లు వాడుకుంటారు! మిగిలిన వారిని వెనకటి కాలానికి వెళ్ళమంటారా? ఇదేం న్యాయం. ప్రజలు చదువుకుని విజ్ఞానవంతులు కాకుండా, చదువును ఖరీదైన వ్యాపారంగా మార్చేశారు! ఇదేనా ధర్మం?" మళ్ళీ ప్రశ్నించింది ఆ గొంతు!

రమేష్ గొంతు ఎండిపోయింది! వాణి, శివ ఆశ్చర్యంలో మునిగిపోయారు.

నాన్నా! నీవు చదివిన వాట్సప్ సందేశాలు విన్న తర్వాత నా ఈ డౌట్లు వచ్చాయి! శివ మామ, అమ్మ మాట్లాడుకుంటుంటే సత్యభామ, దుర్గాదేవి గురించి, దేశం గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాను! లేకపోతే పుట్టక ముందు నా బుద్ధి మందబుద్ధి అయ్యేది! కాదు! కాదు! నా బుద్ధి అంతా మూఢత్వంతోనూ, విద్వేషంతోనూ, అశాస్త్రీయమైన భావాలతో నిండిపోయేది! అందుకే, నాన్నా నీ వాట్సప్ సందేశాలు బంద్ చేయి! మామా, అమ్మా మీరు ఇంతకు ముందులాగే మంచి, మంచి విషయాలు మాట్లాడుకోండి! అమ్మా నాకు ఆకలవుతుంది! ఏదైనా తిను! ఉంటాను బై!" అంటూ వాణి బొజ్జలోని పాప విశ్రాంతి తీసుకుంది.

\- ఉషా కిరణ్.

విప్లవ యోధ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం

ఫ్యూడల్ వ్యవస్థపై ఆమెదో ఉక్కుపాదం..
జాగీర్దార్ల దౌర్జన్యాలపై పెను ఉప్పెన!
రజాకార్ల రాక్షసత్వాన్ని సహించలేమని హెచ్చరించింది..
పదహారేండ్ల వయసులోనే బంధూక్ చేతపట్టింది..
తెలంగాణ సాయుధపోరాటంలో అగ్నికణికై నడిచింది..
పేదల గుండెల్లో చిరస్మరణీయురాలిగా నిలిచింది..



ఎం. రాములు
9490098338

అమ్మ.. మల్లు స్వరాజ్యం.. మార్క్సిస్టు యోధురాలు. పీడిత ప్రజల గొంతుక,హక్కుల గళం, పోరాట స్ఫూర్తి. భూమి, భుక్తి, విముక్తి కోసం చేసిన పోరాటం మహత్తరమైనది. తొంబై పదుల వయసులోనూ ఆమె చూపిన చైతన్యం మరువ లేనిది... ఆమె మననుంచి దూరమై ఏడాది అవుతున్నా నేడు సాగుతున్న కార్మిక, ప్రజా వ్యతిరేక ఉద్యమాల్లో, పోరాటాల్లో 'ఆమె మాట నేటికీ తుపాకీ తూటే'. ఉమ్మడి నల్లగొండ జిల్లా(నేటి సూర్యపేట) తుంగతుర్తి మండలం కరివిరాల గ్రామంలో 1931లో ఓ భూస్వామ్య కుటుంబంలో ఆమె జన్మించారు. "పువ్వు పుట్టగానే పరిమళించు" అన్నట్టు ఆమె చిన్ననాడే పోరాట పంథాను ఎంచుకున్నారు. చిన్నతనంలో కమ్యూనిస్టు భావాలు అలవర్చుకొని దోపిడీకి వ్యతిరేకంగా, తన సొంత గ్రామంలో గ్రామ పటేళ్లను, పెత్తందార్లను ఎదిరించి పాలేర్ల సంఘం పెట్టారు. కూలిరేట్ల ఉద్యమంతో ప్రారం భమైన ఆమె విప్లవ జీవితం ఎనిమిది దశాబ్దాలపాటు ఏనాడూ వెనుదిరగలేదు. ఈ ప్రయాణంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఎదుర్కొన్నారు. మొక్కవోని ధైర్యంతో అన్న భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి (బి.యన్.) అడుగుజాడల్లో ముందుకు నడిచారు. పోరాటమే ఆయుధంగా గెరిల్లా దళాల్లో చేరి దొరల దుర్మార్గాలను ఎదు ర్కొంటూ నైజాం రజాకార్ల పోలీసులకు ముచ్చెమటలు పట్టించారు.

సాయుధ పోరాటంలో బంధూక్ చేతపట్టి...

తెలంగాణలో వెట్టిచాకిరీ రద్దు చేయాలని, దున్నేవానికి భూమి కావాలని, నైజాం నవాబు గద్దె దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర సాయుధ పోరాటం, ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. అందులో మల్లు స్వరాజ్యం బంధూక్ చేతపట్టి ముందు వరుసలో నిలిచి మనందరికీ స్ఫూర్తినిచ్చారు. ఆ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణలో 3వేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు ఏర్పడ్డాయి. 10లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారు. భూస్వాముల భూములు, గడీలు ప్రజల స్వాధీనమైనవి. వెట్టి చాకిరి రద్దయింది, వడ్డీ వ్యాపారం అక్రమ బేదఖళ్ళు నిలిపి వేయబడ్డాయి, వ్యవసాయ కూలిరేట్లు పెంచబడ్డాయి. 4 వేల మంది వీరమరణం పొందారు. గ్రామాలను గ్రామరైతు కమి టీలు పరిపాలించారు. నైజాం రజాకార్ల బారి నుండి రైతాంగాన్ని రక్షించుకొనేందుకు 10 వేల మంది గ్రామ రక్షక దళాలు 2 వేల మంది గెరిల్లా సాయుధ దళాలు నిర్మించారు. ఫలితంగా సాగిన పోరాటంలో మధ్య యుగాల నాటి నైజాం నవాబు పాలన అంతమొందింది. కమ్యూనిస్టుల నాయకత్వాన సాగిన సాయుధ రైతాంగ పోరాటం



> ఉద్యమాల స్వరాజ్యమా..
> అరుణ అరుణ పతాకమా...
> ఆగిపోదు నీ జ్వలనం,
> నీ ఆశయ సాధన కోసం
> పునరంకితమవుతాం..
> ఇవే మా విప్లవ జేజేలు..
> చరిత్ర మరిచిపోదు నీ ఉద్యమ ప్రస్థానం..
> నీవు ఎత్తిన ఉక్కు పిడికిలి మా
> పోరాటాలకు ఆయుధం..

అనేక విజయాలు సాధించింది. ఫలితంగా దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం వచ్చింది. కౌల్దారీ చట్టం, పౌరహక్కులు వచ్చాయి, ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయి. ఈ చారిత్రక పోరాటంలో స్వరాజ్యం పాత్ర అద్వితీయం అజరామరం.తెలంగాణలోనే కాదు నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అనేక సమరశీల ఉద్యమాలకు నాయకత్వం వహించారు. ప్రజాపోరాటాలతో పాటు సామాజిక ఉద్యమాల్లో తనదైన పాత్ర పోషించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో దళ కమాండర్‌గా పని చేశారు. కులవివక్షతను నిర్మూలిం చాలని, సారా వ్యతిరేక ఉద్యమం,సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, చట్టసభల్లో, మహిళలకు రిజర్వేషన్ కావాలని, ఆడపిల్లల అమ్మకాలు అరికట్టాలని, మహిళలపై జరుగు తున్న హత్యలు, లైంగికదాడులు అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, సాగిన అనేక పోరాటాల్లో ఆమె చట్టసభల్లోనూ, ప్రజాక్షేత్రంలోనూ తన గళాన్ని విప్పి ప్రజల్ని పోరాట మార్గానికి నడిపించిన గొప్ప ఉద్యమకారిణి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం.

ఆమె మాటే..తుపాకి తూటా...

మల్లు స్వరాజ్యం వ్యక్తి కాదు ఆమె ఒక మహాశక్తి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు పార్టీ ఉద్యమానికి అండదండలిచ్చి, కార్యకర్తలను అక్కున చేర్చుకొని కాపాడటంలో ఎనలేని కృషి చేశారు. మార్క్సిస్టు పార్టీ ఉద్యమంపై, కార్యకర్తలపై నాడు పాలకపార్టీ గుండాలు హత్యల పరంపర కొనసాగు తున్న రోజుల్లో కార్యకర్తలకు అండగా నిలబడి ధైర్యాన్నిచ్చిన ఘనత్వ స్వరాజ్యంది. మిర్యాలగూడెం ప్రాంతంలో రాగిరెడ్డి వీరారెడ్డి, గాదె శ్రీనివాసరెడ్డి, పానుగోడులో అందె నర్సయ్య, సుందరి బసవయ్య, మల్లారెడ్డిగూడెం కందుల గుర్వారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, యాతవాకిల్లలో పున్నంరాజు, మునగాలలో ముదిరెడ్డి ఆదిరెడ్డి, సూర్యాపేటలో ధనియాకుల గుర్వయ్య హత్యలతోపాటు సూర్యాపేట, తుంగతుర్తి, పుట్టపాక లాంటి అనేక గ్రామాల్లో, ఉద్యమ కేంద్రాలపైన దాడులు జరిగినప్పుడు ఆ కేంద్రాలకు అం డనిచ్చి వారి కుటుంబాలకు మనోధైర్యాలను నింపటంలో ఆమె కృషి మరవలేనిది. పాలకపార్టీల అండతో పోలీసులు ఉద్యమ కేంద్రాలపై దాడులు చేసినప్పుడు, పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, చిత్రహిం సలకు గురిచేసినప్పుడల్లా ఆమె గళమెత్తితే పాలక వర్గాలకు, పోలీసులకు వెన్నులో వణుకు పుట్టేది. స్వరాజ్యం ఏ సభలో పాల్గొన్నా, ఆమె ప్రసంగం కోసం ప్రజలు గంటల తరబడి ఎదురు చూసేవారు, కేరింతలు కొట్టేవారు.

ఆదర్శ వివాహం.. విప్లవ ప్రయాణం..

విప్లవోద్యమంలో పనిచేస్తున్న తరుణంలో సాయుధ పోరులో సహచరుడైన వి.యన్.తో పార్టీ పెద్దల సమక్షంలో 1954లో హైదరాబాద్ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో దండలు మార్చుకొని ఆదర్శ వివా హం చేసుకున్నారు. నాటి నుండి వి.యన్. ఆలోచన, స్వరాజ్యం ఆచరణ యావత్ ప్రజా ఉద్యమాలను ప్రభావితం చేసింది. మల్లు స్వరాజ్యం దంపతులు మార్క్సిస్ట్ మహోద్య మంలో మడమ తిప్పని మహాయోధులుగా ఐదు దశాబ్దాల పాటు విప్లవ జీవితం గడిపారు. తుంగతుర్తి శాసన సభ్యురాలిగా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా, మహిళా సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులు నేటికి విప్లవ రాజకీయాలతో పెనవేసుకుని ఉన్నారు. అణగారిన ప్రజల కోసం పోరాటాలు చేస్తూనే ఉన్నారు. మల్లు స్వరాజ్యం విప్లవజీవితం, చేసిన పోరాటం నేటితరానికి ఆదర్శ నీయం..ఆమె చూపిన ఎర్రబాటలో సాగుదాం.. అమ్మ ఆశయ సాధనకు పునరంకి తమవుదాం...

(నేడు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి)



ఆమెతో పరిచయం ఉన్న వేలాది మందికి ఆమె ఓ ప్రేరణ... చివరి శ్వాస వరకు న్యాయం కోసం పోరాడిన ధీర... పోరాట మార్గమే నిజమైన విముక్తి దారి తీస్తుందని నమ్మిన వ్యక్తి. ఎక్కడా రాజీపడద్దు... లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలనే బతుకుబాటను నేర్పిన వీర వనిత... పుట్టింది సంపన్నుల కుటుంబమైనా నడిచింది ముళ్లబాట... ముక్కపచ్చలారని బాల్యంలోనూ తొంబై పడిలోనూ ఆమెది ఒకటే మాట... పీడితుల పక్షాన పోరాటం చేయడంలో ఆమెది అదే బాట... అటువంటి ధీశాలి మనల్ని వదిలి అప్పుడే ఏడాది గడిచింది... కానీ ఆమె పోరాట పటిమ మాత్రం అందరి మదిలో అలా పదిలంగా నిలిచిపోయింది... కొందరు మరణించినా జనం గుండెల్లో చిరకాలం జీవించే ఉంటారు... అలాంటి వారిలో మల్లు స్వరాజ్యం ఒకరు... ఈ రోజు ఆమె మొదటి వర్ధంతి. ఈ సందర్భంగా ఆమెతో తమ అనుభవాలను కొందరు మహిళా నాయకులు ఇలా మానవితో పంచుకున్నారు.



సేకరణ: సలీమ

ఆమే ఓ ఉత్తేజం

వాగ్ధాటే ఆమె చిరునామా



మల్లు స్వరాజ్యం గారిని మొదటిసారి విజయవాడలో చూసినట్లు గుర్తు. కానీ అప్పుడు మాట్లాడింది లేదు. 'మనకు తెలియని మన చరిత్ర' పుస్తకం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆవిడ అనుభవం చదివిన తర్వాత ఆవిడ చాలా మంది కంటే భిన్నమైన వ్యక్తి అని మనకు తడుతుంది. ఆవిడ స్వభావం కూడా నిక్కచ్చిగా సవాలు చేస్తున్నట్లే వుండేది. ఏదయినా అనుకుంటే వెంటనే జరిగిపోవాల్సిందే. నవతెలంగాణలో నేను వ్యవసాయ విధానాల మీద 'తొలిపొద్దు' పేరుతో కాలమ్ రాస్తున్నప్పుడు ఎవరో కానీ వివరంగా బాగా రాస్తోంది అనుకున్నదట గానీ అది నేనని గుర్తు పట్టలేదు. ఒకరోజు ఆవిడను వేరే పని మీద కలవాలని వెళ్తే ఏం చేస్తున్నావు అంటే, రైతు ఆత్మహత్యల కుటుంబాలతో పని చేస్తున్నాను, రాస్తున్నాను అంటే 'నవ తెలంగాణ'లో కూడా ఒకావిడ ఎవరో బాగా రాస్తోంది, తెలుగావిడ కాదనుకుంటా అనేసరికి ముందు అవాక్కయి 'అది నేనే, ఎవరో అనుకోకు' అని చెప్పా. విషయం పూర్తిగా అర్థమయిన తర్వాత ఆవిడా, తనతో పాటు నేనూ ఒకళ్లని పట్టుకుని ఇంకొకరం పగలబడి నవ్వుకున్నాం కాసేపు. ఆ వ్యాసాలన్నీ కలిపి రైతు ఆత్మహత్యలు- మనం!?' పేరుతో ప్రచురించిన తర్వాత తన చేతుల మీదుగానే ఆవిష్కరణ చేసి అద్భుతంగా మాట్లాడింది. సభ అంతా అయిపోయాక ఈసారి వ్యాసాల్లో ఇంకా గట్టిగా నిలదీస్తూ రాయి. నేను మాట్లాడమంటే ఎంతసేపైనా మాట్లాడతా, రాయమంటే కష్టం. మా కంటే చిన్నవాళ్లు మీరు రాస్తుంటే సంతోషంగా వుంది అని అభినందించారు. ఇంకో సందర్భంలో ఆవిడను వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వున్న ఒక సమావేశానికి వక్తగా పిలిస్తే, అవకాశం వుండి కూడా ఇంగ్లీష్, హిందీ నేర్చుకోకుండా వుండటం నేను చేసిన పొరపాటు, అవే వచ్చి వుంటే ఈ అనువాదాల గోల లేకుండా మీతో నేరుగానే మాట్లాడే దాన్ని అని ఉప న్యాసం ప్రారంభించారు. ఆవిడ గల గల దూకే జలపాతం లాగా ఆపకుండా మాట్లాడేస్తుంది. ప్రతినిధులకు అర్థం కావాలని ఐదు నిముషాల తర్వాత ఆపితే "మీరు ఇలా ఆపకండి, కావాలంటే అంతా ఒక్కసారే అనువాదం చేసుకోండి, ఆపితే నాకు మాట్లాడటం కుదరదు అని నిష్కర్షగా చెప్పేసి ధడ ధడ వో ముప్పావు గంట తన అనుభవాలు, ప్రస్తుత రాజకీయాలు, చేయా ల్సిన పోరాటం గురించీ చెప్పుకుంటూ వెళ్లిపోయారు. ఆ తర్వాత అను వాదం చేయలేక మేం చచ్చాం, అది వేరే విషయం. కొంతమంది వయసు రీత్యా వృద్ధులైనప్పటికీ, ఎల్లప్పటికీ రక్తం మరిగే యువతరంలానే జీవిస్తారు. అదీ మల్లు స్వరాజ్యం అంటే. మీరు మాకు భౌతికంగా దూరమయ్యారు అంతే. ఎప్పుడు గుర్తు చేసుకున్నా అదే ఆవేశపూరిత వాగ్ధాటే మీ చిరునామా! లాల్ సలాంతో పాటు సాత్ రంగి కా సలాం కామ్రేడ్!

- సజయ

అలుపెరుగని పోరాట కెరటం



నిజాం రాజరికంలో కరుడుగట్టిన భూస్వామ్య వ్యవస్థ తెలంగాణాని అతలా కుతలం చేస్తూ గ్రామాలకు గ్రామాలే వెట్టి చాకిరీతో విలవిల్లాడుతోన్న సమయాన దానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు కార్య కర్తలు చట్టపరంగా ఎన్నో సభలూ సమావేశాలూ నిర్వహిస్తూ తమ పోరాటాలను ఉధృతం చేశారు. ఆ రోజుల్లో, హైదరాబాద్‌లో చదువుకుంటోన్న మల్లు స్వరాజ్యంగారి సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఆ కార్యక్రమాలకి ఉత్తేజితులై తెలంగాణ విముక్తి కోసం పోరాడాలనే తపనతో గోర్కీ రచించిన 'అమ్మ' నవలని తన చెల్లెళ్ళు స్వరాజ్యం, శశిరేఖలకిచ్చి చదవమని చెప్పారు. మల్లు స్వరాజ్యం తండ్రి, పినతండ్రి కూడా భూ స్వాములు. స్వరాజ్యం తండ్రి ఆవిడ ఎనిమిదో ఏటే గతించడంతో వాళ్ళన్నయ్య భీమిరెడ్డి నర్సింహారెడ్డిగారే ఊరి పెద్దగా తమ గ్రామంలో ఆంధ్ర మహాసభ కార్యక్రమాల్ని అమలు చేసే బాధ్యతని తన భుజాన వేసుకున్నారు. ఆయన హరిజనులూ, గిరిజనులూ, గొల్లలూ, గౌడలూ తదితరులందర్నీ రహస్యంగా వాళ్ళింట్లో సమావేశ పరుస్తూ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టా ల్సిందిగా ఉద్బోధించేవారు. వారి ఉపన్యాసాలకు ఆ సమావేశాల్లో తరచుగా పాల్గొనే మల్లు స్వరాజ్యం, ఆమె సోదరి ఎంతో ఉత్తేజితు లయ్యేవారు. ప్రజలను ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యేలా చేసేవారు. అది సహించని పోలీసులు ఒకరోజు వాళ్ళన్నయ్యని అరెస్టు చేసేందుకు తెల్లవారుజామున ఇంటికొచ్చారు. ఆయన ఇంటి వెనుక నుండి తప్పించుకుంటూ సమ్మెని జయప్రదం చేయమంటూ తన చెల్లి మల్లు స్వరాజ్యానికి చెప్పి వెళ్ళారు. ఆమె వాడవాడలా తిరిగి సమ్మెను జయప్రదం చేశారు. అలా భూస్వాముల దౌర్జన్యాలకి వ్యతిరేకంగా, మరో భూస్వామి కూతురు తమ ఇంటికి వచ్చి తమ బాగుకోసం పాటుపడపటం ప్రజలకి ఎంతో సంతోషం కలిగించేది. ఆ కాలంలో నిజాం నవాబు మిలటరీ బలగాలతో రజాకార్లని సృష్టించి గ్రామాలపై రాక్షస దాడులకు పూనుకున్నారు. ఆ సమయంలో గ్రామాల రక్షణకై ఆయుధాలను సేకరించి సాయుధ పోరాటం నడిపించాలని ఆంధ్ర మహాసభ పిలుపునందుకుని ఆమె సాయుధ శిక్షణను పొంది సూర్యాపేట చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు నాలుగు సంవత్సరాల పాటు గెరిల్లా పోరాటంలో పాల్గొన్నారు. ఆమెని పట్టుకుంటే పదివేల రూపాయలిస్తామని నిజాం ప్రభుత్వం రివార్డుని ప్రకటించడంతో ఏడు సంవత్సరాల పాటు అండర్ గ్రౌండ్‌లోకి వెళ్ళిపోయారామె. ఆ రకంగా తనకి వీర తెలంగాణ పోరాటంలో పాల్గొనే అవకాశం దక్కిందంటారు ఆమె. ఎమర్జెన్సీ రోజుల్లో చంటి బిడ్డను చంకనేసుకుని పౌరహక్కుల ఉద్యమంలో పాల్గొంటూ మల్లు స్వరాజ్యం ఎన్నో సభలూ, ఊరేగింపులూ నిర్వహించారు. ఆ క్రమంలోనే ఆమె 1978లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తన నియోజకవర్గమంతా కాలినడకనే తిరిగేవారు. మహిళా సంఘానికి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాక ఆమె మిర్యాలగూడలో పదివేల మందితో పెద్ద ఎత్తున సభ జరిపి వీర తెలంగాణ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మను సన్మానించారు. ఇరవై సంవత్సరాల పాటు ఈ సంఘానికి వీరు అధ్యక్షురాలిగా ఉన్నారు. ఆ కాలంలో జరిగిన మద్య నిషేధ ఉద్యమంలో అన్ని సంఘాలనూ ఏకం చేశారు. పదివేల మందితో ప్రారంభించబడిన ఈ సంఘంలో రానురానూ ఎనిమిది లక్షల మంది సభ్యత్వం స్వీకరించారు. చనిపోయే చివరి నిమిషం వరకూ మనం ఐకమత్యంతో పోరాడాలి. స్త్రీల ఉద్యమాలు జిందాబాద్ అంటూ నినదించిన పోరాట కెరటం మల్లు స్వరాజ్యంకు కన్నీటి నివాళి.

- కొండవీటి సత్యవతి

ధీర వనిత ఆవిడ



వ్యవస్థను విమర్శించడంలో ఖంగుమన్న ఆవిడ గొంతు విన్నవారినందరిని ఉత్తేజితుల్ని చేసేది. ఆలోచనల్లోని స్పష్టత, విశ్లేషణా శక్తితో నిండిన ఆవిడ ఉపన్యాసాలు అందరిని ప్రశ్నించేలా ప్రేరితుల్ని చేసేవి. భూస్వామ్య, రాచరిక వ్యవస్థపై తిరుగుబాటు చేసిన మార్క్సిస్టు మహిళే మల్లు స్వరాజ్యం. ప్రజాస్వామ్య పరిరక్షణకు, పౌరహక్కుల కోసం చివరి క్షణం వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ధీర వనిత ఆవిడ. రాజ్యం చేసే అన్యాయాన్ని ఎదిరించడానికి దుందుడుకుతనం కాదు, సుశిక్షితులయిన ఉద్యమకారుల కార్యాచరణ అవసరం అని ఉద్యమంలోనే జీవితాన్ని గడిపింది. భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా కమ్యునిస్టులు సాగించిన సాయుధ తిరుగుబాటులో నాయకురాలిగా యుద్ధం చేసింది. దోపిడీకి వ్యతిరేకంగా, ప్రజల మీద దొరలూ, సంస్థానాదీసులు సాగిస్తున్న అమానుష దాడులను ఎదరించింది. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆమె ఏనాడూ తన ఉద్యమంలో నీరసించలేదు. మనసును కుళ్ళబొడిచే కుటుంబ సమస్యలు, రహస్యోద్యమ జీవితం, రాజ్య హింసల నడుమ కుంగిపోక ధైర్యంతో అన్ని పీడల మెడలు వంచి ముందుకు నడవడానికే ప్రయత్నించారావిడ. జీవితం పట్ల ప్రేమను, జీవించడంలో స్వతంత్రతను, అన్యాయం పట్ల అసహనాన్ని, ప్రజల పక్షాన నిలబడే విధానాన్ని మనకందించిన మల్లు స్వరాజ్యం జీవిత చరిత్రను ఉత్తేజితులమయి పండుగలా జరుపుకోవాలి. గణతంత్ర దేశంలో, పార్లమెంటరీ ప్రజాస్వామ్య మార్గాన ప్రజల ఆకాంక్షల సామాజిక స్థితిని సాధించడానికి, అప్రజాస్వామిక శక్తులను ఎండ కట్టడంలో ఆమె ప్రదర్శించిన ధైర్యం, చూపిన చొరవ, ప్రజల పక్షాన నిలబడ్డ ఆ గొంతు ముందు నేను సగౌరవంగా నిలబడి మరీ సెల్యూట్ చేస్తున్నా.

- శాంతా సిన్హా

అవిశ్రాంత పోరాటం ఆమె జీవితం



ఎందరికో ఉత్తేజాన్నిచ్చిన, వీరత్వాన్ని నింపిన నిండైన మనిషి ఆమె. ఆమెను తలచుకున్నప్పుడల్లా, ఆమెలా బతకడం ఎంత గొప్పో కదా అనిపించేది. నిరాడంబరమైన ఆమె దుస్తులు, కులమతాలను విసిరికొట్టిన ధీరోదాత్తత స్ఫూర్తినిస్తాయి. కత్తుల వంతెనపై నడిచిన యోధ ఆమె. మల్లు స్వరాజ్యం పేరు వినగానే అనుకోగానే ఆమె స్ఫూర్తితో ఒళ్ళు గగుర్పొడుస్తుంది. వీర వనిత, ఎప్పుడు, ఎవరికీ తలవంచని ఆత్మ గౌరవం ఆమె సొత్తు. మనిషెంత దృఢమో, మాటంత కరుకు. ఎటువంటి స్థితినైనా ఎదుర్కొనే సాహసి. ఇలా ఎంత చెప్పినా ఆమె గురించి తక్కువే. అసలు అక్షరాలకు ఒదగని ఆత్మ విశ్వాస ప్రతీక. ఉద్యమం ఆమె ఊపిరి. సంకల్పం ఆమె వాహిక. పసిబిడ్డను దారిలో అప్పగించి ముందుకు అడుగువేసిన స్థిరచిత్త. ఒక్కమాటలో చెప్పాలంటే అడుగుల్ని ఎక్కడా ఆపని అవిశ్రాంత పోరాటం ఆమె జీవితం. అతి చిన్న వయసులోనే ఉద్యమ స్వరూపం అర్థంకాని దశలోనే ఉద్యమంలోకి వచ్చి, ఉద్యమంతోపాటు తానూ ఎదుగుతూ వచ్చానని చెప్పేవారు. తుపాకి పట్టి శత్రుసంహారాన్ని చేశారు. ఎంతో ప్రతిభావంతంగా, చాకచక్యంగా ధైర్యంగా తనకిచ్చిన బాధ్యత నెరవేర్చడం ఆమె స్వభావం. గళమెత్తి పాడినా, అందరితో కలిసి ఆడినా, ఒక ప్రభంజనం వలె మాట్లాడినా ఆమెకు ఆమే సాటి. ఎంతటి అనారోగ్య స్థితిలో కూడా ఆమె నిరాశపడలేదు. అధైర్యపడనూ లేదు. 'శరీరమొక యంత్రం. పాడైతూ వుంటుంది. రిపేర్లు చేసుకుంటపోవుడే' అన్నారొక సందర్భంలో. అంతటా బలమైన నమ్మకం ఎంతమందికుంటుంది. ఒక తరానికి దిక్సూచిలాంటి వ్యక్తి. సముద్రం మధ్యలో వెలిగే దీపశిఖ. మనందరికీ ఆదర్శం. ఉక్కుపిడికిలి ఆమె. తాను ఎదిరించదలచుకున్నప్పుడు, ఎదుటి వ్యక్తిది తప్పు అని నిర్ధారణ అయినప్పుడు ఎక్కడా తగ్గని స్వభావం. రాజకీయ రంగంలోనూ, సామాజిక రంగంలోనూ ఆమె చేసిన విశేషమైన కృషిని ఎల్లప్పుడూ పరిగణనలోకి తీసుకోవాలి. ఈ దేశంలో ప్రతి మనిషీ తినే అన్నం మెతుకుపైన సమానముండాలనీ, ఆకలి కేకలు లేని స్థితి రావాలని పార్టీ ఒకటే అది సాధించగలదనే నమ్మికతో జీవితాంతం పోరాడింది. నిర్మొహమాటంగా ఎలా వుండాలో ఆమె నుంచి నేర్చుకోవచ్చు.

- శిలాలోలిత

విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ
యత్నాలు మానుకోవాలి
యూపీలో విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు టీఎస్‌యూఈఈయూ మద్దతు

- వీఎస్టీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లో విద్యుత్ సంస్థల్ని ప్రయివేటీకరించే ప్రయత్నాలను అక్కడి బీజేపీ ప్రభుత్వం మానుకోవాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే ఈశ్వరరావు, వీ గోవర్ధన్ డిమాండ్ చేశారు. యోగీ ఆదిత్యానాథ్ ప్రభుత్వం గత డిసెంబర్‌లోనే ప్రయివేటీకరణ ప్రయత్నాలు మొదలు పెట్టిందనీ, దీన్ని గమనించి అక్కడి విద్యుత్ ఉద్యోగులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపట్టారని తెలిపారు. ఉద్యోగుల ఐక్య పోరాటానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నదని చెప్పారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ వీఎస్టీ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ప్రధాని నరేంద్రమోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యానాథ్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. పార్లమెంట్ సెలక్ట్ కమిటీ పరిశీలనలో ఉన్న విద్యుత్ సవరణ చట్టం-2022ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులు అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా అల్టిమేటం ఇవ్వడంతో తాత్కాలికంగా ప్రయివేటీకరణ ప్రయత్నాలు వాయిదా వేసుకొని, మళ్లీ ఇప్పుడు వాటిని వేగవంతం చేస్తున్నారని వివరించారు. ఉత్తరప్రదేశ్ విద్యుత్ కర్మచారి సంఘర్షణ సమితి సమర్థవంతంగా రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నదని అన్నారు. మోడీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సంస్థల పట్ల ఇలాంటి వైఖరినే అవలంబిస్తున్నదనీ, గతంలో కాశ్మీర్, చండీగఢ్, పుదుచ్చేరి, మహారాష్ట్రల్లో కూడా ఇవే ప్రయత్నాలు చేశారన్నారు. మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు 86వేల మంది ఈ ఏడాది జనవరిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారనీ, 72 గంటలు సమ్మె చేస్తున్నట్టు హెచ్చరించడంతో అక్కడి ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను అన్ని రాష్ట్రాల్లో ఉద్యోగులు సమర్థవంతంగా తిప్పికొడుతున్నారనీ, అయినా కేంద్రంలోని మోడీ సర్కారుకు బుద్ధి రావట్లేదని విమర్శించారు. యూపీ ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలనీ, లేనిపక్షంలో భవిష్యత్‌లో వినియోగదారులు, రైతుల్ని కలుపుకొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీఎస్ఎస్పీడీసీఎల్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్, సెంట్రల్ సర్కిల్ నాయకులు కిరణ్, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యూనెట్‌పై సమగ్ర విచారణ జరపాలి

- టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదంలో క్యూనెట్ పాత్రపై సమగ్ర విచారణ జరపాలని టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. యువతీ, యువకులు దుర్మార్గపు సంస్థ క్యూనెట్ వలలో చిక్కుకోవద్దని విజ్ఞప్తి చేశారు. మోసపూరిత సంస్థల కదలికలపై లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీస్ నిఘా పెట్టాలని చెప్పారు.

జనంలోకి కాంగ్రెస్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు పెంచుతోంది.తెలంగాణలో ప్రతి ఒక్కరూ జనంలోనే ఉండేలా ఏఐసీసీ చర్యలు చేపట్టింది. వ్యక్తి కేంద్రీకరణ కాకుండా సమిష్టిగానే నాయకులు ప్రజల్లోకి పోవాలని నిర్ణయించింది. ఇప్పటిదాకా అంతర్గత కొట్లాటల్లో మునిగిపోయిన కాంగ్రెస్ నేతలకు చేతినిండా పని పెట్టింది. ప్రతి నియోజకవర్గంలో హాత్ సే హాత్ యాత్ర చేపట్టాలని ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయంగా ప్రభావం వేసేందుకు చేసే యాత్రలు ఏమేరకు కల్సిస్తాయే చూడాలి. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి 30 రోజులుగా హాత్‌సేహాత్ యాత్రను కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఆ యాత్రకు కాంగ్రెస్ బలంగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎడమొహం, పెడమొహంగా ఉన్న కొందరు సీనియర్ల నోర్లు మూతపడ్డాయి. ఏఐసీసీ పర్యవేక్షణ ఉండటంతో సీనియర్లు కూడా ఇండ్లలో ఉండకుండా జనంలోనే ఉంటున్నారు.

యాత్రలకు సహకరించాల్సిందే.

రేవంత్‌రెడ్డి తర్వాత సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రకు ఏఐసీసీ అనుమతినిచ్చింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు 39 నియోజకవర్గాల్లో ఆయన యాత్ర కొనసాగనుంది. ములుగు జిల్లాలోని సమ్మక్క, సారక్క ఆలయం నుంచి ఆరంభమైన రేవంత్ యాత్ర నిరంతరంగా సాగుతున్నది. ప్రజలను కలుస్తూ...సమస్యలు వింటూనే అధికార పార్టీపై విమర్శలు చేస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేదా మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్ కూడా త్వరలోనే హాత్ సేత హాత్ యాత్ర చేయనున్నారు. వారి షెడ్యూల్‌ను ఏఐసీసీ ప్రకటించనుంది. రాష్ట్ర నలువైపు నుంచి యాత్రలు చేయడం ద్వారా పార్టీని ఎన్నికలకు సిద్ధం చేసే ఆలోచనలో ఏఐసీసీ ఉన్నది. ఎవరెన్ని యాత్రలు చేసినా తుదకు కాంగ్రెస్ ఖాతాలోనే ఓట్లు పడతాయని నేతలకు ఉద్బోదిస్తున్నది. బీఆర్ఎస్‌కు బీజేపీయే ప్రత్యామ్నాయమనే ప్రచారాన్ని హస్తం పార్టీ వెనక్కి కొట్టిందంటూ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఒక అడుగు ముందుకేసిందని హస్తం నేతల్లో హుషారుంది.

కాదు, కూడదంటే మీ దారి మీరు చూసుకోండి

పాదయాత్ర చేసేందుకు ఏ నాయకుడికి అనుమతి ఇచ్చినా మిగతా నేతలు సహకరించాలంటూ సూచిస్తున్నది. కాదు కూడదంటే మీ దారి మీరు చేసుకోవాలని చెబుతున్నట్టు పార్టీ నేతలు అంటున్నారు. అధిష్టానం పదవులు కావాలన్నా, ఎమ్మెల్యే టికెట్ దక్కాలన్నా పార్టీ కోసం కష్టపడాలంటూ అధినాయకత్వం చెబుతున్నది. పార్టీ కోసం పని చేయకపోతే పదవులు ఇచ్చే అవకాశం లేదనే సంకేతాలిస్తున్నది. చెట్టెక్కి తన కొమ్మను తానే నర్కుకున్నట్టు...పార్టీలో ఉంటూనే పార్టీ నేతలనే విమర్శించే నాయకులపై కొరడ ఝులిపించేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు చేస్తున్నది. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హాత్ సే హాత్ యాత్ర చేయడంతోపాటు ఎప్పటికప్పుడు ప్రగతి నివేదికను పార్టీకి తెలియజేయాలని ఆదేశించింది. దీంతో ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుంచి యాత్రలు చేస్తున్నారు. కానీ, కొంత మంది సీనియర్ నేతలు మాత్రం అధిష్టానం సూచనను పెడచెవిన పెడుతున్నట్టు పార్టీ భావిస్తున్నది. అలాంటి వారు కాంగ్రెస్‌లో ఉన్నారా? లేక బీఆర్ఎస్, బీజేపీకి టచ్‌లో ఉన్నారా? అనే అంశంపై ఆరా తీస్తున్నారు. అటువంటి నేతలకు వీలైనంత వరకు చెక్ పెట్టేందుకు రెడీ అవుతున్నది.

సమిష్టి నాయకత్వం కోసం యాత్రలకు అనుమతి

పార్టీలో వ్యక్తిస్వామ్యం కాకుండా సమిష్టి నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు ఏఐసీసీ యాత్రలకు అనుమతి ఇచ్చినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. అధికారంలోకి వస్తే సీఎం పదవి ఎవరికి దక్కుతుందనే అంశాన్ని పక్కన పెడితే... పార్టీ కోసం అందరూ కష్టపడాల్సిందేనంటూ నేతలకు అగ్రనేతలు సూచిస్తున్నారు. అందులో భాగంగానే ఇతర పార్టీ నుంచి వచ్చినా సరే...రేవంత్ సామర్థ్యానికి గుర్తించి ఏకంగా పీసీసీ అధ్యక్ష పదవినే కట్టబెట్టారు. ఆ తర్వాత పార్టీలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. రేవంత్ రాకతో పార్టీ నుంచి వలసలు ఆగిపోయాయి. దాంతో క్యాడర్‌లో మరిన్ని ఆశలు పెరిగాయి. అయినప్పటికి సమిష్టి ఆలోచనలు, నాయకత్వం ఉండటం ద్వారానే పార్టీ పురోగతి సాధిస్తుందనే అవగాహనను ఏఐసీసీ కల్పిస్తున్నది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్‌కు అన్ని తానై వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఆయన మరణానంతరం పార్టీలోనే ఆ స్థాయి నేత లేకుండా పోయారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా బలమైన నాయకత్వం ఎదగలేదు. ఈ నేపథ్యంలో అధిష్టానం అంతర్గతంగా అనేక సంస్కరణలు చేపట్టి, సమిష్టి నాయకత్వంపై దృష్టిసారించింది. కర్ణాటక రాష్ట్రంలో డికె శివకుమార్, సిద్ధా రామయ్య మధ్య పరిస్థితి పచ్చగడ్డివేస్తే భగ్గుమనే రీతిలో ఉన్నది. ఈ క్రమంలో అధిష్టానం రంగంలోకి దిగి వారిద్దరి మధ్య ఓ ఒప్పందాన్ని కుదుర్చినట్టు తెలిసింది. ఆ తర్వాతే అక్కడ బీజేపీని కాంగ్రెస్ ఢీ కొట్టే పరిస్థితి వచ్చిందని నేతలు చెబుతున్నారు.

మహా విజయం

(మొదటిపేజీ తరువాయి)

పోరాటంలో నాసిక్‌లోని దిండోరీ గ్రామ రైతు అంబో జాదవ్ (58) ప్రాణాలు కోల్పోయారు కూడా. అయితే, ఈ విజయాన్ని రైతు నాయకులు అంబో జాదవ్‌కు అంకితం చేశారు. జాదవ్ అమరుడయ్యాడని కొనియాడారు.

ప్రభుత్వం మన అన్ని డిమాండ్లకు అంగీకరించిందని బహిరంగ సమావేశంలో గవిత్ తెలిపారు. కొన్ని ప్రభుత్వ సంబంధ విషయాల్లో ఒక కమిటీ ఏర్పాటైందన్నారు. ఇలా ఏర్పాటైన కమిటీ రైతుల డిమాండ్లను ఎలా నెరవేర్చాలన్నదానిపై ఒక నిర్దిష్ట కాలపరిమితిలో నివేదికను అందించనున్నదన్నారు. గతంలో ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం, పోలీసులు ప్రయత్నించారనీ.. అయితే లాంగ్ మార్చ్‌కు గొప్ప ప్రజా బలం చేకూరడంతో ప్రభుత్వం రైతులతో మాట్లాడక తప్పని పరిస్థితిని వచ్చిందని ఆయన చెప్పారు. ఏఐకేఎస్‌పై రైతులకు ఎనలేని నమ్మకం ఉన్నదని విజయం అనంతరం రైతు నాయకుడు జితేంద్ర చోప్డే తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. " మేము విజయం తర్వాత ఇక్కడ నుంచి కదులుతున్నాము. ఒకవేళ ప్రభుత్వం మమ్మల్ని మోసగిస్తే ఆరు నెలల తర్వాత ఇంత కంటే పెద్ద సంఖ్యలో తిరిగి వస్తాము" అని జితేంద్ర అన్నారు.

సుదీర్ఘ పోరాటానికి సిద్ధమై

ఈనెల 12న వేలాది మంది రైతులతో నాసిక్ నుంచి సుదీర్ఘ పాదయాత్ర ముంబయికి బయలు దేరింది. దాదాపు 200 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేసే ఈ లాంగ్‌మార్చ్‌లో ఎర్రజెండాలను చేతబట్టుకొని వేలాది మంది ఏఐకేఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మద్దతుదారులు, కార్మికులు, విద్యార్థి సంఘాల నాయకులు కదిలారు. అయితే ఈనెల 16న వాసింద్‌లో ర్యాలీని అడ్డుకున్నారు. దీంతో ఈద్గా గ్రౌండ్‌లో నిరసనకారులు ఉన్నారు. నాసిక్-ముంబయి జాతీయ రహదారిపై రైతులు తాత్కాలికంగా ఏర్పాట్లను చేసుకున్నారు. భూమి హక్కును పొందడం కోసం రెండు తరాలు పోరాటాన్ని సాగించి ప్రాణాలు వదిలారని సుక్రమ్ పవార్ అనే రైతు వాపోయాడు. ఇప్పుడు నా పిల్లలు కూడా అలా కాకూడదనీ, పోరాటం ముఖ్యమని తెలిపాడు. సుక్రమ్ పవార్ లాగే వేలాది మంది గిరిజన రైతులు కూడా తాము సాగు చేసుకుంటున్న అటవీ భూమిని తమకే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

ఢిల్లీ ఆందోళనలు గుర్తు చేసేలా..!

ఈద్గా మైదానంలో రైతులు చేసుకున్న ఏర్పాట్లు వారి పోరాటంలో వారికి ఉన్న నిబద్ధతకు అద్దం పట్టింది. మోడీ సర్కారు తీసుకొచ్చిన వివాదాస్పద సాగు చట్టాలపై దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో రైతన్నలు చేసిన ఆందోళనను ఇది గుర్తు చేసింది. ఆహారధాన్యాలు, కూరగాయలు, తృణధాన్యాలు, వంటపాత్రలు, వంట చెరుకు ఇలా రోజువారి అవసరాలకు కావాల్సిన సామాన్లను వారు తమ వెంట తెచ్చుకున్నారు. రైతులు తీసుకొచ్చుకున్న టెంట్లు, వాహనాలు వేలాది మంది రైతులకు ఆశ్రయం కల్పించలేకపోయాయి. దీంతో అనేక మంది బయట పడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అలాగే, తీవ్ర ఎండలనూ వారు లెక్క చేయకుండా ముందుకు సాగారు. వాసింద్‌కు చేరుకున్న తర్వాత వర్షాలు రావడంతో ఈద్గా మైదానమంతా నీటితో నిండిపోయింది. అలాగే, విద్యుత్ సౌకర్యమూ లేదు.

అసెంబ్లీలో సీఎం ప్రకటన

రైతుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వ సమ్మతి గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడారు. అటవీ భూములు, ఆలయ ట్రస్టులు, రైతులకు బీడు భూముల బదలాయింపుతో పాటు 14 అంశాలపై రైతు ప్రతినిధులతో చర్చించినట్టు తెలిపారు. రైతులు తమ ఉద్యమాన్ని ముగించాలని కోరారు. తీసుకున్న నిర్ణయాలు వెంటనే అమలవుతాయన్నారు. నాలుగు ఎకరాల వరకు రైతుల ఆధీనంలో ఉన్న అటవీ భూమిపై క్యాబినేట్ ఉప కమిటీ ఏర్పాటవుతుందనీ, ఒక నెలలో నివేదికను రూపొందించడమే కాకుండా అటవీ హక్కుల చట్టం కింద పెండింగ్ క్లెయిమ్‌లను పర్యవేక్షిస్తుందన్నారు. ఈ కమిటీలో మాజీ ఎమ్మెల్యే రైతు నాయకుడు గవిత్, సీపీఐ(ఎం) సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ నికోలేలు భాగం కానున్నారు.

ఉద్యోగాల పేరుతో మహిళలకు వల

న్యూఢిల్లీ : మహిళల పట్ల బీజేపీ నాయకులు ప్రవర్తించే తీరు ఎలాంటిదో మరొక ఘటన రుజువు చేసింది. 'ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ' ఆస్ట్రేలియా వింగ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన బాలేశ్ ధన్‌ఖర్.. గతంలో తప్పుడు ఉద్యోగ ప్రకటనలతో ఐదుగురు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాడు. వారికి మత్తు మందు ఇచ్చి లైంగికదాడులకు తెగబడ్డాడు. రహస్య కెమెరాలతో రికార్డింగ్ చేయడం, అసభ్య దాడులకు దిగడం వంటివి చేశాడు. ఈ ఆరోపణలపై బాలేశ్ ధన్‌ఖర్ ఆస్ట్రేలియాలో ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నాడు.

పేరు బయటకు రాకుండా నాలుగేండ్లుగా ప్రయత్నాలు

బ్రిటీష్ డైలీ మెయిల్ కథనం ప్రకారం.. లైంగికదాడికి సంబంధించి 13 కేసులు, లైంగికదాడికి పాల్పడాలనే ఉద్దేశంతో మహిళలకు మత్తు మందును ఇవ్వడంపై ఆరు కేసులు, అనుమతి లేకుండా ఏకాంత దృశ్యాలను రికార్డ్ చేయడానికి సంబంధించి 17 కేసులు, అసభ్య దాడి ఆరోపణలపై మూడు.. ఇలా మొత్తం 39 కేసులను ధన్‌ఖర్ ఎదుర్కొంటున్నాడు. అయితే, ఈ దారుణాలు 2018లో జనవరి నుంచి అక్టోబర్ మధ్య చోటు చేసుకున్నాయి.

హోటల్‌కు తీసుకెళ్లి మహిళలపై అఘాయిత్యం

ఆస్ట్రేలియన్ వార్తా సంస్థ "సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్" కథనం ప్రకారం.. కొరియన్ నుంచి ఇంగ్లీషులోకి అనువాదకులు కావాలంటూ ధన్‌ఖర్ తప్పుడు ప్రకటనలు సైట్‌లో పోస్టు చేశాడు. ఈ విషయాన్ని అక్కడి పోలీసులు ధ్రువీకరించారు. ఇలా ప్రకటనను చూసి వచ్చిన మహిళలను సిడ్నీలోని తన అపార్టుమెంటుకు దగ్గరలో ఉండే హిల్టన్ హోటల్ బార్‌కు తీసుకెళ్లేవాడు. అదే హోటల్, కేఫ్, కొరియన్ రెస్టారెంట్‌లో మహిళలపై లైంగికదాడికి పాల్పడ్డాడు. హిల్టన్ హోటల్‌లో మహిళలపై జరిపిన లైంగికదాడులను రికార్డ్ చేయడానికి రహస్య కెమెరాలు పెట్టాడు. బాధిత మహిళలకు పానియాల్లో మత్తు మందులు కలిపాడని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అలాగే, ధన్‌ఖర్ జరిపిన అసభ్య దాడులకు సంబంధించిన సమగ్ర రికార్డులనూ పోలీసులు కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించిన విచారణను ధన్‌కర్ ఎదుర్కొంటున్నాడు.

మాకు సంబంధం లేదన్న సంస్థ..
ఇప్పటికీ వెబ్‌సైట్‌లో ధన్‌ఖర్ పేరు

ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ (ఓఎఫ్‌బీజేపీ) అనేది బీజేపీకి మద్దతుగా నెలకొల్పిన సంస్థ. దీనికి సంబంధించిన ఆస్ట్రేలియా శాఖను ధన్‌ఖర్ స్థాపించాడు. అయితే, ధన్‌ఖర్‌పై ఆరోపణల నేపథ్యంతో ఓఎఫ్‌బీజేపీ ఆస్ట్రేలియా స్పందించింది. తమ సంస్థకు ధన్‌ఖర్ 2018 జులైలోనే రాజీనామా చేశాడని ఓఎఫ్‌బీజేపీ ఆస్ట్రేలియా తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో తెలిపింది. అతని చర్యలను ఖండిస్తున్నట్టు తెలిపింది. అయితే, ఇప్పటికీ ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో వ్యవస్థాపక సభ్యుడిగా ధన్‌ఖర్ పేరుండటం గమనార్హం.

మోడీ పాల్గొన్న కార్యక్రమంలో కీలక పాత్ర

మోడీని కలవడంపై ధన్‌ఖర్ తరచూ గొప్పగా చెప్పుకునేవాడనీ, మోడీతో అతను దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసేవాడని కొన్ని వార్తా కథనాలు తెలిపాయి. హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా తరఫున పలు కార్యక్రమాల్లో ధన్‌ఖర్ మాట్లాడారని వివరించాయి. 2014లో ప్రధాని మోడీ రిసెప్షన్‌కు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించాడని తెలిపాయి.

బండి సంజయ్‌పై మహిళా కమిషన్ సీరియస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ అయింది. ఇలాంటి వ్యాఖ్యలు మరో చేయొద్దంటూ మందలించింది. శనివారం ఆయన మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. మహిళల పట్ల పలు సందర్భాల్లో బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను, సంబంధిత వీడియోలను ప్రదర్శించిన మహిళ కమిషన్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బండి సంజయ్.రాత పూర్వకంగా వివరణ ఇచ్చినట్టు తెలిసింది. మరోసారి సంజయ్‌ని కమిషన్ విచారించే అవకాశముందని తెలిసింది. కాగా మహిళలపై మరోసారి సామెతలను ప్రయోగించొద్దంటూ కమిషన్ ఆయన్ను హెచ్చరించనట్టు తెలిసింది.

'సే నో టు డ్రగ్స్' 2కె రన్ విజయవంతం చేయండి

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో

భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా యువజన ఉత్సవాలలో భాగంగా నేడు ఉదయం 7.30గంటలకు ఓయూ ఎన్‌సీసీ గేట్ నుంచి ఆర్ట్స్ కాలేజ్ వరకు నిర్వహిస్తున్న 2కే రన్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావేద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి కోరారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత, విద్యార్థి లోకం మాదక ద్రవ్యాలు, గంజాయి, ఆన్‌లైన్ బెట్టింగ్ ఇతరత్రా చెడు వ్యవసనాలకు అలవాటు కాకుండా ఉండాలని, వారిలో చైతన్యం తీసుకొచ్చేవిధంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. యువజన ఉత్సవాలను విజయవంతం చేస్తూ.. పెద్ద ఎత్తున యువత పాల్గొనాలని కోరారు. ఈ 2కె రన్‌కి తెలంగాణ స్పోర్ట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారు తెలిపారు.

సాధన మహిళా డిగ్రీ కళాశాలలో మేనేజ్మెంట్ మోడల్ ప్రదర్శన

నవతెలంగాణ - సరూర్‌నగర్

సాధన డిగ్రీ మహిళా కళాశాలలో మేనేజ్మెంట్ మోడల్, ఉచిత హెల్త్ క్యాంప్, ఫర్ 3.0 ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మెన్ డాక్టర్ రామ్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మోడల్ ప్రదర్శన వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఉచిత హెల్త్ క్యాంపులో బ్లడ్, బీపీ, షుగర్ లాంటి పరీక్షలు చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి, డైరెక్టర్ ప్రేమ్ నాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రీతి



దేశ్ముక్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ మద్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీ' పోస్టర్ ఆవిష్కరణ

జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే కిసాన్ సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. ఎల్బీనగర్‌లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్, సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26,000లు మరియు పెన్షన్ రూ.10,000లు అందరికీ చెల్లించాలని డిమాండ్ చేశారు. అగ్నిపథ్ స్కీమును రద్దు చేయాలని కోరారు. గ్యారంటీతో కూడిన సేకరణతోపాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర ఉండేలా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. చంద్రమోహన్ మాట్లాడుతు 60 ఏండ్లు పైబడిన అందరికీ పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. 4 లేబర్ కోడ్స్‌ను మరియు విద్యుత్ సవరణ బిల్లు 2022ను రద్దు చేయాలి అన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలు చెల్లించాలని, జాతీయ పట్టణ ఉపాధి హామీ చట్టం చేయాలన్నారు. పబ్లిక్ సెక్టర్ మరియు పబ్లిక్ సర్వీస్‌ను ప్రవేటైజేషన్ చేయరాదని, నేషనల్ మనిస్ట్రేషన్ పైప్‌లైన్ ఎన్ఎంపిని రద్దు చేయాలని, ధరల



పెరుగుదలను అరికట్టాలని, ఆహార వస్తువులు మరియు నిత్యావసుల ధరలపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, కిరోసిన్, వంట గ్యాస్‌పై కేంద్రం ఎక్సైజ్ సుంకం గుణనీయంగా తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సీడీఎస్ వర్తింపచేయాలని, 14 ముఖ్యమైన వస్తువులు చేర్చి దాని పరిధిని వర్తించాలని, పన్నును చెల్లించని కుటుంబాలు అందరికీ ఆహార మరియు ఆదాయ మద్దతులివ్వాలి, అడవి హక్కుల చట్టం ఎఫ్ఆర్ఏ (ఫ్రా) కఠినంగా అమలు చేయాలని, అడవి పరిరక్షణ చట్టం మరియు సవరణలు, నిబంధనలను ఉపసంహరించుకోవాలని, అట్టడుగు వర్గాలపై అంచవేతను అరికట్టాలని, సామాజిక న్యాయంని కాపాడాలి, అందరికీ సార్వత్రిక న్యాయమైన ఆరోగ్య విద్యను అందించాలి, జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ 2022 చేయాలని వారన్నారు. అందరికీ గృహ వసతి కల్పించాలి, ధనవంతులపై పన్నులను విధించాలి, కార్పొరేట్ పన్నులు చెల్లించాలి, సంపద పనులను ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మరియుతేది 20.21లో జరిగే జీపు జాతను స్థానికంగా ఉన్న అన్నిరంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, భాగ్యమ్మ, కష్ణ, లలిత, బుచ్చమ్మ. అంజమ్మ, సుక్కమ్మ, శాంతమ్మ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ అభివృద్ధిలో గృహిణిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పది

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా





నవతెలంగాణ-నాగోల్

అన్నీ తానై కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూ అందరి ఆలనా, పాలనా చూస్తూ కుటుంబ అభివృద్ధిలో గృహిణిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. శనివారం శ్రీ సాయి ఆలేఖ సాంస్కృతిక సంఘం సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతికి మహిళా ఒక బరం అని అటువంటి మహిళాభ్యుదయానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో, శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎక్కడలేని విధంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం "మహిళా బంధు"గా ఆదరణ పొందుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో 11 లక్షల మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా ఆదుకోవడం జరిగిందని వివరించారు. దేశంలోనే ప్రప్రథమంగా స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ఉందని అన్నారు. జిహెచ్ఎంసిలో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు రెండింటిని మహిళలకు ఇచ్చి గౌరవించిందని పేర్కొన్నారు. మహిళలలో సామాజిక, ఆర్థిక సాధికారతతో ,పాటు రాజకీయ సాధికారతను కట్టబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురుషులకు దీటుగా రాణించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులకు, గాయకులకు, కళాకారులకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఆయా రంగాలలో సమాజ శ్రేయస్సు కోసం పాటుబడుతున్న మహిళలకు చాకలి ఐలమ్మ స్త్రీ శక్తి పురస్కార అవార్డులను మరియ ఇతర పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమోహన్రావు ,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ సముద్రాల వేణుగోపాలచారి,శ్రీ సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఉపద్రష్ట అరుణ అశోక్ ,సరస్వతి దేవి ఉపాసకులు దైవజ్ఞ శర్మ , ప్రసాదు, సుమలతలతో పాటు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



కార్మికులకు కనీస వేతనం అందజేయాలి
రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకుమార్

నవతెలంగాణ-వనస్థలిపురం

సీఐటీయూ ఎల్బీనగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ మద్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని వనస్థలిపురం క్రిస్టియన్స్ కాలనీలో రోడ్ నెంబర్ 10లో సదస్సు సీఐటీయు ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ గత 8 ఏండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని, అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా. సిఐటియు మహిళా సంఘం కెవిపిఎస్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణనాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విద్యుత్ సవర్ణ బిల్లు-2022 ఉపసహరణ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు, పని దినాలు 200 రోజులకు పెంచి కనీస వేతనం 600 రూపాయలుగా నిర్ణయించాలని అన్నారు. ధరల పెరుగుదలను నియంత్రించడం రైతులు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి, కొనుగోలు గ్యారెంటీ ఒకేసారి కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని, 60 ఏళ్లకు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను వర్తింపజేయాలని తరితర డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5న లక్షల మందితో చలో పార్లమెంటు కార్యక్రమంకి మున్సిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు హమాలీ షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న కార్మికులు పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న కార్మికులందరూ రైతులు వ్యవసాయ కూలీలు కలిసి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి బి.దుర్గారావు, గణేష్, నరేందర్, చెన్నయ్య మహిళా సంఘం నాయకురాలు అంజమ్మ, లలిత, చంద్రమ్మ, అలివేలు, చంద్రకళ, యు అనిత, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా గ్లోరి వేడుకలు



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ శ్రీచైతన్య పాఠశాలలో గ్లోరి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం సతీష్, ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రవీణ్, కో ఆర్డినేటర్ రఘువంశి, ప్రిన్సిపల్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ ధనలక్ష్మి, డీన్ నవీన్, ఏఓ శ్రీకాంత్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి పెంటు సాహెబ్, టెన్త్ ఇన్‌చార్జి ప్రణయ్ పార్థ, ప్రైమరీ ఇన్‌చార్జి విజయలక్ష్మి, ప్రీప్రైమరీ ఇన్‌చార్జి మంజుభార్గవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో మహిళలకు గౌరవం లేదు

మీడియా ముందు కన్నీటి పర్యంతమైన జిల్లా కార్యదర్శి ఎస్.ఎం. ప్రగతి

నవతెలంగాణ-బోడుప్పల్



భారతీయ జనతా పార్టీలో మహిళలకు సరైన గౌరవం లేదని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎస్.ఎం. ప్రగతి మీడియాకు కన్నీటి పర్యంతమైంది. ఈ మేరకు శనివారం నాడు సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఆ విడియోలో ఆమె మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే తనను స్థానిక నాయకులు కావాలనే కించపరిచేలా వ్యవహరిస్తున్నారని ఇదే విషయాన్ని జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లానని అక్కడ కూడా ఏలాంటి న్యాయం జరగడం లేదని తెలిపారు.ఇప్పటికైన రాష్ట్ర పార్టీ నాయకులు గమనించి న్యాయం చేస్తారని కోరారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15 వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన నేను అప్పటి నుండి నిరంతరం ప్రజల్లో ఉంటూ చురుకుగా కార్యక్రమాలు చేయడం గిట్టని స్థానిక నాయకత్వం తన క్యారెక్టర్‌ను దెబ్బ తీసేలా వాక్యానిస్తూ అవహేళన చేస్తున్నారని వాపోయింది. నిత్యం దేశం కోసం-ధర్మం కోసం అంటూ నీతి సూత్రాలు వల్లించే బీజేపీ నేతలు స్వంత పార్టీ మహిళలకు గౌరవం ఇవ్వడం తెలియదా అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు వాక్యానించడం జరిగింది. శనివారం ప్రగతి విడుదల చేసిన వీడియో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందనే చెప్పాలి.

బోడుప్పల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా ఎ.వాణిరెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్‌గా నాగారం మున్సిపల్ కమిషనర్ ఎ.వాణిరెడ్డిని నియమించినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి శనివారం నాడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇక్కడ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా పనిచేస్తున్న కె.పద్మజా రాణి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిగా ఉండడంతో ఆమెను ఇక్కడి నుండి రిలీవ్ చేశారు.

ప్రత్యేక లోకదాలత్‌లో 92 కేసుల పరిష్కారం

లోకదాలత్ ద్వారా రెండు కోట్ల 38లక్షల పాత బకాయిల వసూలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు నేడు మార్చి 18వ తేదీ శనివారం స్థానిక పురానా హవేలీలోని సిటీ సివిల్ కోర్టులో పర్మినెంట్ లోక్ అదాలత్‌లో జరిగిన ప్రత్యేక లోకదాలత్‌లో మొత్తం 92 కేసులు పరిష్కారమైనట్టు, రెండు కోట్ల 38లక్షల అప్పు బకాయిలు వసూలు అయ్యేలా కేసుల పరిష్కారం అయినట్టు సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి, పర్మినెంట్ లోకదాలత్ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ రేణుక యార తెలియజేశారు. శనివారం జరిగిన ప్రత్యేక లోక్‌అదాలత్‌కు న్యాయమూర్తి రేణుకయారా అధ్యక్షత వహించి పలు ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారు. వీటిలో యూనియన్ బ్యాంకు, ఐడిబి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహేంద్ర బ్యాంక్‌లకు సంబంధించిన కేసులు శనివారం ప్రత్యేక లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యాయి. లోక్‌అదాలత్ చైర్‌పర్సన్ రేణుకయారా బ్యాంకు అధికారులు, ఖాతాదారుల మధ్య సమన్వయం కుదిర్చి ఖాతాదారులకు అసలు మరియు వడ్డీలో కొంత మినహాయింపు కల్పించి రాజీ పద్ధతిలో కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించి లోక్ అదాలత్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లోక్ అదాలత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ప్రజలను, కక్షి దారులను ఉద్దేశించి చీఫ్ జడ్జి రేణుక యారా మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారానికి లోకదాలత్ ఎంతో దోహదపడుతుందని, పెండింగ్ కేసులను మరియు ప్రిలిటిగేషన్ కేసులను కూడా లోకదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.మురళీమోహన్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వేదిక అయిన లోక్‌అదాలత్ మరియు మీడియేషన్‌లపట్ల అందరూ అవగాహన కలిగి ఉండి కోర్టులలో పేరుకు పోతున్న కేసుల భారాన్ని తగ్గించడానికి సులభమైన పరిష్కార మార్గాన్ని రాజీ పద్ధతిలో పొందవచ్చని వివరించారు.

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో

లోక్ అదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార స్వంస్థ, మల్కాజ్‌గిరిలో శనివారం బ్యాంక్ కేసులకు సంబంధించి లోక్ అదాలత్ జరిగింది. ఉదయం 10:30 నుంచి ప్రారంభం అయింది. ఈ బ్యాంక్ అదాలత్‌లో 28 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇందులో 17,25,000 (పదిహేడు లక్షల ఇరవై ఐదువేల) రూపాయల బకాయిలు బ్యాంక్ వారికి చెల్లించడం జరిగింది. అలాగే మల్కాజ్గిరి కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శంకర్ శ్రీదేవి పాల్గొని న్యాయ సేవాధికార సంస్థల చట్టాల, వినియోగదారుల చట్టం గురించి ప్రసంగించారు.

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కూల్‌కి బెంచీల బహుకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్), వారి సతీమణి సీమ ముజీబ్ చేతుల మీదుగా శనివారం దోమలగూడలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్కూల్‌లో చదువుకుంటున్న పిల్లల కోసం అయిదు సిమెంట్ బెంచీలు స్కూల్ సెక్రెటరీ వరలక్ష్మికి అందజేశారు. పాఠశాల మైదానంలో పిల్లలు కూర్చోవడానికి కష్టంగా ఉందని తెలియడంతో తక్షణమే అయిదు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ దంపతులు తెలియజేశారు. పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు వైదిక్ శస్త్ర, బి.శంకర్, ముఖీమ్ ఖురేషి, మహమ్మద్ ముస్తఫా, మొహమ్మద్ వహీద్ పాల్గొన్నారు.

రియల్టర్లు కబ్జాలు చేస్తే కండ్లు మూసుకుంటారా?

- పేదలకు తల దాచుకునే గుడిసె ఉండొద్దా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల యాదయ్య
- ఆడవాళ్లను అరెస్ట్ చేస్తే అవమానిస్తారా?
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ భూములను రియల్టర్లు కబ్జా చేస్తే పట్టించుకోని పోలీసులు పేదలు తల దాచుకోవడం కోసం ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే మాత్రం లాఠీలు ఝలుపిస్తారు. అక్రమ కేసులు అరెస్టులు బెదురింపులకు పాల్పడుతారా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య విమర్శించారు. శనివారం ఘట్‌కేసర్ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సీపీఐ(ఎం) సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండలం ఔషాపూర్ గ్రామ శివారులో 96 సర్వే నెంబర్‌లో నిలువనీడ లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే అక్రమ అరెస్టులు కేసులు పెట్టడం బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, బ్లాక్ మెయిల్ చేయడం సరైంది కాదన్నారు. అరెస్టు చేసిన వారికి కనీస సౌకర్యాలు కల్పించరా అని ప్రశ్నించారు. ప్రజా సేవ చేసే నాయకులపై అరాచకంగా రౌడీ షీటర్లకు రాబంధు వులకు సకల మర్యాదలుచేసే పోలీసులు ఉద్యమకారులకు ఉక్కు సంకెళ్ల వేస్తారా? అని ప్రశ్నించారు. ఇది రాచరిక పాలనకు నిదర్శనము అన్నారు. ఔషపూర్ లో జరిగిన భూ పోరాటంలో పోలీసుల మధ్య గుడిసెవాసుల మధ్య జరిగిన లాఠీచార్జిపై సీపీఐ(ఎం)జిల్లా నాయకులు ఖండించారన్నారు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ ఘట్కేసర్ మండలంలో ఉన్న డబుల్ బెడ్ రూములను అర్హులైన పేదలకు వెంటనే పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య మండల కార్యదర్శి నార్కట్పల్లి సబిత గుర్రం నాగమణి కే అలివేల కప్పల శోభ మెరుగు జంగయ్య మెరుగు సాయికుమార్ చల్లగొండ అరుణ కాసుల అనసూయ కడమంచి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-హయత్ నగర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ చందసింగ్ తెలిపిన వివరాల ప్రకారం మన్సురాబాద్ ఎరుకల నాంచారమ్మ బస్తికి చెందిన కుంభ శీను(23) కీసరలో సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.

రాత్రి ఇంటికి వచ్చేందుకు గాను కీసర నుండి కొత్త యాక్టివా వాహనం నుండి ఇంటికి వస్తున్న క్రమంలో మార్గ మధ్యలో అతన్ భాయ్ వెంచర్ వద్ద ఉన్న శివపార్వతుల విగ్రహం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం చెందగా ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాలడేరాలో సమ్మర్ క్యాంప్ : హెచ్ఎం వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో


వచ్చే నెలలో వార్షిక పరీక్షలు ఉన్నందున పిల్లలు ప్రతిరోజు బడికి రావాలని, పరీక్షల అనంతరం వచ్చే వేసవికాలంలో మంచుకొండ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో బాల్ భవన్-కాలడేరా పాఠశాల సంయుక్తంగా సమ్మర్ క్యాంప్ ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందడి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం చంచల్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కాలడేరాలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో నిర్వహించే సమ్మర్ క్యాంప్‌ను ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ తల్లిదండ్రులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో చార్మినార్ డిప్యూటీ ఈవో నెహ్రూ బాబు, ఎస్ఎంసీ చైర్మెన్ స్వప్న, ఉపాధ్యాయులు అమ్మాజీ, జయలక్ష్మి, సుజాత, రేష్మ, హృదయమేరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కారానికి ఆమరణ నిరాహారదీక్షలు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వక్ఫ్ బోర్డు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వక్ఫ్ బోర్డుబాధితుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ఆమరణ నిరాహార దీక్షలను ప్రారంభించారు. మొదటి రోజు దీక్షలో కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ గౌడ్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపి అధ్యక్షులు గొనె శ్రీనివాస్ లు కూర్చున్నారు. దీక్షలకు సంఘీభావం తెలిపేందుకు బీజేపీ రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పటోళ్ల విక్రంరెడ్డిలు విచ్చేసి వక్ఫ్ బోర్డు బాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములను వక్ఫ్ బోర్డు భూములంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పేద,మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకే వక్ఫ్ బోర్డు భూములంటూ అన్యాయంగా జీవో జారీ చేసిందన్నారు. తమకు న్యాయం చేయాలంటూ బోడుప్పల్ లో వక్ఫ్ బోర్డు బాధితులు ఇరవై రోజులుగా రిలే దీక్షలు చేసినా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తమ దీక్షలకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం వల్లనే బాధితులు శనివారం నుంచి ఆమరణ నిరాహార దీక్షలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వక్ఫ్ బోర్డు స్థలాలంటూ జారీ చేసిన జీవోను ఉపసంహరించుకుని రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని మోహన్ రెడ్డి, విక్రం రెడ్డిలు డిమాండ్ చేశారు. అనంతరం జాక్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కో కన్వీనర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త కిశోర్ గౌడ్ లు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పిదానికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడువేల కుటుంబాల ప్రజలు రోడ్డున పడ్డారన్నారు. వక్ఫ్ బోర్డు భూములను తాము కబ్జా చేయలేదని, రెవిన్యూ రికార్డులను పరిశీలించి చట్ట ప్రకారం ఇళ్ల స్థలాలను కొనుగోలు చేసి అనుమతులు పొంది ఇళ్లను నిర్మించుకున్నా.. ప్రభుత్వం సదరు భూములను వక్ఫ్ బోర్డు స్థలాలంటూ 2019 సంవత్సరం నుంచి జీవో జారీ చేసి రిజిస్ట్రేషన్లను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా కార్పొరేషన్ కు అన్ని రకాల పన్నులను చెల్లిస్తున్నామని వారు వెల్లడించారు.వక్ఫ్ బోర్డు అవలంబిస్తున్న తప్పుడు విధానాల వల్ల వేల కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందు లను ఎదుర్కొంటున్నారని వారు వెల్లడించారు.ప్రభుత్వం కళ్లు తెరిచి వక్ఫ్ బోర్డు సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.తమ డిమాండ్ పరిష్కార మయ్యే వరకు ఆమరణ నిరాహార దీక్షలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు బాధితులు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షలకు వివిధ కాలనీల ప్రజలు పెద్దఎత్తున హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించి ప్రభుత్వ వైఖరిని తీవ్ర స్థాయిలో ఖండించారు.



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. శనివారం ఆయన నేతాజీ నగర్ కడప ప్రాంతాల్లో పర్యటించారు. ఇటీవల ప్రమాదానికి గురైన జంపన్ ప్రతాప్ కుడి భుజంకు గాయం కావడంతో నేతాజీ నగర్ కడక పురాలోని మహిళలు ఇంటికి వస్తానని చెప్పటంతో తానే స్వయంగా వెళ్ళి కనిపించారు. మహిళలను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమస్యలు ఏమైనా ఉన్నాయా ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, శంకుతల శాలిని, మౌల, చోటు, మిరజ్, శశి, తదితరులు పాల్గొన్నారు.

వినయ్ భానురెడ్డి మరణం దేశానికి తీరని లోటు



నవతెలంగాణ-మల్కాజిగిరి

అరుణాచల్ ప్రదేశ్ ఎయిర్ క్రాఫ్ట్ కూలిన దుర్ఘటనలో మరణించిన లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్‌భానురెడ్డి మరణం దేశానికి తీరని లోటని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. శనివారం మల్కాజ్‌గిరిలోని దుర్గానగర్‌లో నివాసముంటున్న ఉప్పల వినయ్ భానురెడ్డి భౌతిక దేహానికి గవర్నర్ నివాళ్ల అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతారావు, ఈస్ట్ ఆనంద్‌భాగ్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

వంద శాతం మురుగు శుద్ధి దిశగా హైదరాబాద్
ప్రశంసించిన కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర సింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిని మరో అవార్డు వరించింది. వాటర్ డైజెస్ట్ అనే ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ 2022-2023 సంవత్సరానికి 65 కేటగిరీల్లో నిర్వహించిన వరల్డ్ వాటర్ అవార్డ్స్‌లో జలమండలికి గవర్నమెంట్ కేటగిరీలో ఉత్తమ ఎస్టీపీ అవార్డు లభించింది. ఈ అవార్డును జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు ప్రధాన కార్యాలయంలోని మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్ లో ఎండీ దానకిశోర్‌కు శనివారం అందజేశారు. ఈ అవార్డు రావడంపై ఎండీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండీ దానకిశోర్ మాట్లాడుతూ నగరంలో అందరికీ తాగు నీరు అందించడంతోపాటు ఉత్పన్నమయ్యే మురుగును శుద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందుకోసం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహం ఎంతో ఉందని పేర్కొన్నారు.

కొనియాడిన కేంద్ర మంత్రి

కాగా శుక్రవారం రోజు ఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర జల్ శక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబుకు అవార్డును బహూకరించడంతో పాటు ప్రశంసా ప్రతాన్ని అందించారు. అవార్డుల ప్రదానోత్సవరంలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ దేశంలోనే వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేస్తున్న నగరంగా హైదరాబాద్ పయనిస్తోందని కొనియాడారు. నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరిడిపై ఉందనీ, నీటిని వృథా చేస్తే సకల ప్రాణులకు నష్టం కలిగించిన వారమవుతామన్నారు. ఇజ్రాయెల్ ఇండియా రాయబారి నోర్ గిలోన్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశంలో 95 శాతం మంది ప్రజలు నీటిని పొదుపుగా వాడతారన్నారు. రాబోయే రోజుల్లో నీటి సంక్షోభం రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పొదుపు సూత్రాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. యునెస్కో, కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాటర్ డైజెస్ట్ మ్యాగజైన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో నీటి నిర్వహణకు సంబంధించిన పలు ప్రభుత్వ శాఖలు, కార్పొరేట్ సంస్థలు పాల్గొన్నాయి. ప్రభుత్వ విభాగంలో హైదరాబాద్ వాటర్ బోర్డుకు ఈ అవార్డు లభించింది.

ఖ్యాతికెక్కనున్న హైదరాబాద్ నగర ప్రతిష్ట

దేశంలోనే మొట్ట మొదటిసారిగా వంద శాతం మురుగు నీటి శుద్ధికోసం రూ.3866 కోట్ల వ్యయంతో హైదరాబాద్ నగరంలో 62 ఎస్టీపీలను సివరేజ్ మాస్టర్ ప్లాన్ కింద తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో ప్రస్తుతం 1650 మిలియన్ లీటర్ల మురుగు నీరు రోజూ ఉత్పత్తి అవుతుండగా, ఇందులో 772 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని 25 ఎస్టీపీల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేస్తున్నారు. భూగర్భ జలాలు కలుషితం కాకుండా మూసీలోకి వదులుతున్నారు. ఇంకా 878 ఎంఎల్డీల మురుగు జలాలు శుద్ధి చేయాల్సి ఉంది. దీని కోసం ప్రభుత్వం మొదటి దశలో కొత్తగా 31 ఎస్టీపీల నిర్మాణాన్ని 2022లో చేపట్టింది. ప్రస్తుతం వీటి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కొద్ది నెలల్లో పనులు పూర్తవుతాయి. తద్వారా జీహెచ్ఎంసీ పరిధిలో ఉత్పన్నమయ్యే మురుగు నీటిని వంద శాతం శుద్ధి చేయవచ్చు. ఫలితంగా దేశంలోనే హైదరాబాద్ వంద శాతం మురుగు నీటిని శుద్ధి చేసిన నగరంగా ఖ్యాతికెక్కనుంది.

ప్రసిద్ధి చెందిన అంబర్ పేట్ ఎస్టీపీ

మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో ఆసియాలోనే అతి పెద్ద ప్లాంట్‌గా అంబర్ పేట్ ఎస్టీపి ప్రసిద్ధి చెందింది. కూకట్‌పల్లి నాలా నుంచి ప్రారంభమయే మురుగు నీరు.. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఎన్నో నాలాలను కలుపుకుంటూ అంబర్‌పేట్ వద్దకు చేరుకుంటుంది. ఇక్కడ నిర్మించిన ప్లాంట్ ద్వారా నిత్యం 339 మిలియన్ గ్యాలన్ల మురుగు నీటిని శుద్ధి చేసి మూసీలోకి వదులుతున్నారు.

శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు వినియోగం

సర్క్యులర్ ఎకానమీ అనే పద్ధతి ద్వారా ఇక్కడ శుద్ధి చేసిన మురుగు నీటిని మొక్కల పెంపకానికి, ప్రభుత్వ రంగంలో నిర్మాణాలకు వాడుతుంటారు. పలు సాఫ్ట్ వేర్ కంపనీలు తమ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కల పెంపకానికి, మిగతా అవసరాలకు ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వాడుతున్నారు. నీటిలో మిగిలిపోయిన గట్టి పదార్థాలను బయోగ్యాస్ ఉత్పత్తికి వాడుతున్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి పీఆర్ బృందం, సీజీఎంలు ప్రసన్న కుమార్, వినోద్ భార్గవ, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ పాల్గొన్నారు.

ఎన్నికలంటే బీజేపీకి భయమెందుకు..?



బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎన్నికలంటే బీజేపీకి భయమెందుకు? అని బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రశ్నించారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నిక రద్దు కావడంతో మర్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు వస్తే ఓడిపోతారని భయంతోనే బీజేపీ కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలను రద్దు చేసిందన్నారు. శనివారం బోయిన్‌పల్లి సౌజన్య కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులతో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా వ్యవహరిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా? రాచరిక వ్యవస్థలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ఓడిపోతామని భయంతోనే బీజేపీ నాయకులు కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల నోటిఫికేషన్ రద్దు చేయించారన్నారు. గత నెల 17న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఈ నెల 17న ఎన్నికలు రద్దు అని ప్రకటించడం సరికాదన్నారు. వాళ్ళు ఇచ్చిన నోటిఫికేషన్‌ను వారే రద్దు చేయడం చూస్తుంటే బీజేపీ తుగ్లక్ పాలనను కొనసాగిస్తుందనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ బీజేపీ రాచరిక పాలన కంటోన్మెంట్ ప్రాంత ప్రజలు గమనించాలని కోరారు. కంటోన్మెంట్ బోర్డు కు సంబంధించిన కొత్త నిబంధన విషయంతో పాటు జీహెచ్ఎంసీలో విలీన ప్రక్రియకు కమిటీని ఏర్పాటు చేసి దాన్ని పార్లమెంట్ టేబుల్ పైకి తీసుకువచ్చి అసంపూర్తిగా వదిలి పెట్టినట్టు తెలిపారు. ఓ వ్యక్తికి నామినేటెడ్ పదవిని ఇచ్చి అతనికే మూడోసారి పొడిగించి వెంటనే ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారని తెలిపారు. ఇపుడు ఎన్నికలను రద్దు చేస్తున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల వారికే స్పష్టత లేదు అనడానికి సాక్ష్యం అన్నారు. బీజేపీ పాలన ఉంటే పాలన ఎలా తికమక ఉంటుందో, కంటోన్మెంట్‌కు వచ్చి చూడాలన్నారు. బోర్డు ఎన్నికల విషయం కోర్టును ఆశ్రయించనునట్టు ఆయన తెలిపారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కులు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు కేంద్ర రక్షణ శాఖ రద్దు చేయడాన్ని శనివారం బ్లాక్ డే గా వ్యవహరిస్తున్నామన్నారు. నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తీరుపై బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరిగే వరకు పోరాడతామన్నారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ బండి సంజయ్ నోరు తెరవాలన్నారు. నామినేటెడ్ పదవిని అడ్డు పెట్టుకుని దోచుకుంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, ప్రభాకర్, శ్యామ్ కుమార్, లోక్నాథం, ముప్పిడి మధుకర్, శ్రీకాంత్, సదానంద్, గంగారాం, కిరణ్, శ్రీ హరి, శర్విన్, ప్రవీణ్ యాదవ్, పెద్దల నర్సింహ, కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం



నవతెలంగాణ-మల్కాజిగిరి

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు కృషి చేస్తామని పార్టీ మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమన్వయ కర్త బత్తిని నర్సింహులు గౌడ్ అన్నారు. శనివారం మల్కాజ్‌గిరి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని బస్తీలు, వార్డుల్లో ముందుకు తీసుకెళ్లి పార్టీ సభ్యత్వాలను పునరుద్ధరిస్తూ కొత్త సభ్యత్వాల కార్యక్రమాన్ని చేపడుతామన్నారు. తెలుగుదేశం హయాంలో చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. రూ.2కే కిలో బియ్యం, పేదవారికి గృహ నిర్మాణాలు, విద్య, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా సీఎంఈవై పథకాన్ని ప్రవేశ పెట్టి, పటేల్ పట్వారి వ్యవస్తను రద్దుచేసి మండలాల వ్యవస్థను ఏర్పాటు చేసి పరిపాలనను ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చింది టీడీపీ అన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి పొదుపు సంఘాలకు రుణాలు అందించిందన్నారు. సబ్సిడీలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్‌లను ఇచ్చిందన్నారు. ఆర్‌టిసిలో మొట్టమొదటి సారిగా మహిళలకు ఉద్యాగాలు ఇచ్చింది టీడీపీ ప్రభుత్వం అన్నారు. యువతకు మెడికల్, ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీలతో పాటు వారి ఉద్యోగ కల్పనకు హైటెక్ సిటీ, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఔటర్‌రింగు రోడ్డు, ఫ్లై ఓవర్లు ఏర్పాటు చేసి హైద్రాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్ నగరంగా ఎంపిక అయ్యేటట్టు చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ఈ నెల 29వ తేదీన తెలంగాణ తెలుగుదేశం ఆవిర్భావ సభను పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను ఏకం చేసి న్యాయ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి నయోజకవర్గ సమన్వయ కర్తలు జిల్లా శంకర్‌గుప్త, చిత్రాల సంతోష్ సాగర్, చింతల నరేష్ ముదిరాజ్, నాయకులు అంజిరెడ్డి, అల్వాల క్రిష్ణ, సాయి, జోసెఫ్, విజయ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



పుట్టుకతో ఎవరూ ప్రయోజకులు కారు

నవతెలంగాణ-జవహర్‌నగర్

పుట్టుకతో ఎవరూ ప్రయోజకులు కాలేరనీ, మనిషిలో దాగివున్న గొప్ప మనస్సుతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందనీ, చెడు లక్ష్యాలను దూరంచేసి మంచి నడవడికతో ముందడుగు వేయాలని రాచకొండ అడిషినల్ సీపీ సత్యనారాయణ అన్నారు. శనివారం జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ సాయిభవాని ఫంక్షన్ హాల్‌లో 'మార్పుకోసం ముందడుగు' అనే కార్యక్రమాన్ని డీసీపీ మధుకరస్వామి, అడిషినల్ డీసీపీ లక్ష్మి, మల్కాజిగిరి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సైదులు ఆధ్వర్యంలో 9పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరస్తులతో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుకుమారస్వామి మాట్లాడుతూ పిల్లలకు బంగారు భవిష్యత్తు కల్పిస్తామన్నారు. 5-10 ఏండ్ల నుంచి నేర ప్రవృత్తికి పాల్పడకుండా ఉంటే షీట్స్ తొలగించేందుకు అధికారులతో మాట్లాడుతామని చెప్పారు. పిల్లల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ గురుకులాల్లో సీట్లు కల్పిస్తామని తెలిపారు. సమాజంలో ఆత్మగౌరవం దక్కేలా జీవనం సాగించాలన్నారు. చాలా మంది ఆర్థిక ఇబ్బందుల కోసం నేరాలు చేసి జైల్లో దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. కష్టాన్నే పెట్టుబడిగా మలుచుకోవాలని అక్కెళ్ళ రాఘవేంద్ర, సీవిల్స్ శిక్షణ నిపుణులు అన్నారు. 9 పోలీస్ స్టేషన్ల పరిధిలోని నేరస్తులతో ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాయింట్ కమిషనర్ సత్యనారాయణ హాజరై ప్రారంభించి మాట్లాడారు. మంచి పనులతో సమాజంలో గొప్ప కీర్తి ప్రతిష్టలు దక్కుతాయన్నారు. నేరస్తులు సన్మార్గంలో నడుస్తేనే జీవితంలో తలెత్తుకుని జీవిస్తారని తెలిపారు. 20 ఏండ్లలో వచ్చే పేరు 60 ఏండ్లలో వచ్చే రోగం ఎప్పటికీ పోదన్నారు. దొంగతనం ముద్ర పడిందంటే చెరిగిపోదనీ, చెడు వ్యసనాలకు గురికావొద్దని సూచించారు. నేర వృత్తిని వీడండి.. సమాజంలో మంచిని సాధించండి అని పిలుపునిచ్చారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రంలో డీసీపీ గిరిధర్, వక్త బండి గణేష్, సీవిల్స్ కొంచింగ్ వక్త అక్కెళ్ళ రాఘవేంద్రనందకుమార్, ప్రెఫెసర్ లక్ష్మీకుమారి, రాజుకుమార్, రాఘునాథరెడ్డి లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్ పర్సన్, రాఘ ఏసీపీ, ఫింగర్ ప్రింట్స్, ఇన్‌స్పెక్టర్లు సైదులు, వీవీరెడ్డి, నవీన్ రెడ్డి, మల్కాగిరి ఎస్వోటీ రాములు, ఎస్సైలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి సీఎంఆర్ పాఠశాలలో బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అడిషనల్ కమిషనర్ జి శంకర్ రాజు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటప్రసాద్, చిరంజీవి విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్టాప్ లైన్, ట్రిబల్ రైడింగ్ అంశాలపై విద్యార్థులకు వివరించారు. మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా రోడ్ల పై ట్రాఫిక్ నియంత్రనలు చేస్తారు అన్న విషయంపై కూడా విషదీకరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ యువత రాంగ్ రూట్ పోవడం వల్ల యాక్సిడెంట్ జరుగుతున్నాయన్నారు. వాహనాలను అతి వేగంతో నడపటం ఎప్పుడూ ప్రమాదకరమన్నారు. విద్యార్థులు రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలన్నారు. ఈ అవగాహనా సదస్సులో పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులతోపాటు స్కూల్ సిబ్బంది, పాఠశాల డైరెక్టర్ ఎస్.కె రెడ్డి ప్రిన్సిపాల్ నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు ప్రతీక



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సైన్స్ ఫెయిర్ విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలకు ప్రతీకగా నిలుస్తుందని నేరేడ్‌మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని జేజే నగర్‌లో గల సెయింట్ జాన్స్ హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఫెయిర్‌లో వారు మాట్లాడారు. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలతో తమ భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి పాఠశాల యజమాన్యం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శివ సుబ్బరాయడు, మహేష్, రాజు, దినేష్, నవీన్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ వికాస్ మంచి ప్రతినిధుల సంబురాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్రం రద్దు చేయడంతో శనివారం కంటోన్మెంట్ వికాస్ మంచి ప్రతినిధులు పికెట్ అంబేడ్కర్ విగ్రహం వద్ద సంబురాలు నిర్వహించారు. రక్షణ శాఖ ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి మళ్లీ రద్దు చేయడంతో మంచి వికాస్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతినిధులు ఏబుల్ సంకి రవీందర్ విలేకరులతో మాట్లాడుతూ గత ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన మరుసటి రోజే కంటోన్మెంట్ అధికారులకు రక్షణశాఖ అధికారులకు లీగల్ నోటీసులు పంపినట్టు తెలిపారు. దేశంలోని 57 కంటోన్మెంట్‌లలో ప్రతి నెలా ప్రతినిధుల ద్వారా కూడా ఆయా సంబంధిత కోట్లలో పిటిషన్లు వేయించామనీ, తద్వారా రక్షణ శాఖ పై తీవ్ర ఒత్తిడి పెరగడంతో తప్పు తెలుసుకుని నోటిఫికేషన్లు వెనక్కి తీసుకుందని అధ్యక్షుడు గడ్డం ఏబుల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ పేర్కొన్నారు. నిజానికి అంతకుముందు నుంచే కంటోన్మెంట్ మంచి కంటోన్మెంట్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని వికాస్ మంచ్ పోరాటం చేస్తూ వచ్చిందనీ, ఈ తరుణంలో రక్షణ శాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. మంచి వికాస్ చేసిన ఆందోళన మేరకు కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియ మొదలుపెట్టి కొనసాగిస్తున్న తరుణంలో రక్షణ శాఖ దొడ్డి దారిన ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తెలిపారు. ఆందోళన తీవ్రత కావడంతో తప్పు తెలుసుకుని రక్షణ శాఖ ఆ నోటిఫికేషన్ను విరమిచ్చుకోవటం మంచిందన్నారు. ఈ కార్యక్రమంలో మంచి వికాస్ నాయకులు, పలువురు ప్రతినిధులు, ప్రభుత్వ వెంకట్రావు, యాదగిరి, శ్రీనివాస్, యానిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో తల్లిదండ్రులకు విద్యార్థుల పాదపూజ





నవతెలంగాణ-బేగంపేట్

స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం ఈస్ట్ మారెడ్‌పల్లిలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల ఫ్యామిలీ గ్లోరీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం కృష్ణ మాట్లాడుతూ మంచి సమాజం ఏర్పడాలంటే మంచి కుటుంబాలు పెరగాలన్నారు. తల్లి దండ్రులే ప్రత్యక్ష దైవాలనీ, మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. విద్యార్థినులు ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పాద పూజ చేసి వారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఇన్‌చార్జి హరికృష్ణ, ప్రిన్సిపాల్ రమ్య, ఎగ్జిక్యూటివ్ డీన్ పుల్లారావు, అకాడమీ కో-ఆర్డినేటర్ రవికుమార్, జోనల్ డీన్ ప్రవీణ్ కుమార్, అకాడమీ డీన్ భిక్షపతి, బ్యాచ్, ఇన్‌చార్జి స్వప్న, ప్రైమరీ ఇన్‌చార్జి ఉమా, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి సీతామాలక్ష్మి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు బీఫార్మసీ కోర్సులో రాణించాలి



నవతెలంగాణ-మేడ్చల్‌కలెక్టరేట్

బీఫార్మసీ కోర్సులో విద్యార్థులు బాగా రాణించి మంచి ఉద్యోగాలు సాధించాలని కేజీఆర్ కళాశాల చైర్మన్ కె.గోవింద్‌రెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలోని కేజీఆర్ కళాశాలలో బీ ఫార్మసీ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగానికి మంచి భవిష్యత్తు ఉందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. ఫార్మసీ ఆవశ్యకత అవకాశాలను విద్యార్థులు సద్విని చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమణ రావు, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, కళాశాల మేనేజ్మెంట్ కోశాధికారి దీపాలి, బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

కల్నల్ వినయ్ భాను రెడ్డి పార్థివ దేహానికి నివాళి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అరుణాచల్ ప్రదేశ్ లో దురదృష్టవశాత్తు సైనిక హెలికాప్టర్ క్రాష్ అయిన ఘటనలో మల్కాజ్ గిరి నివాసి ఉప్పల వినయ్ భాను రెడ్డి వీర మరణం పొందారు. కల్నల్ వినయ్ భాను రెడ్డి పార్థిక దేహం మల్కాజిగిరి లోని దుర్గా నగర్ లో తన ఇంటి నుండి స్వగ్రామం యాదాద్రి జిల్లా బొమ్మల రామరం తరలిస్తున్న క్రమంలో వీర మరణం పొందిన జవాన్ కి కీసర చౌరస్తాలో ప్రజలు ఘన నివాళులర్పించారు.

వెస్లీ మహిళా డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

వెస్లీ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టులను ముఖ్య అతిథి, అధికారులు, ప్రజా ప్రతి నిధులు పరిశీలించారు. ముఖ్య అతిథి తాళ్లూరి రవికుమార్ మాట్లాడుతూ ఆలోచనకు పదును పెడితే అద్భుతాలు జరుగుతాయన్నారు. సృజనాత్మకతను వెలికితీయాలని తెలిపారు. నూతన ఆవిష్కరణలను సృష్టించిన తీసుకుని మారుతున్న వారిని స్ఫూర్తిగా సమాజానికి అనుగుణంగా ఆవిష్కరణ రూపొందించాలని సూచించారు. ఆనంతరం విద్యార్థులు సైన్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్తేర్ స్పర్జన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు నియమించాలని వినతి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు నియమించాలని కోరుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ సీమ శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల సురేందర్‌రెడ్డి ఎంపీ రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు నియమించడంతో పాటు వారిని గుర్తించి తగు పెన్షన్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యమకారులను అన్ని విధాలు ఆదుకోవాలనీ, సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

భాస్కర్ రెడ్డి మృత దేహానికి నివాళి



నవతెలంగాణ-కాప్రా

హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఆర్మీ ఉద్యోగి వినయ్ భాస్కర్ రెడ్డి మృత దేహానికి నివాళ్లు అర్పించిన ఏఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజ్జురి పావని రెడ్డి.

రాజకీయ ప్రయోజనాల కోసం రాద్ధాంతం

భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజకీయ ప్రయోజనాల కోసం టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై రాద్ధాంతం శోచనీయమని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి పుల్లూరి వెంకట రాజేశ్వరరావు అన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు రాద్ధాంతం చేసి నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకోవద్దని విజ్ఞప్తి చేశారు. శనివారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని కోరారు. లీకేజీలో వ్యక్తులు తప్పులు చేస్తే వ్యవస్థను తప్పు పట్టడం సరికాదన్నారు. ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేస్తూ నిరుద్యోగులను ఉసిగొలిపి రాజకీయంగా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. టీఎస్పీఎస్సీని ప్రభుత్వం ప్రక్షాళన చేయాలన్నారు. అనంతరం సీబీఐ మాజీ డైరెక్టర్, మాజీ మంత్రి కె.విజయరామారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

సీడీపీఓ పరీక్షను రద్దు చేయాలని అభ్యర్థుల ఆందోళన

నవతెలంగాణ-ఓయూ



సీడీపీఓ ఎగ్జామ్‌ను వెంటనే రద్దు చేయాలనీ, లీకేజీ కారకులను వెంటనే శిక్షించాలనీ, 46 వేల మంది మహిళా అభ్యర్థులకు న్యాయం చేయాలని ఓయూ టీఎస్‌యూ అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీకాంత్ యాదవ్ కోరారు. శనివారం ఓయూ లా కళాశాల ఎదుట లీకేజీ కారకులను వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి శిక్షించాలనీ, ఎగ్జామ్‌ను రద్దు చేసి మళ్లీ పారదర్శకంగా ఎగ్జామ్‌ను నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు హెచ్చరించారు. టీఎస్‌పీఎస్సీ కార్యాలయంను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంజుల, అనిత, విజయలక్ష్మి, అరుణాదేవి పాల్గొన్నారు.

పాఠశాలలకు విద్యుత్ సరఫరా నిలిపేయకుండా ఆదేశిస్తాం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విద్యుత్ బకాయిలు చెల్లించలేదనే కారణంతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. శనివారం నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ పాఠశాలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్, పాఠశాల విద్యాశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఆయా పాఠశాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి ప్రకటించడంతో వేదిక ముందున్న ప్రధానోపాధ్యాయులు కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయంపై విద్యాశాఖ సెక్రెటరీ వాకాటి కరుణ, కమిషనర్ దేవసేనలు విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థులు వారి ఇండ్ల వద్ద ఉన్నంత వరకు వారి తల్లిదండ్రులు తమ పిల్లల బాగోగులు చూసుకుంటారనీ, పాఠశాలలకు వచ్చిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్ళే వరకు విద్యార్థులను ఉపాధ్యాయులు తమ పిల్లలుగా భావించి వారి యోగాక్షేమాలపై శ్రద్ధ వహించినప్పుడే ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు విద్యను నేర్పించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించినప్పుడే నేటి విద్యార్థులు భావి భారత పౌరులుగా రూపొందుతారని వివరించారు.



గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు ఏ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదనీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రూపొందించే బృహత్తరమైన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే నగరంలోని అన్ని పాఠశాలల్లో మన బస్తీ మన బడి కార్యక్రమం అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఇంజినీరింగ్‌శాఖ అధికారులు తమ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయా పాఠశాలల స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలతో తరచుగా సంప్రదింపులు జరుపుతూ ఆ పాఠశాలకు మంజూరైన పనుల నాణ్యత, అమలు జరుగుతున్న తీరును పర్యవేక్షించాలని సూచించారు. ఆయా పనుల పురోగతిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే స్థానిక డిప్యూటీ డీఈఓ, డీఈఓ, స్థానిక ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్ళాలనీ, తద్వారా నిర్ణయించిన గడువు లోపల పనులు పూర్తయ్యే అవకాశం ఉంటుందని సూచించారు. వచ్చే నెల 24వ తేదీ నుంచి పాఠశాలలకు సెలవులు ఉన్నందున ఉపాధ్యాయులు సెలవుల సమయంలో ఈ పనుల పర్యవేక్షణను మరింత వేగవంతం చేసి మే 15వ తేదీ లోగా పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించినట్టు తెలితే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు, వసతులు లేని కారణంగానే అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను రూ.వేల ఫీజులు చెల్లిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి విమర్శలకు తావులేకుండా మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులు, భవనాలకు పెయింటింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, ఫర్నీచర్ కొనుగోలు, గ్రీన్ చాక్ బోర్డ్ ఏర్పాటు, టాయిలెట్స్ నిర్మాణం, ప్రహరీగోడ నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్టు వివరించారు. మన బస్తీ మన బడి కార్యక్రమం తర్వాత ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని తెలిపారు. మన బస్తీ మన బడి కార్యక్రమంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటికే అభివృద్ధి పనులు పూర్తిచేసిన రాజ్ భవన్, ఆలియా తదితర పాఠశాలల్లో సీట్ల కోసం పోటీతత్వం నెలకొన్నదనీ, మిగిలిన పాఠశాలల్లో అదే పరిస్థితులు తీసుకురావాలనేది ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

బీసీలకు బడ్జెట్‌లో రూ.2లక్షల కోట్లు కేటాయించాలి

ఏప్రిల్ 3, 4న చలో ఢిల్లీ
పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం బీసీలకు బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు కేటాయించాలనీ, ఏప్రిల్ 3, 4 తేదీన ఢిల్లీ పార్లమెంట్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విద్యానగర్ బీసీ భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ అధ్యక్షతన ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం టికెట్లు కేటాయించాలన్నారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారన్నారు. రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా 75 ఏండ్లు అన్యాయం చేశారని తెలిపారు. ఇక బీసీలకు అన్యాయం చేస్తే పార్టీల భరతం పడతామని హెచ్చరించారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు 25 శాతం నుంచి 50శాతానికి పెంచాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లపై క్రిమిలేయర్లు తొలగించాలన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని హైకోర్టు సుప్రీంకోర్టు జడ్జిల్లా నియామకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నీల వెంకటేష్, జీలపల్లి అంజి, వేముల రామకృష్ణ, నరసింహ గౌడ్, మల్లు వెంకటేశ్వర్లు, రావుల రాజు, మూడేపల్లి కృష్ణామాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారులు

నవతెలంగాణ-అడిక్‌మెట్



టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయత కోల్పోయిందనీ, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భూపేసాగర్ అన్నారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ టి.రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల రమేష్ పటేల్ ఆధ్వర్యంలో విద్యానగర్ బీసీ భవన్‌లో జరిగిన సమావేశానికి భూపేసాగర్ టి.రాజ్ కుమార్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసిన పుటి నుంచి నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో టీఎస్పీఎస్సీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రశ్నాపత్రాలు లీకేజీ అవడం నిరుద్యోగులను విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలవరపెడుతున్నాయన్నారు. ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు నిరాశే ఎదురైందన్నారు. డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్ చదవి ఉద్యోగాల కోసం ఏండ్ల కొద్ది ఇంటికి దూరంగా ఉంటూ రూ.వేలు వెచ్చించి కోచింగ్ సెంటర్ లోఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న సందర్భంలో ఇలాంటి ఘటనలు ముందు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ప్రశ్న పత్రాల లీకేజీ అధికారులను కఠినంగా శిక్షించాలనీ, లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనా కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.

కేంద్రం తెచ్చిన రాజ్యాంగ రక్షణ లేని కోడ్‌లను రద్దు చేయాలి



జనరల్ బాడీ సమావేశంలో ఆల్ హమాలీ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన రాజ్యాంగ రక్షణ లేని 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఆల్ హమాలీ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు అన్నారు. రక్షణ లేని రాజ్యాంగ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి హమాలీ కార్మికులు వందలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూ గోషామహల్ హమాలీ యూనియన్ నాయకులు మహారాజ్ గుంజిలో పార్టీ కార్యాలయంలో హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. హమాలీలకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 21న హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు హమాలీ కార్మికులు వందలాదిగా తరలి రావాలని కోరారు. కేంద్రంలో బీజేపీ విధానాల వల్ల, పెట్రోల్ డీజిల్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్ని కార్యోన్ముఖులను చేయడానికి సీఐటీయూ, ఐద్వా, అవాజ్, డీవైఎఫ్ఐ, టీజీఎస్ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఓల్డ్ సిటీలో ఈ నెల 23 నుండి 27 వరకు జరిగే జీపు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేదికపై సీఐటీయూ హైదరబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ కుమార్, జిల్లా స్థానిక నాయకులు పి.చెన్నయ్య కే.జంగయ్య, పి.నాగేశ్వర్, ఎస్.కిషన్, పి.కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీపై సీబీఐ దర్యాప్తు జరిపించాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీపై వెంటనే సీబీఐ దర్యాప్తు చేపట్టాలని దళిత బహుజన పార్టీ (డిబిపి) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీకి బాధ్యులైన వారిపై రాష్ట్ర గవర్నర్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యులు, కార్యదర్శులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం వెనుక బీఆర్ఎస్ మంత్రుల హస్తం ఉందని ఆరోపించారు. రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకోవడానికి దోపిడీ కులాల అభ్యర్థులు ఒక్కొక్కరి నుంచి రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు లంచాలు తీసుకుని, పరీక్ష ప్రశ్న పత్రాలను టీఎస్పీఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో లీక్ చేశారని ఆరోపించారు. 8 ఏండ్లుగా ఈ అక్రమాల దందా కొనసాగుతుందన్నారు. తెలంగాణ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న టీఎస్పీఎస్సీని, మొత్తం పాలకవర్గ కమిటీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రశ్నపత్రాల లీకేజీ అవినీతి, అక్రమాలపై సీబీఐచే విచారణకు కేసీఆర్ సర్కార్ సిఫార్సు చేయాలనీ, గ్రూప్-1 పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ అంటూ కబుర్లు చెప్పి ఉన్నత చదువులు అధ్యయనం చేసిన నిరుద్యోగుల నోట్లో కేసీఆర్ సర్కార్ మన్ను పోసిందన్నారు. బాధ్యులైన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలనీ, లేని పక్షంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

సరైన పాలన లేకపోవడం వల్లనే పేపర్ లీకేజీ

ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహమూద్ అలీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో సక్రమమైన పాలన లేకపోవడం వల్లనే టీఎస్పిఎస్సి పేపర్ లీకేజీ జరిగిందనీ, దీనికి సీఎం కేసీఆర్ పూర్తి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఆమ్ ఆద్మీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహమూద్ అలీ డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్ నగర్, లిబర్టీలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి జావీద్ షరీఫ్‌తో కలసి మాట్లాడారు. టీఎస్పిఎస్సిని పునర్ వ్యవస్థీకరణ చేసి పాలనలో మార్పులు తీసుకురావాలన్నారు. సమాజానికి వెన్నెముక అయిన యువతను నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతోందన్నారు. రాష్ట్రంలో కాళేశ్వరం వాటర్ మాఫియా, డ్రగ్స్ మాఫియా, హాస్పిటల్ మాఫియా ద్వారా ప్రజలకు ఏమీ చెప్పాలని చూస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ ద్వారానే నిజాయితీ పాలన సాధ్యం అని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీ బాధ్యులను తొలగించడం పరిష్కారం కాదనీ, అవినీతి అంతం కావడమే దీనికి పరిష్కారం అన్నారు. నిరుద్యోగుల భావోద్వేగానికి సంబంధించిన పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అధికారుల సపోర్టు లేకుండా సాధారణ వ్యక్తి 15 పేపర్లు పెన్ డ్రైవ్‌లో తీసుకోలేడన్నారు. యువతకు నైపుణ్యాలు ఇచ్చి ఉంటే నిరుద్యోగ సమస్య వచ్చేది కాదన్నారు. నిరుద్యోగులను ఊరించి, ఊరించి ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అధికార పార్టీ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తుందన్నారు.

24న విద్యుత్ ఉద్యోగుల చలో విద్యుత్ సౌధ



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24వ తేదీన తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌధ నిర్వహించనున్నట్టు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాయిబాబా, వైస్ చైర్మన్ శ్రీధర్, కన్వీనర్ రత్నాకర్‌రావు ప్రకటించారు. శనివారం ఆర్టీసీ కల్యాణ మండపంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు చలో విద్యుత్ సౌధ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధరల పెరుగుదలకు అనుగుణంగా 30 శాతం పీఆర్సీని ప్రకటించాలనీ, 1999-2004 వరకు నియమితులైన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ, ఆర్టిజన్‌ను వేతన సవరణ చేయాలనీ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ ప్రకటించాలనీ, విద్యుత్ కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24వ తేదీ లోపు తమ సమస్యలను పరిష్కరిస్తున్నట్టు యాజమాన్యం ప్రకటించకపోతే చలో విద్యుత్ సౌధను విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో-కన్వీనర్ బి.సి.రెడ్డి, కోశాధికారి కరుణాకర్‌రెడ్డి, కో-కన్వీనర్ అనిల్, సహాయ కార్యదర్శి వెంకన్నగౌడ్లతో పాటు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర మహిళా సభ ఎడ్యుకేషన్ కళాశాలాలో 24, 25 జాతీయ కాన్ఫిరెన్స్

నవతెలంగాణ-ఓయూ

కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళా సభలో నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ క్వాలిటీ కంసన్ ఇన్ టీచర్ ఎడ్యుకేషన్ ఆన్ ఈ నెల 24 , 25 తేదీల్లో నిర్వహించనున్నట్టు కళాశాల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం ఉచితం అనీ, ఈ సమావేశంలో పేపర్ ప్రజెంట్ చేసిన వారికి బహుమతి కలదని తెలిపారు. ఈ సమావేశంలో టీచర్ ఎడ్యుకేషన్ కళాశాల లెక్చరర్స్, వివిధ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆహ్వానితులు డెలిగేట్స్‌కు ట్రావెల్ అలవేన్స్, డైలీ ఎలవేన్స్ ఇవ్వనున్నట్టు చెప్పారు. సమావేశంలో దేశం అన్ని రాష్ట్రల నుంచి అనేకమంది మేధావులు ప్రసంగిస్తారనీ, ఇది అద్భుతమైన సువర్ణ అవకాశం అని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ర్యాలీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో టీఎస్పీఎస్సీలో ప్రశ్నపత్రాల లీకేజీ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఓయూ మెయిన్ లైబ్రరీ నుంచి లా కాలేజ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును ప్రక్షాళన చేసి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పారదర్శకంగా చేయాలన్నారు. ప్రశ్న పత్రం లీకేజీలో నిందితులను కఠినంగా శిక్షించాలనీ, దీని వెనుక ప్రభుత్వ పెద్దల ప్రమేయం ఉందన్నారు. వెంటనే గవర్నర్ జోక్యం చేసుకుని నిరుద్యోగుల, విద్యార్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రశ్న పత్రం లీకుల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ, అవకతవకలకు పాల్పడి అభ్యర్థుల మనోవేదనకు కారణమైన పేపర్ లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలనీ, నోటిఫికేషన్స్ రద్దు ద్వారా నష్టపోయిన ప్రతి నిరుద్యోగ అభ్యర్థికి రూ.లక్ష ప్రభుత్వం ఇవ్వాలనీ, సీఎం కేసీఆర్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్న పత్రం లీకులపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలనీ, ప్రస్తుత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బోర్డును ప్రక్షాళన చేసి పారదర్శకంగా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య, పీడీఎస్‌యూ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్, ఓయూ పీడీఎస్‌యూ కార్యదర్శి స్వాతి, పీడీఎస్‌యూ విజంబున ఓయూ కన్వీనర్ అఖిల్, విద్యార్థి నాయకులు రామాటేంకి శ్రీను, బాలరాజు, శ్రీను, వినయ్, శభాష్, కృష్ణ, సందీప్, దిలీప్, రాకేష్, మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సిల్వర్ జూబ్లీ వేడుకలకు పూజా శారీస్ అండ్ డిజైన్ స్టూడియో సిద్ధం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



అబిడ్స్‌లోని ఫ్యాషన్ ప్రియులు అబిడ్స్‌లోని పూజా చీరలు అండ్ డిజైన్ స్టూడియో ప్రత్యేక తగ్గింపును చూడబోతున్నారు. వారు దేశవ్యాప్తంగా ఉన్న తమ కస్టమర్‌లు, ఫ్యాషన్ ప్రియులకు కృతజ్ఞతలు తెలుపుతూ డిస్కౌంట్ సేల్-ఫెస్ట్‌ను జరుపుకుంటున్నారు. 25 ఏండ్లుగా వారు వినియోగదారులను ఆకట్టుకునే ఆఫర్లను నిర్వహిస్తున్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ అగర్వాల్, ఆంచల్ జవార్, నిధి అగర్వాల్, క్రిష్ మిట్టల్, జైన్ 25వ వార్షికోత్సవ ప్రత్యేక డిస్కౌంట్ సేల్ బ్రోచర్ హైదరాబాద్‌లోని బిజినెస్ టవర్స్ ప్రాంతంలో ప్రారంభించారు. లక్కీ కూపన్ కాంటెస్ట్‌తో కూడిన ఈ ప్రత్యేక 25వ వార్షికోత్సవ వేడుకల విక్రయాలు ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు అన్ని రకాలపై కండ్లు చెదిరే రాయితీలతో మొదటి రోజు గరిష్టంగా 75శాతం తగ్గింపుతో రోజులవారీగా గరిష్టంగా 35శాతం తగ్గింపుతో కొనసాగుతాయని ఆయన తెలిపారు. రెండు వన్-డే యానివర్సరీ స్పెషల్ సేల్ రేపు ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమవుతుంది. లక్కీ కూపన్ పోటీలో, కస్టమర్ దుబాయ్ లేదా గోవా మీదుగా ప్రయాణించే అవకాశాన్ని పొందవచ్చు. హైదరాబాద్‌లోని ఫలక్‌నుమా ప్యాలెస్‌లో భోజనం చేసే అవకాశాన్ని కూడా పొందవచ్చు. రెండున్నర దశాబ్దాలుగా తమ స్టోర్‌లో తమను ఆశీర్వదిస్తున్న కస్టమర్‌లు, వినియోగదారులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పూజ చీరలు, డిజైన్ స్టోర్ భారత రాష్ట్రపతి కుటుంబం, బ్యూరోక్రాట్లు, నిర్మలా బిర్లా, బోలీ అండ్ టాలీవుడ్ ప్రముఖులు, మోడల్స్, మిస్ ఇండియా టైటిల్ విజేతలు, అందాల పోటీలు, మరెన్నో గొప్ప ఖాతాదారులకు అందించడం ద్వారా ఎంతో నమ్మకాన్ని కలిగి ఉన్నామని తెలిపారు. వివిధ రకాల చీరలు, సూట్‌లు, ఇండో వెస్ట్రన్‌లు, ఎథ్నిక్ వేర్, కస్టమర్ల స్టైల్, ఆలోచనలను తాకే అనేక రకాల వస్త్రాల సేకరణతో వార్షికోత్సవ సేల్ 19వ తేదీ తెల్లవారుజామున ప్రారంభమవుతుందని అగర్వాల్ తెలిపారు.

కమ్యూనిటీలో మహిళలను చైతన్య పరచాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఆశ్రిత రెయిన్ బో హోంలో కమ్యూనిటీ బేస్డ్ ప్రోగ్రామ్ ఆధ్వర్యంలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామట్టిపుర ఎస్ఐ లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి మహిళలకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. స్టేట్ రైన్ బో కమ్యూనిటీ కేర్ కో-ఆర్డినేటర్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అరికట్టాలనీ, చదువు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని తల్లితండ్రులకు సూచించారు. ఆశ్రిత కమ్యూనిటీ కేర్ కో-ఆర్డినేటర్ వి.పర్వతాలు మాట్లాడుతూ విద్యార్థులకు ఆదరణ కరువై, ఆపదలో ఉన్న పిల్లల్ని ఆదుకోవాటనికి 1098ని సంప్రదించాలని కోరారు. ఆపదలో ఉన్న మహిళలు 181 నంబర్‌ని సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళల కు 14 రకాల వస్తువులు కలిగిన న్యుట్రీషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రిత హోమ్ కో-ఆర్డినేటర్ పర్వతాలు, కామటి పురా ఎఎస్ఐ ధర్మేందర్, సిబ్బంది ఆశ్రిత టీమ్ సభ్యులు అనిత, నాగమణి, సుజాత, సరసమ్మా, పాల్గొన్నారు.

చదువుతో ఉజ్వల భవిష్యత్ : ప్రధానోపాధ్యాయులు



నవతెలంగాణ-హైదరాబాద్

చదువుతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పురానాపూల్, ఎస్వీనగర్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సి.హరిశంకర్ అన్నారు. శనివారం 2022-23 విద్యాసంవత్సర ముగింపు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల జీవితాలు బాగు పడాలంటే భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలుగు పండితులు డాక్టర్.ఎస్.విజయ భాస్కర్, శివశంకర్, అశోక్‌బాబు, సుచరిత, కౌసర్ ఫాతిమా, బబిత, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పర్వతాలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల 100 శాతం ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయలకు సహాయ సహకారాలు అందిస్తామని తల్లిదండ్రులు తెలిపారు.



రూ.17 లక్షల హవాలా డబ్బు సీజ్

నవతెలంగాణ-అంబర్‌పేట

కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.17 లక్షల హవాలా నగదును కాచిగూడ పోలీసులు సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ రైల్వే స్టేషన్ రోడ్డులో వాహనాలు తనిఖీలు చేసిన కాచిగూడ పోలీసులు బడిచౌడి ప్రాంతానికి చెందిన హరి నారాయణ కొట్టారి రూ.17 లక్షల నగదు కాటేదాన్ ప్రాంతానికి చెందిన షోహెల్ అనే వ్యక్తుల మధ్య చేతులు మారుతుండగా గుర్తించిన పోలీసులు నగదును సీజ్ చేసి ఐటీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

సిటీ కళాశాలలో గ్రూప్-4 ఉచిత శిక్షణకు దరఖాస్తు

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రభుత్వ సిటీ కళాశాలలో గ్రూప్ 4 ఉచిత శిక్షణ అందించనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ అలోక్ కుమార్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీలలో ప్రథమ శ్రేణి సాధించి తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల లోపు ఉన్న అభ్యర్థులు, ఓయూ కాంపస్‌లోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఈ నెల 31వ తేదీలోపు తమ దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 040 27077929, 24071178 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కండ్లకు గంతలు కట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన



నవతెలంగాణ-ఓయూ

టీఎస్ టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం కండ్లకు గంతలు కట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ చైర్మన్ భట్టు శ్రీహరి నాయక్ మాట్లాడుతూ టీఎస్ పీఎస్సీ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలన్నారు. లీకైన పేపర్లకు తిరిగి ఎగ్జామ్ కండక్ట్ చేయాలనీ, దీనికి ప్రభుత్వం బాధ్యత వహిస్తూ కేటీఆర్ రాజీనామా చేయాలన్నారు. పేపర్ లీకేజీ వల్ల ఉద్యోగ అభ్యర్థులకు తీవ్ర నష్టపోవడం జరిగిందన్నారు. నష్టపోయిన అభ్యర్థులందరికీ నష్టపరిహారంగా రూ.2 లక్షలు ప్రభుత్వం చెల్లించాలన్నారు. కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ పేపర్ లీకేజీ అంశం చాలా తేలికైనదని తీసివేస్తూ నష్టపోయిన అభ్యర్థులకు తిరిగి ఎగ్జామ్ పెడదామని ఆన్‌లైన్‌లో మెటీరియల్ పెడదామని చెప్పడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఎలాంటి దరఖాస్తు రుసుం లేకుండా అప్లై చేసుకోమనడం సరికాదన్నారు. పేపర్ లీకేజీ అయి సుమారు 8 రోజులు గడుస్తున్నా నోరు మీద పని రాష్ట్ర ప్రభుత్వం నేడు కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడటం ఆయనకు సంబంధించిన విషయమే అని ఓయూ జేఏసీ ప్రశ్నిస్తుందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ స్పందించి ప్రెస్ మీట్ పెట్టి నిరుద్యోగులకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ఉందిన్నారు. వన్ టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకున్న 30 లక్షల మంది నిరుద్యోగులకు తక్షణమే రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నవీన్ యాదవ్, శివరాత్రి ప్రశాంత్, గడ్డం శ్రీను, సూర్యం, శ్రీనివాస్ రెడ్డి , కడారి సురేష్, బండి నరేష్, నాగరాజు గౌడ్, తాడెం రాజేష్, భేమ్రావు నాయక్, స్వామి, లచ్చిరెడ్డి, జంగం విజయ్, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

గోసాయిగూడ గ్రామంలో రేషన్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ- మేడ్చల్

రేషన్ షాప్ సౌకర్యాన్ని గోసాయిగూడ గ్రామస్తులు సద్వినియోగపర్చుకోవాలని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు రేగు శంకర్ సూచించారు. శనివారం మండల పరిధిలోని పూడూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన గోసాయిగూడలో రేషన్ షాప్‌ను డీలర్ నక్క వరలక్ష్మితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామంలో రేషన్ షాప్‌ను ప్రారంభించినప్పటికి వాహనానికి సంబంధించి రూట్ క్లియరెన్స్ లేనందున బియ్యం పంపిణీ చేయలేదని అన్నారు. వాహనానికి సంబంధించి రూట్ క్లియరెన్స్ అనుమతులు లభించినందుకు బియ్యం పంపిణీ మొదలుపెట్టినట్లు తెలిపారు.

థైరో కేర్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన శంభీపూర్ క్రిష్ణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన థైరో కేర్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా థైరో కేర్ డయాగ్నస్టిక్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, నాయకులు ఎంబరి ఆంజనేయులు, శామీర్ పేట హనుమంత్ రావు, మాజీ వార్డు సభ్యులు విజయ్, బాల క్రిష్ణ, నిర్వాహకులు సాయి చరణ్, నితిన్ పాల్గొన్నారు.

సర్కారు స్కూళ్లు.. సమస్యల గూళ్లు

- తరగతి గదుల్లో పెచ్చులూడుతున్న వైనం
- భయం గుప్పిట్లో విద్యార్థుల చదువులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



నవతెలంగాణ- బాలానగర్

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే విద్యాలయాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. కాలం చెల్లిన భవనాల్లో విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. శిథిల భవనాల్లో చదువులెలా పదిలమౌతాయనే ప్రశ్నలు విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో భయాన్ని రేకెత్తిస్తున్నాయి.

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని చరబండ రాజునగర్‌లో మండలపరిషత్ పాఠశాల శిథిలావస్థలో దర్శనమిస్తోంది. భవనం నిర్మించి దశాబ్దాలు దాటింది. దీంతో భవనం పెచ్చులూడుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. తమ పిల్లలను పాఠశాలలకు పంపాలా వద్దా? అని తల్లిదండ్రులు సందిగ్ధంలో పడ్డారు. ప్రధానంగా వర్షాకాలంలో ప్రమాదాలు వాటిల్లే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయమై స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకపో వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లకు తలుపులు లేవు. సరైన తాగునీటి సౌకర్యం లేదు. మన ఊరు - మన బడి కార్యక్ర మం ద్వారా లక్షలు వెచ్చించి ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్న ప్రజానేతల మాటలను వెక్కిరించే విధంగా పాఠశాల శిథిలావస్థలో ఉంది.

పాఠశాల భవనం స్లాబు పైకప్పు పెచ్చులూడి పడుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమపై ఎక్కడ పడతాయోనని భయాందోళన చెందుతున్నారు. కొద్దిపాటి వర్షం వచ్చినా పెచ్చులూడుతున్నాయి. 60మంది విద్యార్థులతో నడుస్తున్న మండల పరిషత్ పాఠశాలకు మన ఊరు - మన బడి పథకం ద్వారా రూ.60లక్షలు ప్రతిపాదన ఉండగా నేటికీ నిధులు మం జూరు కాకపోవడం శోచనీయం. పాఠశాల శిథిలావస్థలో దర్శనమిస్తున్నప్పటికీ పాఠశాల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయ కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిల భవనాన్ని తొలగిం చడ మా, మరమ్మతులతో సరిపెట్టడమా అని అధికారులు తర్జన భర్జనలు పడుతూ తాత్సారం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నూతన భవనాన్ని నిర్మించాలి



ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు చేరాయి. తద్వారా విద్యార్థులు బోధనలు వినే సందర్భంలో విద్యార్థులపై పెచ్చులు ఊడి పడుతున్నాయి. చిన్న వర్షం వచ్చినా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల అన్నింటికీ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నూతన భవనాలను వెంటనే ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల పాఠశాలలు కమ్యూనిటీ హాల్‌లో, ఇతర అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందడంలేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలి. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల కోసం ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తాం.

- జి. కార్తీక్
ఎస్ఎఫ్ఐ కూకట్‌పల్లి జోన్ ఉపాధ్యక్షుడు

నిధులు మంజూరు చేయండి



శిథిలావస్థలో ఉన్న పాఠశాల నూతన భవనం నిర్మాణం కోసం గతంలో పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లినా జీహెచ్ఎంసీ పరిధిలో లేనందున కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్నందున సర్వే చేసిన అధికారులు నిధులు మాత్రం కేటాయించలేదు. పెచ్చులూడుతున్న భవనం ఎప్పుడు కూలుతుందో తెలియదు. విద్యార్థుల పరిస్థితి ప్రమాదకరంగా తయారైంది. తప్పని పరిస్థితుల్లో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. వర్షాకాలంలో విద్యార్థులకు ఏ ప్రమాదం జరగకముందే సంబంధింత అధికారులు స్పందించి తక్షణమే నిధులు కేటాయించి చెరబండరాజు నగర్‌లోని శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలి.

-మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి
కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు

మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో ముదిరాజ్ సంఘం కొరకు రూ.30.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేద ప్రజల శుభకార్యాలకు ఉపయోగపడేలా చేపడుతున్న కమిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేయడం పట్ల సంతోషంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, , సీనియర్ నాయకులు బుచ్చి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆకుల యాదయ్య, స్వామి ముదిరాజ్, పెంటయ్య ముదిరాజ్, గుమ్మడి మధుసుధన్ రాజు ముదిరాజ్, సంఘం ప్రెసిడెంట్ శంభిపూర్ బాగయ్య ముదిరాజ్, మత్స్య సహకర సంఘం ప్రెసిడెంట్ మన్నె బాల్ రాజ్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం ట్రెజరర్ మన్నె శేఖర్ ముదిరాజ్, రాయిలపురం కృష్ణ ముదిరాజ్, చింత మల్లేష్ ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ని సస్పెండ్ చేయాలి

మల్ రెడ్డి రాంరెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

టీఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్దన్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి డిమాండ్ చేశారు. టీఎస్‌పి ఎస్‌సిలో పేపర్ లీక్ కావడం దారుణం అన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కెసిఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు . లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపడ్డారు. కేసీఆర్ కూతురు లిక్కర్ స్కాంలో విచారణకు వెళ్తే ప్రెస్ మీట్‌లు పెట్టిన మంత్రులు పేపర్ లీకేజీలపై ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం లో ఒక యువకుడు ఆత్మహత్య చేసుకుంటే కేటీఆర్ ఆ విషయంపై ఎందుకు మాట్లాడడంలేదో తెలపాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలపై సీబీఐ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్, లింగాల కిషోర్‌గౌడ్, కుట్ల నర్సింహా యాదవ్, మంజులత, బండ సురేందర్, జైపాల్, భాను, గోపి, నారాయణ, అరుణ్,మతంగియాదగిరి,తోకాపాటి కిరణ్ పాల్గొన్నారు.

రసరంజని త్రిదశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు నాటకరంగ వికాసానికి, వైభవానికి దోహదపడాలని, తెలుగు ప్రేక్షకుడిని టిక్కెట్ కొని ప్రదర్శన చూసే విధంగా అలవాటు చేయాలనే లక్ష్యంతో 1993 మార్చి నెలలో రసరంజని సంస్థను నాటక ప్రియులు, రంగస్థల ప్రముఖుల ఆరభించారు. మూడు దశాబ్దాలు నిరాటంకంగా ప్రేక్షకులు ఆదరణతో రస రంజని సంస్థ ముందుకుసాగుతోంది. త్రి దశాబ్ది ఉత్సవాల వివరాలను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కే.వీ.రమణ మసబ్ ట్యాంక్ వద్దనున్న ఆయన కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో తెలిపారు. ఈ నెల 26, 27, 28 తేదీలలో రవీంద్రభారతి ప్రధాన వేదిక పై మూడు రోజులు బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో రసరంజని వారిచే సిరి మింగిన వెలగ పండు, మిత్ర క్రియేషన్ వారిచే ది ఇంపోస్టర్స్, కర్టెన్ కాల్ థియేటర్స్ వారిచే పెట్రోమాక్స్ పంచాయితీ నాటకాలు వరుసగా ప్రదర్శితమవుతాయని తెలిపారు. ప్రారంభ సభకు పూర్వ డి. జీ. పీ. హెచ్.జె. దొర పాల్గొనగా కళా పోషకుడు సారి పల్లి కొండలరావు అధ్యక్షత వహిస్తారు. 27 న ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రంగస్థల ప్రముఖులు డాక్టర్ బి.ఎమ్.రెడ్డి ని, మేకప్ కళాకారుడు మల్లాది గోపాల కృష్ణను, నటుడు జెన్నీని పదివేల నగదుతో సత్కరిస్తామని ఆయన తెలిపారు. అలాగే యువ రంగస్థల పురస్కారం కు శివ రామి రెడ్డి ని ఎంపిక చేశామని, ఆయనకు ఇరవై ఐదు వేల నగదును బ హు క రి స్తా మ ని వివరించారు రస రంజని స్థాపనకు కృషి చేసిన గరిమెళ్ళ రామ మూర్తి, ఆచార్య నాగభూషణ శర్మ, శంకరాభరణం సోమయాజులు, మిక్కిలి ఫ్రాన్సిస్,చాట్ల శ్రీరాములు లను స్మరించుకుని దొర సహకారం నాటి నుంచి వుందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో దుగ్గిరాల సోమేశ్వర రావు, మోహన్ సేనాపతి, నటరాజ్, నారాయణ స్వామి, అరుణ్,కామేశ్వర శర్మ ,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు మొత్తం కబ్జాలు అయ్యేవరకు రెవెన్యూ అధికారులు కదలరా

సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కబ్జా అవుతున్న పరికి చెరువును శనివారం సీపీఐ బృందం 348/1, 148/1 %ఊ% 171/1 లలో పరిశీలించడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలంలో ఎన్నో ఎకరాలలో ఉన్న పరికి చెరువు మొత్తం అన్యాక్రాంతం అవుతున్న రెవెన్యూ అధికారులు ఓవర్ లాప్పింగ్ పేరుతో పట్టించుకోకుండా ఉండడం వల్ల ఉన్న చెరువు మొత్తం కబ్జాల పాలవుతుందని కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికి కబ్జాదారులు ఏదేచ్ఛగా అమ్ముకుంటున్నారని వెంటనే కబ్జాలను అరికట్టి చెరువులను కాపాడాలని లేనిపక్షంలో కోర్టుకు వెళ్లి ముందుగా రెవిన్యూ అధికారులపై కేసు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్, సదానంద్, సహదేవ్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, శాఖ కార్యదర్శిలు సాయిలు, ఇమామ్, చంద్రయ్యలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో పేదలకు అండగా కేసీఆర్

ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో 144 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని. శాంతిభద్రతల విషయంలో కానీ మంత్రి కేటీఆర్ చొరవతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ మహానగరంలో పెట్టుబడులు పెట్టే విషయంలో కానీ తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఈ విధంగా లక్ష నూట16 రూపాయలు అందించి వారి కుటుంబానికి ఎంతో అండగా నిలుస్తున్నారు అనడంలో సందేహం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్‌గౌడ్, మహేశ్వరి, శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ 130 డివిజన్ పరిధిలో జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని మూసివేసిన కోపల్లి ఫార్మా ఆవరణలో భారీ అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన అందరికీ తెలిసిందే, ఆ ఫార్మా కెమికల్ కంపెనీ లో నుండి వెలువడిన విష వాయువుల వల్ల ఆ చుట్టుపక్కల ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా... మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి సహకారంతో... మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ గురువారం జరిగిన కెమికల్ కంపెనీలో అగ్ని ప్రమాద పరిసర ప్రాంతాలైన మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, ఎస్సార్ నాయక్ నగర్, జనప్రియ అపార్ట్మెంట్స్ ప్రాంతాలలో హెల్త్ క్యాంప్ పెట్టాలని ఆస్పటల్ చైర్మన్ భద్రారెడ్డిని కోరగా స్పందించి శనివారం మెడికల్ క్యాంపుకు ఏర్పాటు చేసి,అన్ని సౌకర్యాలు కల్పించినందుకు చైర్మన్‌కి ధన్యవాదాలు తెలిపిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి. ఈ ప్రాంతంలో సుమారు 540 కుటుంబాలు మోడీ బిల్డర్స్ లో ఉన్నాయని, ఎవరికైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సహాయం తీసుకునేందుకు ఎవరైనా మల్లారెడ్డి హాస్పిటల్ లో ఉచితంగా ట్రీట్మెంట్ చేయించుకోవచ్చని సురేష్ రెడ్డి సూచించారు. అలాగే నివాస ప్రాంతంలోని బిల్డింగ్ లకు ఏమైనా నష్టం జరిగినా కంపెనీ వారు నష్టపరిహారం చెల్లించాలని యజమానియానికి సూచించారు. సరియైన నియమాలు పాటించని కొపల్లి ఫార్మా కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి వెంట స్థానిక నాయకులు, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, స్థానిక మహిళలు, తదితరులు ఉన్నారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్, కార్యదర్శులు రాజీనామా చేయాలని డిమాండ్



నవతెలంగాణ- మేడ్చల్

ఎంతో మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రముఖ సామాజిక కార్యకర్త ఎస్.సౌమిత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల తర్వాత రిలీజ్ చేసిన అరకొర నోటిఫికేషన్ల నిర్వహణలో టీఎస్పీఎస్సీ పూర్తిగా విఫలమైందన్నారు. క్వశ్చన్ పేపర్ లేకేజికి నైతిక బాధ్యత వహిస్తూ టీఎస్పీఎస్సీ చైర్మన్, కార్యదర్శి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే పీఆర్సీ నివేదిక ప్రకారం 2 లక్షల 91 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. పేపర్లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితోవిచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన అన్ని ఎగ్జామ్స్ పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ కోరారు. రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగుల జీవితంతో చెలగాటం ఆడుతున్న చైర్మెన్ జనార్ధనరెడ్డి, కార్యదర్శి, సభ్యుల ను తొలగించకుండా సీఎం కేసీఆర్ కాపాడుతున్నాడని ఆరోపించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DIST; AT; L.B. NAGAR
O.P.No. 356 of 2020

Between:
V.Vijaya Laxmi. ...Petitioner
And
MICRO Pack Pvt Limited.,Rep.by V.Panduranga Reddy, and others. ....Respondents.

To:
Respondent No.3.
P.Ramesh S/0 P.Mallaiah, Age: Major, Occ: Driver, RIO: H.No. 3-4-73/29, Lingampally, Barkathpura, Hyderabad.

Please take notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to 28.03.2023 for your appearance before this Hon'ble court therefore you are here by summoned to appear before the above cited Hon'ble court on 28.03_2023 at 10.30 a.m., either in person or throlgh duly instructed advocate failing which an exparte order will be passed against you.

"BY ORDER OF THE COURT'
A. SREEDAR REDDY,
Advocate.
R/O; H. No. 8-6-822, Christian Colony, Hastinapurarn, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE XVII ADDL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 1270 OF 2017

Between:
ICICI BANK
Rep.by its Authorized Officer, Hyderabad. ... Plaintiff
And
Kuditipudi Harinath Babu ... Defendant

To
Kuditipudi Harinath Babu,
R/O My Home Jewel Apartment,
In Sy.No.97,
Miyapur, Serlingampally Mandal,
Hyderabad. 500049
Defendant

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on 20.03.2023. You are hereby directed to appear before the Hon'ble XVII Addl Senior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on 20.03.2023 at 10.30 A.M., failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"
M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H.No.1-8-308/5/1,
No 301 & 302,
3rd Floor, Patigadda,
Begumpet, Hyderabad – 500 016.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MALKAJGIRI, AT: MALKAJGIRI.
O.S.No. 153 of 2023

BETWEEN:
1. S. ALEX,
2. S. Alice Angel ....Plaintiffs

AND

1. The Thahsildar, Mandal Revenue Office, Malkajgiri Mandal,
2. All Concerned. .....Defendants

To,
All Concerned

NOTICE

The above Suit is filed to declare the plaintiffs as legal heirs of their deceased father SAKI ISAAC, S/o Late S. Rayappa, who died on 22-08-2020. If any person/persons have any objections may appear before the above Court on 18-04-2023 at 10-30 AM, either in person or through their advocate, failing which the matter will be decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)
Counsel for Plaintiff
K. Govardhan Reddy,
Advocate,
H.No.1-6-430/ 1, zamisthanpur, Musheerabad, Hyderabad-500020, (Cell No. 98481 38076)

FORM 32
Notice of Appeal
In the Court of Hon'ble Metropolitan Sessions Judge
At Nampally
Criminal MP 195 of 2022

Between:-
A.N.Nirmala Rao,
D/o A.V.Narayana Swamy,
Occ: Housewife,
R/o 1-25-43,Gollaguda Kaman,
Bhudevinagar, Hyderabad ....Appeallent
And
Racha Jaya Kumar,
S/o Ramalingam, Occ: Business,
R/o Flat No:304 of the Legend Residency,
Kachiguda, Hyderabad .... Respondent

Notice is hereby given under Section 385 of the code of criminal Procedure that the afore said appeal made to this court by the appellant against the finding and sentence of the IISpl.Madistrate At: Hyderabad in calendar Case No:304 of 2017 will be heard at Nampally court 27 th on the day of March 2023

Ch.Omer Nathan
Advocate
Chambers at: G-3; Jewel Residency
H.No.: 10-3-64, 65; Teachers Colony,
East Marredpalli, Secunderabad-26.

IN THE COURT OF THE HON'BLE ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD.
O.S .No. 8 of 2019

Between:
V.Sampath Kumar & others, ...Plaintiffs
And
T.R.Krishna Mohan & others, ...Defendants

To
1.T.L.Soma Shekar S/o.Late T.Laxrnan Rao, aged about 51 years, Occ:Service,
2.T.Dilip Kumar S/o.Late T.J.Naidu, aged about 49 yrs, Occ:Service
3.T.Hanumanth Kumar S/o.T.Prabha Shanker aged apout 47 yrs,ccc:Service,
.....Defendants No.4,8 and 14
All R/o.H.No.8-1-18, market Street, Secunderabad,

NOTICE

Please take notice that the Plaintiffs herein filed the above suit against you and other aefendants for partition and seperate possession in respect of suit schedule property i,e., House bearing municipal No.8-1-18,adm.350 Sq.yards, situated at Market Street,Secunuerabad,bounded by: **North**:Part of H.No.8-1-18, **South**:H.No.8-1-19 and **East**:Road, **West**:H.N0.8-1-19. The above said matter is posted on 31-3-2023 for your appearence.
Therefore you are hereby informed to be present and appear before the Hon,ble Addl.Chief Judge, City Civil Courts Secunderabad, on 31-3-2023 at 10.30 A.M. either in person or through Advocate, or else the matter will be decided in y,ur absence.

//By order of the Court//
D.Ramulu,
Advocate,
13-117, Flat No .101,
P&T Colony, Dilsukhnagar, Hyderabad-5000 60-T.S. Cell No.9676141361

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT L.B. NAGAR
O.S.No. 962 OF 2022

BETWEEN:
Kolanu Rukkamma and 7 others ....Plaintiffs
AND
1). J.Kranthi Prasad S/o. Late J.Sadanandam
2). All Concerned. ....Defendants

Whereas the Plaintiffs filed the above suit for Declaration to declare them as the Legal Heirs and Successors of late Kolanu Yadi Reddy in respect of below mentioned schedule property. In the above suit, all concerned are hereby summoned to appear in this court in person or by an advocate on 04-4-2023 at 10:30 A.M, before this Hon`ble court and put their objection, if any. Take notice that in default of your appearance on the day above mentioned, the suit will be heard and determined on merits.

SUIT SCHEDULE PROPERTY

All that the Plot bearing No.98, 99 and 100, admeasuring 800 Sq.Yds in Sy.No736, situated at Nadergul Village, Balapur Mandal, under Badangpet Municipal Corporation, Ranga Reddy District and bounded by:
NORTH :: Plot NO.101,
SOUTH :: 20 Feet Wide Road
EAST :: 30 Feet Wide Road
WEST :: Plot No.95, 96 and 97

//BY ORDER OF THE COURT//
K.GOVIND REDDY
Advocate,
Flat No.202, Nagariya Apts, Vinay nagar colony, Saidabad, Hyderabad-59,
Ph: 9848681345.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE : RANGA REDDY DISTRICT, AT: L.B. NAGAR
O.P. No. 656 Of 2021

Between:-
Nakkaboina Mangamma s/o Narsimha, Aged about 53 years, Occ: Labour, R/o H. no. 2-109/A/80, APSEB Colony, Near Anupama Nagar, Ranga Reddy District. ....Petitioner
And
1. Koppula Vikram Reddy s/o Sai Reddy, Aged about 36 years, Occ: Pvt. Employee, R/o H. No. 1-110/A70, Gopal Reddy Nagar, Kondapur, Hafeezpet, Hyderabad.
2. Tata AIG General Insurance Co. Ltd, Rep by its General Manager, 2 nd floor, Premises 25&26, Kapadia Commercial Complex, Opp. Janalakshmi Bank (HO), Old Agra Road, Nashik Maharashtra-422002. ...Respondents

To
Koppula Vikram Reddy s/o Sai Reddy, Aged about 36 years, Occ: Pvt. Employee, R/o H. No. 1-110/A70, Gopal Reddy Nagar, Kondapur, Hafeezpet, Hyderabad.

Please take notice that the Petitioner has filed the MVOP against you the respondent no.1 and 2. The O.P is posted to 10-04-2023 for your appearances. You are required to appear before the Hon'ble II Addl. District Judge, At LB Nagar on 10-04-2023 at 10-30AM either personally or through Advocate, failing which the matter would be decided ex-parte.

// By Order of the court //
SRI. GURRAM VENKAT RAMANA
J. SUGUNA,
Advocates
Office: Plot No. 245, Nagarjuna Colony, Hasthinapuram, Hyderabad.
Phone No. 9912563725

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : MEDAK DISTRICT : AT SANGAREDDY
O.S.NO.1024 OF 2021

Between :
1. Smt. Veerboina Neelavathi W/o. Late Sri. V. Pentaiah, Aged about 67 years, Occ: House wife, R/o. H.No.736, Bharathinagar, LIG, Ramachandrapuram, Medak District - 502 032, T.S.
2. Smt. Chenmani Prasanna Rani, D/o. Late Sri V.Pentaiah, W/o. Ch. Chandra sekhar, Aged about 40 years, occ: Household, R/o. H.No.6-3-788/42, Durga nagar colony, Near Ganesh Temple, Ameerpet, Hyderabad.
3. Smt. Kota Padmaja, D/o. Late V. Pentaiah, W/o. K. Ravi Teja Chakravarthi, Aged about 38 years, Occ: House wife, R/o. H. No. 8-3-949/1/1/A, Near Kamma Sangam, Nagarjuna Nagar, Khairatabad, Hyderabad - 500 073, T.S.
4. Smt. Pusa Neelima, D/o. Late V. Pentaiah, W/o. P. Rama Krishna, aged 36 years, Occ: housewife, Yadagiri Colony, Yadagiri Theatre backside, champapet, Saidabad, Hyderabad - 500 059. T.S.
5. Mr. Veeraboina Mahesh Kumar, S/o. Late V. Pentaiah, Aged about 33 yrs, Occ: Pvt. Employee, R/o. H.No.736, Bharathi nagar, LIG, Ramachandrapuram, Medak District - 502 032. T.S. ....Plaintiffs
AND
1. The Tahsildar, Ramachandrapuram Mandal, Medak, T.S. & Others .....Defendants
To
Veeraboina Praveen Kumar, S/o. Yadaiah, Age : 44 years, Occ: Business, R/o. H.No. 8-3-231/B/367, B- Block, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad, T.S. ...... (Defendant No.3)

Whereas the above named Plaintiffs have filed the above suit against the Defendants to declare them as Legal heirs of late Sri. Veerboina Pentaiah and the matter is posted for any objection/s from any concerned. Hence, if any person/s is/are having any objections, claim in the above said case they may appear before the above said Hon'ble Court on 27-03-2023 at 10.30 A.M. either in person or through an advocate with all relevant documents, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
Sd/-
M/s.K. VINAY KISHORE YADAV
S. PRABHAKAR
Advocates
R/o.17-2-314/1/6/A, Hanuman Road, Poola Thota, Kurmaguda, Madannapet, Hyderabad -59

రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్న బీజేపీ

మళ్లీ వస్తే రిజర్వేషన్లు ఉండవు

- బీసీ జనాభా గణనకు కేంద్రం మోకాలడ్డు
- పోడు భూములకు, నివేశన స్థలాలకు పట్టాలివ్వాలి : ములుగు జాతాలో తమ్మినేని వీరభద్రం





బైక్ ర్యాలీ

జనచైతన్య యాత్రలో బైక్ ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది. రెడ్ షర్ట్స్ ధరించి యాత్రకు ముందు యువకులంతా బైక్‌లపై యాత్రకు స్వాగతం పలుకుతూ సభాస్థలికి చేరుకున్నారు. శుక్రవారం మహబూబాబాద్‌లో బస చేసిన నేతలు శనివారం ఉదయం బయలుదేరి మధ్యాహ్నం 12.20 గంటలకు ములుగు చేరుకుంది.

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని, రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రానికి చేరిన జనచైతన్య యాత్రలో భాగంగా జరిగిన బహిరంగ సభకు పార్టీ మండల కార్యదర్శి అమ్జద్ పాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. బీజేపీ అత్యంత ప్రమాదకరమైన పార్టీ అని, మళ్లీ అధికారంలోకి వస్తే దేశం దేశంలా వుండదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో సామాజిక న్యాయం కొరవడుతున్నదన్నారు. రిజర్వేషన్లను ఎత్తేస్తారన్నారు. బీజేపీ మతోన్మాద ప్రమాదంపై ప్రజలను చైతన్యపరచడానికి, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీని గద్దె దింపడానికే 33 జిల్లాల్లో సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాజ్యాంగంలోని మౌలిక అంశాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పక్కనపెడుతోందన్నారు. లౌకిక ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోందన్నారు. బీజేపీ హిందువుల పార్టీ అనుకుంటే పొరపాటేనన్నారు. హిందూ మతంలో 6 వేల కులాలున్నాయని, వీటిలోనూ అసమానతలున్నాయన్నారు. కుల, మతాలను రెచ్చగొట్టి పబ్బంగడుపుకుంటుందన్నారు.

కుల, మతాలు లేని దేశం కావాలని కమ్యూనిస్టు పార్టీలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రజలంతా సమానంగా వుండే సమాజం సాధించాలనేదే కమ్యూనిస్టుల ప్రయత్నమన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుల వ్యవస్థ వుండాలని కోరుతున్నాయని చెప్పారు. ఏ కులం వాళ్లు ఆ పనులే చేయాలని చెబుతున్నారన్నారు. కుల వ్యవస్థను సమర్థిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ నేతలు గోల్వాల్కర్, హెడ్గేవార్ పలు పుస్తకాలు రాశారన్నారు. వీరు రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని అమలు చేయాలని చెప్పారని విమర్శించారు.

దేశంలో బీసీ జనాభా గణన జరగలేదన్నారు. బీసీ జనాభా గణన చేపట్టాలని పార్లమెంటులో ఎంపీలు డిమాండ్ చేస్తున్నా ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదన్నారు. బీసీ జనాభా గణన జరిగితే పెత్తందారులకు అవకాశాలు తగ్గుతాయనే మోకాలడ్డుతున్నారని విమర్శించారు. బీసీ జనాభా గణన చేసే ఉద్దేశం లేదని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. విద్యుత్ రంగంలో సబ్సిడీలను ఎత్తేసే కార్యక్రమాన్ని మోడీ అమలు చేయబోతున్నారని చెప్పారు. 2022లో రైతుల ఆదాయాన్ని రెండింతలు చేస్తానన్న ప్రధాని మోడీ ఉన్న ఆదాయాన్ని తగ్గించేశారన్నారు. మార్కెట్‌లే లేకుండా చేసే విధంగా వ్యవసాయ బిల్లులను ప్రవేశ పెట్టాలని ప్రయత్నిస్తే దేశ వ్యాప్తంగా రైతాంగం ఉద్యమించడంతో తోకముడిచారన్నారు. బీజేపీ పాలనలో మహిళలపై లైంగికదాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తన పాలనలోని లోపాలను సరిదిద్దుకోవాలని తమ్మినేని సూచించారు. బీజేపీకి వ్యతిరేకంగా.. బలంగా నిలబడుతున్న సీఎంకు మద్దతివ్వాల్సిన అవసరముందన్నారు. అలా అని పోడు భూములకు, నివేశన స్థలాలకు పట్టాలివ్వకపోతే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లను పూర్తి చేసి ఇవ్వడంలో విఫలమయ్యారని, వెంటనే ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలన్నారు. నివేశన స్థలాలు కోటి మందికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత స్థలం వున్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. కోటి మందికి నివేశన స్థలాలు ఇవ్వకపోతే పోరాటం తప్పదన్నారు. 2006లో పోడు భూముల చట్టం వచ్చిందని, ఇప్పటి వరకు రాష్ట్రంలో అమలు చేయలేదన్నారు. వెంటనే ఈ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో సీఎం కేసీఆర్ సీపీఐ(ఎం), సీపీఐ మద్దతు అడిగారని, బీజేపీని ఓడించడానికి బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇచ్చామని చెప్పారు.

ములుగు జిల్లా వ్యాప్తంగా నీరివ్వాలి : వెంకట్‌రెడ్డి

పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పోడు భూములకు పట్టాలిస్తామని నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని, వెంటనే పట్టాలివ్వాలన్నారు. ములుగులో గతంలో పేదలకు ఇచ్చిన నివేశన స్థలాల పట్టాలను లాక్కున్నారన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబంధించి భూమి ఇచ్చిన నిర్వాసితులు 60 మందికి నేటికీ నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలోనే వున్న ములుగు జిల్లా వ్యాప్తంగా సాగునీరు ఇవ్వాలన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి క్రిష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబశివ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సూర్నపు సోమయ్య, సీపీఐ ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, సీపీఐ(ఎం) నాయకులు ఎండి గఫూర్, కోట రమేశ్, అల్వాల వీరయ్య, రవీందర్ పాల్గొన్నారు.



జన చైతన్య యాత్రకు జేజేలు

- ప్రత్యేక ఆకర్షణగా బైక్ ర్యాలీ
- పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, సీపీఐ నేతల సంఘీభావం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రారంభమైన జన చైతన్య యాత్ర శనివారం రెండో రోజు ముగిసింది. శుక్రవారం వరంగల్ లో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి యాత్రను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అనంతరం హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో యాత్ర కొనసాగింది. ఏ జిల్లాకు, ఏ ప్రాంతానికి వెళ్ళినా ఈ యాత్రకు జనం జేజేలు పలుకుతున్నారు. యాత్ర ముందు భాగంలో ప్రచార రథం, వందలాది మందితో ఉన్న బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తున్నది. రెండు రోజుల నుంచి ప్రజలు ఉత్సాహ పూరిత వాతావరణంలో పాల్గొంటున్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదం, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఇది సాగుతున్నది. రాజ్యాంగ రక్షణ ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకెళ్తున్నది. బీజేపీ విధానాలతో దేశానికి, రాజ్యాంగానికి, లౌకిక ప్రజాస్వామ్యానికి వస్తున్న ప్రమాదం గురించి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జన చైతన్య యాత్ర బంద నాయకులు పోతినేని సుదర్శన్ తోపాటు ఇతర నాయకులు చేస్తున్న ప్రసంగాలు ఆకట్టుకుంటున్నాయి. ఈ యాత్రకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డితోపాటు సీపీఐ, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించడం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నది. ఈ నెల 29 వరకు ఈ యాత్ర కొనసాగనున్నది.





నవచిత్రం



రాజేష్ దండా

మంచి సినిమా తీశాననే పేరొచ్చింది..

"సామజవరగమనా' కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. శ్రీ విష్ణు ఇంతవరకూ చేయని జోనర్. 'నువ్వు నాకు నచ్చావ్, నువ్వు లేక నేను లేను, గీత గోవిందం'లా ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ సినిమాని సమ్మర్ విడుదలకు ప్లాన్ చేస్తున్నాం. అలాగే సందీప్ కిషన్ 'ఊరు పేరు భైరవకోన' చాలా పెద్ద స్కేల్‌లో సూపర్ నేచురల్ ఫాంటసీగా చేస్తున్నాం. ఇందులో గ్రాండ్ విజువల్స్, మంచి ఫన్, పాటలతో పాటు అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయి. జులై లేదా ఆగస్ట్‌లో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాం' అని అన్నారు నిర్మాత రాజేష్ దండా.

సందీప్ కిషన్, వి.ఐ.ఆనంద్ కాంబినేషన్‌లో 'ఊరు పేరు భైరవకోన', శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు కాంబోలో తెరకెక్కిన 'సామజవరగమనా' చిత్రాలను హాస్య మూవీస్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పణలో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ రెండు చిత్రాల విశేషాల గురించి ఆయన మీడియాతో మాట్లాడుతూ, "స్వామిరారా' చిత్రంతో డిస్ట్రిబ్యూటర్‌గా నా ప్రయాణం మొదలైంది. 'కేరాఫ్ సూర్య', 'ఒక్క క్షణం, నాంది' సినిమాలకి కోప్రొడ్యూసర్‌గా చేశాను. 'నాంది' విడుదల తర్వాత మనమే ఎందుకు నిర్మాతగా చేయకూడదని అనిపించింది. ఆ సంకల్పంతోనే 'హాస్య మూవీస్' బ్యానర్ స్టార్ట్ చేశాను. అనిల్ సుంకరతో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన సపోర్ట్‌తో మరో రెండు సినిమాలు కూడా చేస్తున్నాను. మేం చేసిన 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' సినిమా కమర్షియల్ సక్సెస్ మాట పక్కన పెడితే మంచి సినిమా తీశాననే పేరు తీసుకొచ్చింది. ఆగస్ట్‌లో నరేష్‌తో సోలోగా ఒక సినిమా చేయబోతున్నా. 'సోలో బ్రతుకే సో బెటరు' ఫేం సుబ్బు దీనికి దర్శకత్వం వహిస్తారు. శ్రీవిష్ణుతో మరో సినిమా, సాయి ధరమ్ తేజ్‌తో, అలాగే 'నాంది' దర్శకుడు విజయ్ కనకమేడలతో కూడా ఓ సినిమా చేయాలనే ఆలోచన ఉన్నాను' అని చెప్పారు.



ఎన్టీఆర్, విశ్వక్‌సేన్

విశ్వక్ ఇక డైరెక్షన్ ఆపేయ్.. - ఎన్టీఆర్


హీరో విశ్వక్ సేన్ నటిస్తున్న తొలి పాన్ ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ'. ఈ చిత్రానికి ఆయన హీరో మాత్రమే కాదు దర్శకుడు, నిర్మాత కూడా. నివేదా పేతురాజ్ నాయిక. ఈ నెల 22న ఉగాది కానుకగా గ్రాండ్ ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా మాసీవ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు.

ఎన్టీఆర్ మాట్లాడుతూ,'ఈ వేడుకకు రావడం నా బాధ్యత. తక్కువ సమయంలో పరిణితి సాధించిన నటుడు విశ్వక్. ఇది అందరికీ సాధ్యపడదు. ఇప్పుడు తన దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవ్వాలి. ఎందుకంటే తను దర్శకత్వం ఆపేయాలని కోరుకుంటున్నాను. బయట చాలా మంది దర్శకులు ఉన్నారు. కొత్తకొత్త వాళ్లకి విశ్వక్ లాంటి వారు అవకాశాలు ఇవ్వాలి. అలాంటి వాళ్ళని చూసి, మేము వాళ్ళతో సినిమాలు చేయాలి. 'అన్నా ఈ సినిమా కోసం ఉన్నదంతా పెట్టేశాను.. మీరు ప్రీ రిలీజ్‌కి రావాలి' అని విశ్వక్ అన్నప్పుడు నాకు చాలా బాధేసింది. అలాగే సినిమాలు చేయాలనే తన పిచ్చి కూడా అర్థమైంది. ఇలాంటి వాళ్ళని ప్రోత్సహించాలి. ఉగాది పండగ రోజు విశ్వక్‌కి నిజమైన పండగ రావాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు.

'ఎన్టీఆర్ ఇక్కడికి వచ్చింది నా ఒక్కడి కోసం కాదు. ఆయన అభిమాని కోసం, ఇచ్చిన మాట కోసం. నాకు తోడుగా ఎన్టీఆర్ అన్నని దేవుడు పంపించాడు. నాకు బ్లాక్‌బస్టర్ స్టార్ అయిపోయింది. నందమూరి అభిమానులందరికీ కృతజ్ఞతలు. నా ప్రాణం, డబ్బులన్నీ పెట్టి చేసిన సినిమా ఇది. ఉగాదికి వస్తున్న ఈ సినిమా జస్ట్ ఫిల్మ్ కాదు. విశ్వక్ సేన్ 2.0. ఉగాది రోజున ప్రతి ఒక్కడి సీట్ షేక్ అవుతుంది' అని హీరో విశ్వక్ సేన్ అన్నారు.

24న విధ్వంసానికి రెడీ

జాన్ విక్: చాప్టర్ 4.. ఈ ఏడాది విడుదలైన అమెరికన్ నియో-నోయిర్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం. దీనికి చాడ్ స్టాహెల్స్‌కి దర్శకత్వం వహించారు.
షే హట్టెన్, మైఖేల్ ఫించ్ రాశారు. 'జాన్ విక్' సీక్వెల్: చాప్టర్ 3 - పారాబెల్లమ్, ఇది జాన్ విక్ ఫ్రాంచైజీలో నాల్గవ విడత. కీను రీవ్స్ 'జాన్ విక్: చాప్టర్ 4'లో తన పాత్రను మళ్లీ మళ్లీ 'బాబా యాగా'గా మార్చాడు.
నాల్గవ భాగం 2019 - 'జాన్ విక్: చాప్టర్ 3 - పారాబెల్లమ్'కి ప్రత్యక్ష సీక్వెల్. జాన్ విక్ ఫ్రాంచైజీలో పెద్ద చిత్రంగా గుర్తింపు పొందింది. కొత్త అధ్యాయం విక్ ప్రపంచం కొత్త శకంలోకి ప్రవేశిస్తుంది. బాబా యాగా తన ఘోరమైన పోరాట పరాక్రమం, పోరాట నైపుణ్యాలతో తన శత్రువులపై విధ్వంసం సృష్టించడానికి సిద్ధమయ్యాడు. దిలయన్స్‌గేట్, పివిఆర్ పిక్చర్స్ 'జాన్ విక్: చాప్టర్ 4'ని ఈనెల 24న భారతీయ థియేటర్లలో విడుదల చేస్తున్నారు.



కీన్ రీవ్స్

మొదటి మూడు చిత్రాల విజయవంతమైన తర్వాత, అకా బూగీమాన్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తున్న గ్లోబల్ ఐకాన్ కీను రీవ్స్‌పై, అలాగే ఈ సినిమాపై విశ్వవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి.
'మేం ప్రపంచ నిర్మాణాన్ని విస్తరించాం. మునుపటి జాన్ విక్ చిత్రాలలో చాలా సరదాగా, ఊహించని పరిణామాలు, పాత్రలు ఉన్నాయి. ఈ కథలో విన్‌స్టన్‌పై ప్రతీకారం తీర్చుకోవడంలో, విక్ ఏకైక మార్గాన్ని రూపొందించడంలో మాస్టర్ కీలక పాత్ర పోషిస్తాడు. అలాగే జాన్‌విక్ చర్యల తాలూకా కొత్త స్థాయిలు, కొత్త ఆయుధాలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తాయి. అన్నింటికి మించి అందరి అంచనాలను ఈ సినిమా తప్పకుండా అందుకుంటుందనే నమ్మకంతో ఉన్నాం' అని కథానాయకుడు కీన్ రీవ్స్ తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

- బీడీ కార్మికులకు 25 పని దినాలు కల్పిస్తాం : కామారెడ్డిలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ-కామారెడ్డి టౌన్/ఇంద్రవెల్లి

'మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడైన కానిస్టేబుల్ కిష్టయ్య ఈ ప్రాంతానికి చెందిన వాడే. కానిస్టేబుల్ కిష్టయ్య, శ్రీకాంత్ చారి, యాదయ్య సహా అనేక మంది విద్యార్థులు ప్రాణం కోల్పోతున్న నేపథ్యంలో సోనియాగాంధీ స్పందించి.. కాంగ్రెస్ పార్టీ చచ్చిపోతుందన్న విషయం తెలిసి కూడా తెలంగాణ ఇచ్చారు. సోనియా గాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం వచ్చింది.. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తే.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినట్టే' అని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో శనివారం జోడో పాదయాత్ర కొనసాగింది. ఉదయం సారంపల్లి నుంచి చిన్న మల్లారెడ్డి, కొట్టాలపల్లి రోడ్డు మీదుగా రాజంపేటకు చేరుకుంది. సాయంత్రం క్లాసిక్ గార్డెన్ రోడ్డు నుంచి కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వరకు రేవంత్‌రెడ్డి పాదయాత్ర కొనసాగింది. వర్షాన్ని లెక్కచేయకుండా నడిచారు. నిజాంసాగర్ చౌరస్తా వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలా శ్రీనివాస ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో షబ్బీర్ అలీ వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఇప్పుడు తనకు కూడా సన్నిహితుడే అని చెప్పారు. నియోజకవర్గంలో షబ్బీర్ బాయ్‌ని 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి 22 ప్యాకేజీ పనులు పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ, ఇల్లు లేని నిరుపేదల కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. అంతకుముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి గంప గోవర్దన్‌పై చార్జ్‌షీట్ విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో భాగంగా మల్లారెడ్డి గ్రామంలో రేవంత్ రెడ్డి బీడీ కార్మికులను కలిసి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. బీజేపీ ప్రభుత్వంలో బీడీలను నిషేధిస్తామని మోడీ బిల్లు తీసుకొస్తే.. బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడి ఆపిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీడీ కార్మికులకు 25 రోజుల పని దినాలు కల్పిస్తామని, పెన్షన్లు ఇస్తామని బీడీ కార్మికులకు హామీ ఇచ్చారు.

ఇంద్రవెల్లికి చేరుకున్న భట్టి యాత్ర సంఘీభావం తెలిపిన ప్రజాగాయకుడు గద్దర్

ఆదిలాబాద్ జిల్లా బజారత్నూర్ మండలం పిప్పిరి గ్రామం నుంచి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర శనివారం ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి మండలానికి చేరుకుంది. సిరికొండ మండలం కొండాపూర్ నుంచి ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్, కేస్లాపూర్, ముత్నూర్, ఇంద్రవెల్లి మండల కేంద్రం వరకు కొనసా గింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాదయాత్రకు మహిళలు మంగళ హారతు లతో స్వాగతం పలికారు. 20 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రలో ప్రజా గాయకుడు గద్దర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. యాత్రలో సీఎల్పీ నేత దారి పొడవునా ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పార్ల మెంటులో ప్రతిపక్షం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తుందని, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ విషయంలో మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా రానూ నాయక్ వర్ధంతి సభలు : తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా రానూ నాయక్ వర్ధంతి సభలు నిర్వహించ నున్నట్టు తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రానూ నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీర మరణం పొందిన గిరిజన యోధుడు ఆయన అని గుర్తుచేశారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.


నవతెలంగాణ

అన్నదాత కష్టం నేలపాలు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెండు వేల ఎకరాల పంట నష్టం

- వికారాబాద్ జిల్లా మర్పల్లిలో తీవ్ర ప్రభావం
- న్యాయం చేస్తామని మంత్రుల హామీ
- ఖమ్మంలో మొక్కజొన్న, వరికి నష్టం

వికారాబాద్ జిల్లా మర్పల్లి ప్రాంతంలో ఏ రైతును మందలించిన బరువెక్కిన గుండెలతో తమ గోడును వెల్లబోసుకున్నారు. అకాల వడగండ్ల వర్షం అన్నదాత ఆశలను ఆవిరి చేసింది. పచ్చగా కళకళలాడుతున్న పంట జూసి మురిసిపోయిన రైతు మురిపం.. ఒక్కరోజు వ్యవధిలోనే చిన్నాభిన్నమైంది. చేతికొచ్చిన పంటను ప్రకృతి నేలమట్టం చేసింది. వడగండ్ల వానతో తన చెమట కష్టం కండ్ల ముందే పాడైపోవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. పంట సాగుకు చేసిన అప్పు తీర్చేది ఎలా అని ఆందోళన చెందుతు న్నారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకదాటిగా వడగండ్ల వర్షం పడటంతో వరి, మామిడి, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పంట నష్టంపై ప్రత్యేక కథనం.





వైరాలో నేలవాలిన మొక్కజొన్న చేనును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్, డీఏవో విజయనిర్మల తదితరులు

> ఎకరా రూ.30 వేల చొప్పున 50 ఎకరాల మామిడి తోటను కౌలుకు తీసుకున్నాం. కౌలు కింద. రూ. కోటీ 50 లక్షలు చెల్లించాం. పెట్టుబడికి మరో రూ. కోటీ ఖర్చయింది. మామిడి చెట్లు పూత దశ నుంచి పిందె దశలో ఉంది. ఈ సమయంలో వడగండ్ల వర్షం కురవడంతో పూర్తి స్థాయిలో పూత, కాత మొత్తం నేలరాలింది. తమకు చావు తప్ప మరో మార్గం లేదు.
>
> – తబీరేస్, ఇస్లాం, కౌలు రైతులు, వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం.

నవతెలంగాణ- రంగారెడ్డి, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధులు

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అకాల వడగండ్ల వర్షంతో సుమారు రెండు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి జిల్లాలో 1,003 ఎకరాల్లో వివిధ పంటలు తీవ్రంగా నష్టపోయాయి. అత్యధికంగా వరి పంట 787 ఎకరాల్లో దెబ్బతింది. వికారాబాద్‌లో 893 ఎకరాల్లో రూ.48.22 లక్షల విలువ గల పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి జిల్లాలో వరితో పాటు 139 ఎకరాల్లో కూరగాయ పంటలు దెబ్బతిన్నాయి. రంగారెడ్డిలో జిల్లాలోని యాచారం, మంచాల, అమనగల్ మండలాల్లో సుమారు 849 ఎకరాల్లోని వరి, టమటా, మామిడి పంటలు రూ.50 లక్షల నష్టం వాటిల్లింది. వికారాబాద్ జిల్లాలో మర్పల్లి, మోమిన్‌పేట్ మండలలోని 15 గ్రామాల్లో అత్యధికంగా ఆస్తినష్టం వాటిల్లింది.

వంద శాతం నష్టం..

మర్పల్లి మండలంలోని మర్పల్లి కాలన్ గ్రామం, కోట్‌పల్లి మండలంలో కోట్‌పల్లి గ్రామాల్లో పంటలు వందశాతం నష్టపోవడంతో ఇక్కడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా మామిడి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల వర్షం పడటంతో మామిడి కాయలు మొత్తం రాలిపోయాయి. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కాగా, శుక్రవారం మర్పల్లి మండలంలో మంత్రులు సబితాఇంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డిల బృందం పర్యటించింది. పంట నష్టం అంచనా వేసి, రెండ్రోజుల్లో అందజేయాలని అధికారులను ఆదేశించింది. రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది.

> **వడగండ్లు మా బతుకును ఆగం చేసింది**
>
> నాలుగు ఎకరాల్లో టమాటా, ఒక ఎకరా కాలీఫ్లవర్ సాగు చేశా. రూ.మూడు లక్షల పెట్టుబడి పెట్టాను. సుమారు రూ.పది లక్షలకు పైగా దిగుబడి వస్తోందనుకున్నా. వడగండ్ల వర్షంతో పంటలన్నీ పూర్తిగా నేలమట్టమయ్యాయి. పంట సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచడం లేదు.
>
> – శ్రీనివాస్, కూరగాయాల సాగు రైతు

ఖమ్మంలో నేలకొరిగిన మొక్కజొన్న, వరి

అన్నదాతను అకాలవర్షం ఆగమాగం చేసింది. ఖమ్మం జిల్లాలో ఈదురుగాలులు, వడగళ్లు, పిడుగులతో కూడిన వర్షం కురవడంతో పలుచోట్ల పంటలకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా మొక్కజొన్న, మామిడి, వరి, మిర్చి పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో అత్యధిక పంటనష్టాలు వాటిల్లాయి. వర్షాలకు దెబ్బతిన్న పంటలను వైరా ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి విజయనిర్మల, ఇతర వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. వైరా మండలం ఖానాపురం, రెబ్బవరం ప్రాంతాల్లో నేలవాలిన మొక్కజొన్న చేలను చూశారు. మొత్తంగా జిల్లాలో 9130 మంది రైతులకు చెందిన 18,826 ఎకరాల్లో మొక్కజొన్నకు నష్టవాటిల్లినట్టు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. 31 రైతులకు చెందిన 53 ఎకరాల్లో పెసర పంట నీటిపాలైనట్టు చెబుతున్నారు. అలాగే పిందె, కాయ దశలో ఉన్న మామిడి నేలరాలింది. భారీ వర్షంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి జేకే 5 ఓసీలో బగ్గు వెలికితీత పనులు నిలిచిపోయాయి. జిల్లాలో రెండు లక్షల ఎకరాల్లో వేసిన వరిలో అత్యధికం పొట్టదశలో ఉంది. 80వేల ఎకరాల్లో వేసిన మిర్చి కోత, కల్లాల్లో ఆరబోసి ఉంది. వరి పనలు నేలకొరగగా.. మిర్చి వర్షార్పణం కాకుండా కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడ్డారు. అయినప్పటికీ పలు ప్రాంతాల్లో నీటిపాలైంది.

> **రెండు ఎకరాల పంట నేలవాలింది**
>
> గీ పంటే నాకు బతుకుదెరువు అనుకున్నా. పస్తులుండి పంటకు పెట్టుబడి పెట్టిన. చేతికి వచ్చిన పంట నేల పాలైంది. ఏమి చేయాలో దిక్కుతోచడం లేదు. మా గోస చూసి మమ్మల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.
>
> – నజీర్, మొక్కజొన్న రైతు మర్పల్లి

పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్

- బేషరతుగా క్షమాపణ చెప్పాలి : రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలంటూ అసలు కోరనేలేదని కేంద్ర జల్ శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. ఆయన తప్పుడు ప్రకటనను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాస్తవాలతో కూడిన తాజా ప్రకటనను పార్లమెంట్ లో ప్రకటించాలని, లేదంటే మంత్రిపై పార్లమెంట్ లో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని వినోద్ కుమార్ హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాల్సిందేనని వినోద్ కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టు, కృష్ణా నదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మిస్తున్నందున ఈ రెండు ప్రాజెక్టుల్లో ఏదో ఒక దానికి జాతీయ హోదా ఇవ్వాలని 2018 జూలై 20న తాను కరీంనగర్ ఎంపీగా పార్లమెంటులో ప్రధాని మోడీ సహా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్టు తెలిపారు. తన మాటలు పార్లమెంటు రికార్డుల్లో ఉన్నాయని వాటిని తెప్పించుకుని వింటే వాస్తవాలు తేలతాయని స్పష్టం చేశారు.

19న మండల కేంద్రాలలో ధర్నా

- కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం
- టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వివిధ పరీక్ష పేపర్ల లీకులకు నిరసనగా ఈనెల 19న మండల కేంద్రాల్లో ధర్నాలు.. .కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం చేయాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇంటర్ పరీక్ష పత్రాల లీక్‌తో పాటు సింగరేణి పరీక్ష పేపర్లు, ఎస్సై, కానిస్టేబుల్స్ పరీక్ష పేపర్లు, గ్రూప్ 1 పత్రాలు లీకయ్యాయనీ, అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. తాజాగా టీఎస్‌పీఎస్సీ టౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్‌కు ప్రభుత్వ నిర్లక్షానికి పరాకాష్ట అని విమర్శించారు. పేపర్ల లీకులకు బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో యువత, విద్యార్థి, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

రాంగోపాల్‌వర్మపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎంపీ వి హనుమంతరావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాగార్జున యూనివర్సిటీలో మహిళలను ద్దేశించి దర్శకుడు రాంగోపాల్‌వర్మ మాట్లాడిన మాటలు సరికాదని మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు. ఏపీ ప్రభుత్వం ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వీహెచ్ విలేకర్లతో మాట్లాడారు. రాంగోపాల్‌వర్మ వ్యాఖ్యలపై సినిమా పరిశ్రమకు చెందిన వారెవరూ స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ను ఇలాగే వదిలేస్తే మహిళను అవమానించడం ఆనవాయితీగా మారుతుం దని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి లేఖను రాసినట్టు తెలిపారు. మహిళ సంఘాలు కూడా వర్మపై కేసు పెట్టాలని కోరారు.

నిరుద్యోగులు ధైర్యం ఉండాలి

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిరుద్యోగులు ధైర్యంగా ఉండాలనీ, ఆత్మహత్యలకు పాల్పడొద్దని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని నోటిఫికేషన్లు వేస్తామని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్ల మాట్లాడారు. టీఎస‌పీఎస్సీ విజయాలను ప్రభుత్వ విజయాలుగా చెప్పుకున్నప్పుడు...టీఎస్‌పీఎస్సీలో జరిగిన తప్పులు ప్రభుత్వం తప్పులు కాదా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల జిల్లాకు చెందిన నిరుద్యోగి నవీన్ ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నవీన్ కుటుంబ సభ్యులను ఎవరు కలవకుండా కేటీఆర్ మేనేజ్ చేశా రని విమర్శించారు. పేపర్ లీక్ కాకుండా ఉండేందుకు సాంకేతికత అంశాల ను కల్పించాల్సిన బాధ్యత ఐటీ డిపార్టుమెంట్‌కు లేదా? అని ప్రశ్నించారు. బండి సంజయ్ అంటే ఎవరనే పరిస్థితి కరీంనగర్‌లో ఉందన్నారు. నవీన్ ఆత్మహత్యపై బీజేపీ వైఖరి ఏంటో చెప్పాలన్నారు.


ఎన్‌ఎమ్‌డీసీ సీఎమ్‌డీగా ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎమ్‌డీసీ) చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి ఎన్ శ్రీధర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన సింగరేణి కాలరీస్ సీఎమ్‌డీగా పనిచేస్తున్నారు. ఎన్‌ఎమ్‌డీసీ సీఎమ్‌డీ పోస్టుకు మొత్తం ఏడుగురు అభ్యర్థులు పోటీ పడగా, కేంద్ర పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డు శ్రీధర్ పేరును ఖరారు చేసింది. ఆయన సుదీర్ఘకాలంగా సింగరేణి సీఎమ్‌డీగా కొనసాగుతున్న విష యం తెలిసిందే. ఆయన హయాంలో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణా, విద్యుదుత్పత్తి సహా పలు అంశాల్లో అభివృద్ధిని సాధించింది.

మళ్లీ పెరుగుతున్న కోవిడ్ కేసులు

- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ: మళ్లీ కోవిడ్ విజంభిస్తోంది. గడచిన 24 గంటల్లో 800 కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ శనివారం వెల్లడించింది. గత నాలుగు నెలలకంటే ఇప్పుడే అత్యధికంగా నమోదవుతున్నాయని ఆరోగ్యశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా దేశంలో 841 కోవిడ్ ఇన్ఫెక్షన్స్ ఉన్నాయని, ప్రస్తుతం యాక్టివ్ కేసులు 5,389కి చేరిందని ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి. తాజాగా నమోదైన కేసుల సంఖ్యతో వైరస్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 4.46 కోట్ల మందికి వైరస్ సోకిందని ఆరోగ్యశాఖ తెలిపింది. ఇక కరోనాతో కేరళలో ఇద్దరు, జార్ఖండ్‌లో ఒకరు, మహారాష్ట్రలో ఒకరు మతి చెందినట్టు ఆర్యోమంత్రిత్వశాఖ వెల్లడించింది. కాగా, కేంద్ర ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం.. కేరళ, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లోనే కరోనా కేసులు అత్యధిక సంఖ్యలో నమోదవుతున్నాయి. ఫిబ్రవరిలో సగటున రోజువారీ 112 కోవిడ్ కేసులు నమోదవ్వగా.. మార్చి నెలలో సగటున 626 కేసులు నమోదవుతున్నాయి. ఒక్క మార్చి నెలలోనే కోవిడ్ కేసుల సంఖ్య సుమారు ఆరు రెట్లు పెరిగింది. అయితే కోవిడ్ రికవరీ రేటు 98 శాతం, మరణాల రేటు శాతం 1.19 శాతంగా నమోదవుతుందని ఆరోగ్యమంత్రిత్వశాఖ వెబ్‌సైట్ సూచిస్తుంది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 220.64 కోట్ల డోసులను వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా ప్రభుత్వం అందించినట్లు వెబ్‌సైట్ పేర్కొంది.

మద్యం బాటిల్‌పై రూ.10 కౌ సెస్

- హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హిమాచల్‌ప్రదేశ్: హిమా చల్‌ప్రదేశ్ ప్రభుత్వం మందు బాబులకు షాక్ ఇచ్చింది. ఒక్కో మద్యం బాటిల్‌పై కౌ సెస్ (ఆవు ల సుంకం) కింద రూ.10 సెస్ విధిస్తున్నట్టు బడ్జెట్‌లో పేర్కొంది. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా అదనంగా రూ.100 కోట్లు వస్తా యని అంచనా వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ సెస్‌ను విధిస్తున్నట్టు సీఎం సుఖ్ విందర్ సింగ్ సుఖు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్ రూ.53,413 కోట్లుగా ఉంది.

నాలుగేళ్ల బాలుడిపై కోవిడ్ కేసు

- కొట్టివేయాలని కోర్టు ఆదేశం

బీహార్ : బెయిల్ కోసం నాలుగేళ్ల బాలుడు కోర్టును ఆశ్రయించిన ఘటన బీహార్‌లోని బెగుసరాయ్ జిల్లాలో చోటుచేసుకుంది. 2021 ఏప్రిల్‌లో రెండేళ్ల వయసున్న బాలుడు సహా 8 మంది కంటైన్‌మెంట్ ప్రాంతంలో పెట్టిన బారికేడ్లు తొలగించడం ద్వారా కోవిడ్ వ్యాప్తికి కారణమయ్యారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ బాలుడి తల్లికి ఈ కేసు విషయం గురువారమే తెలిసింది. దీంతో బెయిల్ కోసం తన కుమారుణ్ని వెంటబెట్టుకుని కోర్టుకు రాగా, బెగుసరాయ్ కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. చిన్నారిపై ఇలాంటి కేసు పెట్టడానికి, బెయిల్ ఇవ్వడానికి ఎటువంటి నిబంధనలు లేవని తెలిపింది. బాలుడిపై కేసు కొట్టివేయాలని పోలీసులను ఆదేశించింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు ఆర్‌బీఐ జరిమానా

ముంబయి : ప్రముఖ గృహ రుణాల జారీ సంస్థ హెచ్‌డీఎఫ్‌సీకి రిజర్వ్ బ్యాంక్ షాక్ ఇచ్చింది. పలు నిబంధనలు ఉల్లఘించినందుకు గాను రూ.5 లక్షల జరిమానా విధించింది. 2019-20లో కొంతమంది డిపాజిటర్ల మెచ్యూర్డ్ డిపాజిట్లను కంపెనీ వారి నిర్దేశిత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయకపోవడంపై ఆర్‌బీఐ నోటీసులు జారీ చేయగా.. హెచ్‌డీఎఫ్‌సీ ఇచ్చిన వివరణ సంతృప్తి పర్చలేదు. దీంతో ఆ బ్యాంక్‌పై జరిమానా వేసింది.

భారత వృద్ధి 6శాతం లోపే :ఓఈసీడీ అంచనా

న్యూఢిల్లీ : వచ్చే ఆర్థిక సంవత్సరం (2023-24)లో భారత వృద్ధి రేటు ఆరు శాతం దిగువనే చోటు చేసుకోనుందని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) అంచనా వేసింది. ద్రవ్య పరపతి కఠిన నిర్ణయాలు, ఆర్థిక వ్యవస్థ రికవరీ వల్ల తర్వాతి ఏడాది 2024-25లో 7 శాతం పెరుగొచ్చని ఓఈసీడీ తన 'ఫ్రాగిల్ రికవరీ'లో పేర్కొంది. ప్రస్తుత మార్చితో ముగియనున్న ఏడాదిలో 6.9 శాతం పెరుగదలను అంచనా వేసింది. గత మూడు త్రైమాసికాలుగా దేశ జీడీపీ క్రమంగా పడిపోతున్న విషయం తెలిసిందే. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో ఏకంగా 4.4 శాతానికే పరిమితమయ్యింది. సెప్టెంబర్ త్రైమాసికంలో 6.3 శాతంగా, జూన్ త్రైమాసికంలో 13.5 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే.

ఓయోలో మరో 150 ప్రీమియం హోటళ్లు

హైదరాబాద్ : ఆతిథ్య వేదిక ఓయో కొత్తగా హైదరాబాద్‌లో 150కు పైగా ప్రీమియం హోటళ్లను జోడించనున్నట్టు తెలిపింది. 2023కి గాను ఈ లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు పేర్కొంది. నగరంలోని కీలక ప్రాంతాల్లోని తమ ప్రీమియం హోటళ్ల బ్రాండ్లలో టౌన్‌హౌస్ ఓక్, టౌన్‌హౌస్, కలెక్షన్ ఓ, క్యాపిటల్ ఓ ఉండనున్నాయని పేర్కొంది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లకిడీకాపూల్, ఎయిర్‌పోర్ట్ చుట్టు పక్కల ప్రాంతాల్లో విస్తరణపై దృష్టి పెట్టినట్లు పేర్కొంది. గతేడాది అక్టోబర్ - డిసెంబర్ కాలంలో దేశ వ్యాప్తంగా కొత్తగా 400 నూతన ప్రీమియం హోటళ్లను జోడించినట్లు పేర్కొంది.

ఉక్కు మంత్రిత్వ శాఖతో ఎంపిఎల్ గ్రూప్ ఒప్పందం



హైదరాబాద్ : మహాలక్ష్మీ ప్రొఫైల్స్ లిమిటెడ్ (ఎంపీఎల్) కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ సంస్థ పీఎల్‌ఐ పథకం కింద అవగాహన ఒప్పందం చేసుకున్నట్టు పేర్కొంది. దేశంలో స్పెషాలిటీ స్టీల్‌లను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడానికి ఉక్కు ఉత్పత్తిదారుల కోసం ప్రభుత్వం చొరవ తీసుకుందని ప్రశంసించింది. శనివారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే సమక్షంలో ఒప్పందం చేసుకున్నామని ఎంపీఎల్ గ్రూపు ఎండీ వినోద్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

బిఎండబ్ల్యు మోటారోడ్ శిక్షణ

హైదరాబాద్ : ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బీఎండబ్ల్యూ మోటోరాడ్ రైడర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఈ శిక్షణను మార్చి 18-19 తేదిల్లో వికారాబాద్ అడవుల్లో నిర్వహిస్తున్నట్టు తెలిపింది. తమ లెజెండరీ జీఎస్ శ్రేణీలో అసాధారణ సామర్థ్యాలను అస్వాదించేందుకు రైడర్లకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నట్టు తెలిపింది. తొలి రోజు 610 సీసీ కలిగిన బీఎండబ్ల్యూ జీఎస్ రైడింగ్, రెండో రోజు బీఎండబ్ల్యూ 310 జీఎస్ రైడర్లకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపింది.

రెడ్మీ 'స్మార్ట్ ఫైర్ టివి' ఆవిష్కరణ

హైదరాబాద్ : షావోమి భారత మార్కెట్లోకి రెడ్మీ స్మార్ట్ ఫైర్ టీవీ 32ను విడుదల చేసింది. దీని ధరను రూ.13,999గా నిర్ణయించింది. మార్చి 21 నుంచి ఇది ఆన్‌లైన్‌లో లభ్యమవుతుందని ఆ కంపెనీ తెలిపింది. దీన్ని ఓఎస్7తో ఆవిష్కరించినట్టు తెలిపింది. సౌకర్యవంతమైన స్ట్రీమింగ్ అనుభవాలను అందించే రీతిలో వైవిధ్యమైన పిక్చర్ ఇంజిన్, డాల్బీ ఆడియోను తమ శ్రేణిలో అత్యుత్తమ వినోద అనుభవాలను అందించేలా దీన్ని రూపొందించామని షావోమి ఇండియా ప్రొడక్ట్ డిప్యూటీ హెడ్ సుదీప్ సాహు తెలిపారు. వినియోగదారులకు అత్యుత్తమ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌ను అందించడంతో పాటుగా అత్యున్నత నాణ్యత , ఆవిష్కరణ మరియు అందుబాటు ధరల్లోని స్మార్ట్ టివి అనుభవాలను వినియోగదారుల మునివేళ్ల పై ఎంపిక అవకాశాలతో అందిస్తున్నామన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించొద్దు

- జనగణలో కులగణన చేపట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించొద్దనీ,జనగణనలో కుల గణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కోల జనార్దన్‌గౌడ్ అధ్యక్షతన బీసీ కుల సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో సామాజిక తరగతులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని కోరారు. సంపద సృష్టించటంలో మన వాటా ఉన్నప్పుడు..ఆ సంపదను పంచేటప్పుడు మన వాటా మనకెందుకివ్వరని ప్రశ్నించారు. పాలకులు చేస్తున్న అప్పుల్లోనూ వివిధ కులాల వాటా కడుతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బీసీలంటే భయపడుతున్నదని చెప్పారు. అందుకే కుల గణన చేయటం లేదని తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రైల్వే, బ్యాంకింగ్, ఎల్‌ఐసీ తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించొద్దని మోడీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలోని 70 కోట్ల మంది బీసీలు అభివద్ధి చెందకుండా భారతదేశం అగ్రదేశంగా ఎలా తయారవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హన్మంతరావు మాట్లాడుతూ నాగపూర్‌లో ఉన్న దుకాణం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వటానికి వ్యతిరేకమని చెప్పారు. దాన్ని కాదని మోడీ సర్కార్ బీసీలకు ఏమీ చేయలేరని విమర్శించారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లకోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కొదండరాం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల బీసీల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్నదని చెప్పారు. ఒక్క బీసీలకే కానీ, ఆర్థిక, సామాజిక బాధలు అనుభవిస్తున్న అన్ని తరగతులు ఏకమై ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాని పిలుపునిచ్చారు. ఎవరెంత మంది ఉన్నారనే విషయాన్ని తేల్చటంలో కేంద్రం ఎందుకు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని ప్రశ్నించారు. జనగణనకోసం పెద్ద ఉద్యమం రావాలన్నారు. లోక్‌సత్తా నాయకులు మన్నారం నాగరాజు మాట్లాడుతూ బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రెండు వేల కోట్లు కేటాయిస్తే..బండి సంజయ్, కె లక్ష్మణ్ ఆ అంశంపై కనీసం మాట్లాడలేదని తెలిపారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక శాఖ ఎందుకు ఏర్పాటు చేయటం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ, లోక్‌సత్తా, సీపీఐ(ఎంఎల్), ఆర్‌పీఐ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్ని ప్రసంగించారు. ఈ సమావేశంలో 12 తీర్మానాలు ఆమోదించారు. భవిష్యత్ పోరాటాన్ని ప్రకటించారు.

సీఎస్‌ఏ నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి

పోలీసు అధికారులకు సీఐడీ డీజీ ఆదేశాలు

- పిల్లలపై లైంగిక వేధింపులు పెరగడం పట్ల ఆందోళన
- అధికారులతో సమీక్ష జరిపిన మహేష్ భగవత్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు పెరగడం పట్ల సీఐడీ డీజీ మహేశ్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే కేసులకు సంబంధించి ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటీవలి కాలంలో సీఐడీలో చైల్డ్ సెక్సువల్ అబ్యూసివ్ (సీఎస్‌ఏ) కేసులు 44 నమోదు కాగా అందులో 31 కేసులకు సంబంధించి 42 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. పోలీసుల దృష్టికి రాని సంఘటనలు, పోలీసు కేసు పెట్టాలనే విషయంలో వెనుకంజ వేసే వారు కూడా ఉంటారని వారిలో తమకు న్యాయం జరుగుతుందనే భరోసాను కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని మహేశ్ భగవత్ అన్నారు. సున్నితమైన ఈ కేసుల దర్యాప్తులో అధికారులు కూడా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సినవసరం ఉన్నదని ఆయన తెలిపారు. కోర్టులకు ఈ కేసులలో చార్జిషీటులు సమర్పించే సమయంలో సైతం వాటిని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయపరంగా తగిన సూచన లు సలహాలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా సీఎస్‌ఏకు సంబంధించి అవి జరిగే విధానాలు, వాటిని అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలు, కేసుల దర్యాప్తు సందర్భంలో పాటించాల్సిన జాగ్రత్తలు, కేసులలో నేరస్థుల అరెస్టులకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కేంద్రం జారీ చేసిన సూచనలతో కూడిన మెటీరియల్స్‌ను రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్‌లకు అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఇప్పటి వరకు మంచి ఫలితాలను సాధించారని అన్నారు. కోర్టులలో పెండింగ్ ట్రయల్‌లో ఉన్న కేసుల పట్ల కూడా తగిన శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీఎస్‌ఏ కేసుల డీసీపీ స్నేహ మెహ్రా, సీఐడీ అదనపు ఎస్‌పీ హనుమంతరావు, డీఎస్‌పీ గుణశేఖర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈడీ ముందు హాజరుకాని ఎంపీ మాగుంట

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ ముందు విచారణకు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరుకాలేదు. మనీల్యాండరింగ్ వ్యవహారంలో 18న విచారణకు హాజరుకావాలని మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఈనెల 16న ఈడీ నోటీసులు ఇచ్చింది. శనివారం ఈడీ ముందుకు రావాల్సి ఉండగా ఎంపీ మాగుంట విచారణకు దూరంగా ఉన్నారు. ఆయన అన్న కుమారుడికి అరోగ్యం బాగోలేకపోవడంతో చెన్నై వెళ్లినట్టు తెలిసింది. ఈ కారణంగా విచారణకు హాజరుకాలేకపోతున్నట్టు ఈడీ అధికారులకు మాగుంట సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. మరో రోజు విచారణకు వస్తానని అందులో పేర్కొనట్టు సమాచారం. అయితే మాగుంట విజ్ఞప్తిపై ఈడీ కార్యాలయం నుంచి ఎలాంటి స్పందన లేదు.

మాగుంట రాఘవకు ఈనెల 28 వరకు కస్టడీ పొడగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ కుమారుడు మాగుంట రాఘవ రెడ్డి జ్యూడిషియల్ కస్టడీని సీబీఐ ప్రత్యేక కోర్టు ఈనెల 28 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో మనీల్యాండరింగ్ వ్యవహారంలో ఫిబ్ర వరి 10న రాఘవ రెడ్డిని విచారించిన ఈడీ అధికారులు, అనంతరం అదుపు లోకి తీసుకున్నారు. ఫిబ్రవరి 11న రాఘవ రెడ్డిని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరుచగా, 10 రోజులు కస్టడీ విధించింది. ఈ గడువు ముగియడంతో అదే నెల 20న కోర్టులో హాజరు పరుచగా14 రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

క్రెడిట్ సుస్సెపై యూబీఎస్ ఆసక్తి

- కొనుగోలుకు చర్చలు

జూరిచ్: ఆర్థిక బలహీనతల ను ఎదుర్కొంటున్న స్విజ్జర్లాండ్‌కు చెందిన క్రెడిట్ సుస్సెను కొను గోలు చేయడానికి బ్యాంకింగ్ దిగ్గజం యుబిఎస్ ఆసక్తి చూపు తోంది. ఇరు సంస్థల మధ్య చర్చ లు తుది దశలో ఉన్నాయని శనివారం పలు రిపోర్టులు వచ్చాయి. క్రెడిట్ సుస్సెను సంక్షోభం నుంచి బయటపడేయడానికి స్విస్ ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకొంటోంది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ వ్యాపారాలను మరో దిగ్గజ బ్యాంకింగ్ సంస్థ కొను గోలు చేసేలా ప్రయత్నిస్తోంది. క్రెడిట్ సుస్సెను మొత్తాన్ని లేదా కొన్ని వ్యా పారాలను కొనుగోలు చేసే అంశంపై సంప్రదింపులు చేస్తోంది. స్విస్ అధి కారుల మద్దతుతోనే యుబిఎస్ ముందుకు వచ్చింది. ఈ వారాంతంలో రెండు బ్యాంకుల బోర్డులు స్విస్ నేషనల్ బ్యాంక్, అక్కడి నియంత్రణ సంస్థ ఫిన్మాతో వేర్వేరుగా భేటీ అయి చర్చలు జరపనున్నాయని రాయిటర్స్ ఓ రిపోర్టులో తెలిపింది. ఆదివారం సాయంత్రం నాటికి దీనిపై స్పష్టత రాను ందని పేర్కొంది. ఆర్థిక ఒత్తిడిలో ఉన్న క్రెడిట్ సుస్సె 2021 ఫిబ్రవరి నుం చి ఇప్పటి వరకు 85 శాతం పతనమైంది. గత వారం అమెరికన్ సిలి కాన్ వ్యాలీ బ్యాంక్ పతనం తర్వాత క్రెడిట్ సుస్సెపై మరింత ఒత్తిడి పెరిగింది.

కొసరు

గాఢనీలిమలోకి తిరిగే ముందు
ఆకాశం పరిచే పసిడి వెలుగు
ఆదరాబాదరా ఉదయాలకు వీడ్కోలుగా
బస్ ఎక్కే పసివాడి తేనెపెదాల ముద్దు
రెండు ఆఫీస్ కాల్‌ల మధ్య
వెచ్చగా చేతుల్లో ఒదిగే కాఫీ
రెప్ప పడని పనిలో
కళ్ళపై చల్లగా తగిలే వేళ్ళూ
ఉరుకులుగా సాగే జీవితంలో నుండి
ఇష్టంగా కొసరుకునే క్షణాలకెంత అందం...
ఎన్నో చప్పుళ్ళ మధ్య
అనూహ్యంగా కొంత మౌనం
ఎంతో మౌనంలో నుండీ
దయగా ఓ పిలుపూ
మూయబోయిన కిటికిలో నుండి
మెల్లగా జారే వెన్నెల
నిదురపాకే కన్నులపైన
కలగా పరుచుకునే కవిత్వం
ఉరుకులుగా సాగే జీవితంలో నుండి
కొసరుగా వచ్చిపడే క్షణాలకెంత అందం...
గుప్పెడు మల్లెలతో పాటు
రెండు మరువపు రెబ్బలు
వేల ఆలోచనల నడుమ
హాయిగా తడిమే ఓ ఊహ
మరువని జ్ఞాపకాల తీవెల్లో
గుచ్చుకునే ఓ పాట
ఈ రోజుకీ రేపటికీ మధ్య
వెచ్చగా ఓ తోడు.
అయాచితమైతే బానే ఉంటుంది కానీ
అడిగితే కూడా దోషం లేదు
వ్యాపారానికి వెనుకాడని ఈ లోకంలో
జీవితాన్ని పుణికి కొసరడగడం
తప్పేమీ కాదు.

–మానస చామర్తి

నీలిపొద్దు పువ్వు



నచ్చిత్రాలను తెంపకచ్చి
నేలమీద సల్లినట్టు సెనిగపూలసోకుతో
సేనుసేనంతా సింగారాలుపోతావుంటే

ఆకుపసిమి ఆకాసాన
పొసుపు కాంతి సుక్కలు నడుమ
నిండుసెందమావ మాదిరి పకపకా నవ్వేటి
నా పుల్లెంటికల పిల్లా..!

అమ్మలక్కసెప్పే కూతుమాటలకు నవ్వీ నవ్వీ
నన్నో నవ్వులసెలమ చేసేదానా.!

వొంచిన నడుం పైకెత్తకుండా
సాలల్లో తొలికేసి తొవ్వీ తొవ్వీ
కలుపుదీసి కుప్పలేసినట్టే
దేసంనిండా...
మన్నులెత్తు పెరిగిపూడ్సిన యీ అవినీతికలుపుని
మన్సితనాన్ని కమ్మేసిన యీ రాజకీయ బోదగెడ్డిని
ఒడుపుగా పిడికిటబట్టికోసి పోగులెప్పుడేస్తావమ్మీ.!

చెనిగి తొవ్వాటంలో
సేవదిరిగిన నీ సేతులతో
కసువుకళ్ళలేరియేరీ కరుకుదేలిన
నీ బూడిదరంగు పిడికెళ్లతో
యీ అందేరపు ముండ్లు చేస్తున్న గాయాల్ని
యీ ఆంబోగపు పల్లేర్లు గుచ్చే సలపరింతల్ని
ఏర్లతోసహా యెప్పుడు తవ్విపారేస్తావమ్మీ!

అడ్డబలుపు గెడ్డితింటున్న దోపిడిదున్నలు
అందినకాడికి మేసిపోతుండాయి
అదిలించో బెదిరించో యెల్లగొట్టకపోతే
పొగరుబోతుగిట్టలకింద
చిదగాబొదగ నలిగిపోతున్న జనపదాల సేనూ
సేను లాంటి దేసం-దేశం లాంటి సేనూ
యామైపూడిస్తాయోయని తెగ దిగులుగున్నాదే.!

అమ్మీ..!
వొక తుపానొస్తేనే
ఇల్లూవాకిలి కయ్యాగాల్వ
యేమవుతాయోయని బలే యిదైపోయేటోళ్లం
దేసెమంతా ఇగబగాల మబ్బులుకమ్మి
కుటిలపిడుగుల యిసపువాన కురస్తావున్నా
ఇట్టా గొమ్ముగుండటం బాగుంటాదా?
అట్టా నోరు మెదపకపోడం మనిసిపుట్టకవుతాదా?

పొద్దుపువ్వును కొప్పులో బెట్టుకుని
పొద్దులొస్తం సేద్దెంసేసే చెమటగువ్వా
దిరిసాని చెట్టుమీద జెముడికాకి పాట వింటూ
నా ఎదసేను కవిగిట్లో సేదతీరే సెంద్రవంకా.!
ఇట్టా దుక్కిస్తున్న ఊళ్లను చూస్తూ
నీ సుక్కలరైకపై కవితెట్టా రాసేదమ్మీ!

సద్దెకూటినీళ్లు తాగేటప్పుడల్లా
యీ నేల దుఃఖాన్ని తలుచుకుంటూ
యెన్నితూర్లు తాంద్రచెట్టుతావ కుమిలిపోతిమో
యెన్నిమార్లు బాయిగుట్టకాడ బంగపోతిమో
మనం బుట్టిన మట్టికోసరం
మట్టిపై కూలిపోతున్న బతుకులకు
ఏదో ఒకటి జెయ్యాలని
సైగసైగ్గా సెంపల్ని ముద్దులాడేటపు గూడా
సత్తిబాసలెన్నో చేసుకుంటిమి గదా.!

దేసెమంత మరులుతో
నా భుజంకొమ్మలపై వాలే నీలికనుసోగల పిట్టా.!
దిగులులేని జాతికోసరం
దుఃఖంలేని ఊళ్లకోసరం
మనిసితనపు దోరణాలు
యీదీదిన కాపుగట్టడానికి
నా గద్దిపూల సేతులుసాపి పిలస్తావుండా
కాదనక వస్తావు గదూ..!
నా కవితెల రగస్యాన్ని
కండ్లలో దాపెట్టుకున్నదానా
కవితను రాసే సేతుల్ని
ముద్దుపెట్టుకుంటావు గదూ..!

– పల్లిపట్టు నాగరాజు

'ఉన్నత చదువు ఉంటేనే మంచి జీతం.. లక్షలు, కోట్లు పెట్టుబడి పెడితేనే సృజనాత్మక వ్యాపారం'.. ఇలాంటి అభిప్రాయం చాలామందికి ఉంటుంది. అది తప్పని నిరూపించారీ ఇద్దరు మిత్రులు. లక్షల జీతం సంపాదించే స్థితిని వదులుకొని తన ఆలోచనలు, తెలివితేటలనే పెట్టుబడిగా మలచి తమతో పాటు మరి కొంత మందికి ఉపాధి కల్పిస్తున్నారిద్దరు యువకులు సత్యవోలు కిరణ్‌కుమార్, సాయి చక్రవర్తి. వారి పరిచయ కథనమే ఈ వారం జోష్.

EARHOOK అనే యాప్ తెలుగులోనే కాకుండా వివిధ భాషల్లో తమిళం, హిందీ, కన్నడం వంటి భాషల్లోకి తీసుకొని రావాలనే ఆలోచనతో ఉన్నారు. ఇప్పటి వరకు యండమూరి, మంజూరి, చంద్రశేఖర్ ఆజాద్, మల్లాది, మధుబాబు వంటి పుస్తకాలను యాప్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనిలో ముఖ్యంగా ఇప్పుడు రాస్తున్న తరానికి ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారు. యాప్‌లో కథల్ని నవలలను ఆడియో రూపంలోకి అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీని ద్వారా మనం ప్రయాణంలో, పనిలో, చదవలేని స్థితిలో కూడా సాహిత్యాన్ని వినడానికి కూడా అవకాశం వుంది. ఆడియో రూపంలోకి తీసుకొచ్చి వాటికి సౌండ్ ఎఫెక్ట్ ఇస్తూ వినసొంపుగా తయారు చేస్తున్నారు.

ఈ ఆలోచన ఎలా వొచ్చింది?

ఒకానొక సందర్భంలో ఇంగ్లీష్ పుస్తకాలను చదువుతూ ఆడియో రూపంలోకి తీసుకురావడం చూశాము. ఆ క్రమంలో తెలుగులో ఇంత సాహిత్యం వుంది. దానిని ఎందుకు ఆడియో రూపంలోకి తీసుకు రాకూడదు అనే ఆలోచనతో తెలుగు సాహిత్యాన్ని ఇష్టంగ యాప్ ద్వారా



జాగ్రత్త (క్రైమ్), సనాతనం (దేవుళ్ళు), స్వదేశ్ (కరెంట్ ఎఫైర్స్), బయోగ్రఫీ (జీవిత చరిత్రలు), కితకితలు (కామెడీ) వంటి కాలమ్స్‌లో అనేక విషయాల్ని ఈ యాప్ ద్వారా అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా పని కూడా చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

ముఖ్యంగా ఈ యాప్ గురించి ఎక్కువగా తెలియాల్సి ఉంది. ఈ యాప్ ఒక సాహిత్య స్పర్శతో, ఆశవహక దృక్పథంతో ముందుకొచ్చింది. దీనిలో సాహిత్యాన్ని చదవడానికి, వినడానికి కొంత ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. దానిలో రూ.49తో గోల్డ్ ప్లాన్,

సినిమాలు.. స్నేహితులతో బాతాఖానీలు.. క్రికెట్ మ్యాచ్‌లు చూడటం.. వయసులో ఉన్న కుర్రాళ్లకు ఇలాంటి సరదాలు చాలానే ఉంటాయి. కానీ కిరణ్ కు రాయడమే ఓ సరదా, వ్యాపకం, ఇష్టం, అలవాటు, అన్నీ. తను చిన్న వయసులోనే రాయడం మొదలు పెట్టాడు. అప్పటి నుంచి అతగాడి కలం ఆగలేదు. ఏ మాత్రం ఖాళీ దొరికినా రాస్తూనే ఉంటాడు. తనలా రాస్తున్న ఎందరో యువకులకు చేయూత అందిస్తున్నాడు.

కథలు విందాం రారండోయ్!

రోజు రోజుకు కాలం రంగుల్ని పులుముకుంటుంది. మానవ జీవనం డిజిటల్ అద్దాల మీద అడుగులేస్తుంది. ఈ స్మార్ట్ యుగంలో పుస్తకాలు కూడా డిజిటల్ రూపంలోకి వస్తున్నాయి. ఇదొక శుభపరిణామం. పుస్తకాలు చదవడం తగ్గిపోతున్న ఒక స్థితిలో పుస్తకాలు యాప్‌ల ద్వారా అందుబాటులోకి రావడం చాలా గొప్ప విషయం.

పాఠకులు సాహిత్యాన్ని ఇష్టపడుతున్నారు. చదువుతూ వినడానికి ఆసక్తి చూపిస్తున్న కాలంలో సాహిత్యం కోసం యాప్‌లు, వెబ్‌సైట్‌లు పుట్టు కొస్తున్నాయి. దానిలో భాగంగానే EARHOOK యాప్‌ని అందుబాటులోకి తీసుకొచ్చారు. దాని ద్వారా కొత్తగా సాహిత్యం రాసే వాళ్ళకి చేయూతనిస్తూ, షార్ట్ స్టోరీస్, ఆడియో బుక్స్, ప్రత్యేకమైన కాలమ్స్ ద్వారా అనేక రూపాలను యాప్‌లో భాగస్వామ్యం చేస్తూ కొంత మొత్తంలో ఉపాధి కూడా కల్పిస్తూ తెలుగు సాహిత్యానికి వాళ్ళదైన తోడ్పాటును అందిస్తున్నారు. అసలు ఎందుకు ఈ సాహిత్యాన్ని యాప్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

పుస్తకం రాయడమంటే మాటలేం కాదు. కథయినా.. కవితైనా.. ఫిక్షన్ అయినా.. నాన్ ఫిక్షన్ అయినా.. ముందు కాన్సెప్ట్ ఎంచుకోవాలి. ఆలోచిస్తూ.. అందంగా అమరేలా రాయాలి. ఆ పుస్తకాన్ని అచ్చు వేయించాలి. వేసినదాన్ని అందరికీ చేరేలా మార్కెటింగ్ చేయాలి. ఎంత ప్రహసనం? ఒక్కదానికే ఇంత ఉంటే ప్రతి పుస్తకం ఎంత కష్టం. ఆ కష్టాన్ని కూడా తీర్చే పనిని భుజానికి ఎత్తుకున్నది Earhook.

తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. తెలుగులో చాలా సాహిత్యం దాగి వుంది. కొన్ని కొన్ని అందుబాటులో లేని పరిస్థితి ఉంది. వాటిని అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతో ఈ పనికి పూనుకున్నాం. దానికోసమే ఈ EARHOOK అనే యాప్‌ని రూపొందించాం.

వర్క్ షాప్ పెట్టాలనే ఆలోచన ఎందుకు వొచ్చింది?

నిజానికి EARHOOK అనే యాప్ ఉంది అని తెలియజేయడం మా ప్రధాన విధి. దీనితో పాటుగా సాహిత్యాన్ని ఎక్కువ మంది ఇష్టపడుతున్న వాళ్ళకి చేయూత నివ్వాలనే ఆలోచనతో ఈ వర్క్ షాప్ మొదలెట్టాం. దీనికి చాలా మంది ఆసక్తి చూపించారు. మూడు వర్క్ షాప్‌ల ద్వారా నేర్చుకొని కథలను మాకు అందించిన వాళ్ళు ఉన్నారు. ఆ విధంగా సంతోషం అనిపించింది.

ఈ యాప్ 2021 అక్టోబర్‌లో దసరా పండుగ సందర్భంలో విడుదల చేశారు. యాప్ ద్వారా బయట వర్క్ షాపులు నిర్వహించి కొత్త రచయిలను తయారు చేస్తున్నారు. దీనిలో అనేక మందిని భాగస్వామ్యం చేస్తూ దాదాపు మూడు వర్క్ షాప్‌లను నిర్వహించారు. దీనికి 'వ్యాఖ్య' అనే టైటిల్‌ను రూపొందించారు. ఈ వర్క్ షాప్‌లో ప్రధానంగా యండమూరి వీరేంద్రనాథ్, పెద్దింటి అశోక్, చంద్రశేఖర్ ఆజాద్, పొత్తూరు విజయలక్ష్మి ఆజాద్, పసునూరి మురళి కృష్ణ, గీతాంజలి, అయోధ్య మురలి వంటి పెద్ద వాళ్ళు వాళ్ళ వాళ్ళ అనుభవాల్ని కొత్త రచయిత లతో పంచుకున్నారు. దీనిలో భాగం గానే కొందరు కథలు కూడా రాశారు. వాటిలో కథలను కొన్ని ఈ యాప్‌లో రికార్డు చేశారు.

అంతే కాకుండా ఈ యాప్‌ని ఆధారంగా చేసుకొని చాలా కార్యక్రమాలకు పూనుకుంటున్నారు. దానిలో 'స్వర' అనే వాయిస్ ఆర్టిస్టల కోసం వర్క్ షాప్‌ను ఫిబ్రవరి 25న నిర్వహించారు. పాడ్ కాస్ట్‌లో తస్మాత్



రూ.365తో ప్రీమియం ప్లాన్‌ని తీసుకొచ్చారు. రూ.49 తో ఏడాది లో 5 కథల్ని, ఒక నవల, కథల సిరీస్ ని వినవొచ్చు. ఇది బావుంది అనుకుంటే మొత్తం యాప్‌ని ఏడాదికి గాను రూ.365తో పూర్తి మొత్తంలో వినవొచ్చు. ఇంతే కాకుండా కొత్త రచయితలను పరిచయం చేస్తూ వాళ్ళ నుండి ఇంటర్వ్యూ తీసుకొని వాళ్ళ కథల్ని పరిచయం చేస్తూ వాళ్ళు రాసిన కథల్ని ఆడియో రూపంలోకి అందిస్తున్నారు. దీనిని ఒక రచయిత బ్లాగ్‌గా 'వెలికోసన' శీర్షికతో నడుపుతున్నారు. ఇది నెలలో రెండు సార్లు ఉంటుంది. రాస్తున్న రచయితలను వాళ్ళ సాహిత్యాన్ని, వాళ్ళ రచనల్ని పాఠకులకు అందించడానికి ఈ పనిని మొదలెట్టారు. ఇది ప్రస్తుతం కొనసాగుతుంది.



సాయి చక్రవర్తి

సినిమా రంగంలో డైరక్షన్ డిపార్ట్మెంట్‌లో పని చేశాను. ప్రస్తుతం EarHook సంస్థ భాగస్వామిని. ఎప్పుడూ పాటలేనా, ఇకపై కథలు వినండి అని చెప్తూ, ప్రతీ కథను ఎంతో అద్భుతంగా రికార్డ్ చేసి appలో పెడుతున్నాం. తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. కిరణ్, నేను ఇద్దరం కలిసి డిటెక్టివ్ రిషి వంటి సినిమాలకు పని చేశాం. సాహిత్యం పట్ల ఆసక్తి, మక్కువతో ఈ యాప్ ని నడుపుతున్నాం.



సత్యవోలు కిరణ్ కుమార్

విప్రోలో ఉద్యోగం చేస్తూ రచయితగా మారాను. తరువాత టి.వి మీడియాలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేశాను. ఇప్పుడు EarHook సంస్థను స్థాపించి ఎంతో మంది కొత్త రచయితలకు నా వంతు ప్రోత్సాహం ఇవ్వాలని ఆశిస్తున్నాను. తెలుగు కథ ప్రతీ వ్యక్తి దగ్గరకు చేరాలన్న సంకల్పంతో ఈ సంస్థను స్థాపించాము. అందరి ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా ముందుకు అడుగు వేయాలని కోరుకుంటున్నాను. ఇప్పటివరకు మనిషి పలికింది ఏ మాట, వైకుంఠ పాళి, పిపాసి, మనసే ఓ మరీచిక, చినుకులు చేరని చోటు వంటి 7 నవలలు రాశాను. ప్రస్తుతం కుశ పబ్లికేషన్స్ ద్వారా పుస్తకాల్ని ముద్రిస్తున్నాం.

తొలి సారె

అప్పుడే
ఇంత పెద్దగైయ్యిందా అని అనిపిస్తుంటది
తొలిసారె పోసుకొని
దర్వాజకు నూనె రాసి, బొట్లు పెడుతున్న చెల్లెల్ని చూస్తే

'అయిదు అయిదు ఖర్జూరపండ్ల'
ఈ మంగళారతి పాట
చెల్లెలు ఎప్పుడు నేర్చుకుందో
నాకు తెల్వనే తెల్వదు

తొలి సారె అంటే మాటలా
అత్తకొయ్యాలి, ఆడబిడ్డకొయ్యలి
తల్లి నల్గురికి బట్టలు పెట్టాలి –అని
ఒక్క అక్షరం ముక్క కూడా చదువని అమ్మలు
ఒడిబియ్యమప్పుడు
ఎన్నెన్నో సదువులు సదువుతరు

నిజం మాట్లాడుకుంటే
ఉన్నోడు ఎన్నైనా పెడుతాడు కాని
లేనోడి పనే
కుడితిల పడ్డ ఎలుక తీరు

ఎన్ని పండుగలు వస్తలేవు
ఎన్నో పండుగలు పోతలేవు
ఆడబిడ్డకు పెడుతనే పోతావా అని
పసుపుబియ్యం కలిపిన చేతులు మాట్లాడుకుంటాయి
ఏ ఆడబిడ్డకైనా
తల్లిగారింటి మీద అధికారముందని
గుర్తుచేసేది ఒడి బియ్యమే

వేలకు వేలు ఇస్తేనే
బియ్యం పోసుకున్నట్టు కాదు.
ఏ ఆడబిడ్డైనా ఏం కోరుకుంటది ?
అయిదు కుడకలు, అయిదు పోకల నడుమ
అమ్మగారింటి ప్రేమలు
అయిదు దోసిళ్ళు, అయిదు పిడికిళ్ళ బియ్యంతో పాటు
అన్నదమ్ముల దీవెనలు

ఒడిబియ్యం వొండుకొని
నలుగురిని పిల్చుకొని పెట్టుకుంటున్నప్పుడు
అక్కల ముఖంలోని వెలుగు
ఏ సూర్యకాంతితో పోల్చనూ?

ఆస్తి కాద కొట్లాదని
అన్నం కాద కొట్లాదని అక్కలంతా
అయిదేండ్ల కొక్కసారి కొట్లాదేది
బియ్యం పడిపోతవనే

ఏ గుట్టకు పట్టిస్తే
ఆ గుట్టకు పోయే ఆడబిడ్డ
నోరు తెరిచి అడిగేది
ఒక్క ఒడిబియ్యాన్నే కదా!

– తగుళ్ళ గోపాల్, 9505056316

చందమామ కథ

అప్పటి దాకా అమ్మ పెట్టిన గోరుముద్దలు తిని వాలిపోతాను
నిద్రను మోసే మంచం మీదకి.
పిలుస్తాను 'అవా! ఓ కథ చెప్పు'

పని వల్ల
పొద్దున్నుంచి ఉపవాసముండాల్సొచ్చిన అమ్మ, గాజుల
సవ్వడి వినబడకుండా నీరసంగా
వచ్చి నా పక్కన కూర్చుంటుంది
ఎవరూ చెప్పకుండానే
నా తలని తన ఒళ్ళోకి లాక్కుంటుంది
తల నిమిరి బుగ్గపై ఒక ముద్దు పెడుతుంది.

"పేరు మర్చిపోయిన ఒక ఈగ కథనీ,
ఒకటి రెండు వెంట్రుకలు ఉన్న
ఇద్దరు రాణుల కథలని" చెబుతుంది.

ఆమె కళ్ళలోకి చూస్తూ
"ఇవేనా ఎప్పుడూ? కొత్త కథేమైనా చెప్పు' అంటాను.

ఒక నవ్వు నవ్వి
మురిసి
'సరే విను' అని జోకొడుతూ
తన చీర కొంగు నాపై విసురుతూ
ఓ కొత్త కథ మొదలెడుతుంది.

ఉంది
నా ఎడం భుజంపై రూపాయి బిళ్ళ ఆకారంలో,
బలంగా తయారు కాని
మెత్తని చర్మం
ఎవరో కాల్చితే కమిలినట్టు
అచ్చం చంద్రుడికుండే గుర్తులతో.

వేళ్ళతో దాన్ని వొత్తుతూ నిమురుతూ
కిటికీలోంచి
చిమ్మచీకటి మధ్య కనబడే చందమామని
చూపుడు వేలితో చూపిస్తూ
"ఇదిగో ఈ రూపాయి బిళ్ళంత
మచ్చుంది చూశావా! అది నీకు పుట్టుకతోనే వచ్చింది.
అదేంటో తెలుసా నీకు!
అదిగదిగో! అక్కడా ఆకాశంలో
కనబడుతోంది చూడు! చందమామ.
దాని తాలూకా గుర్తు ఇది. అంటే నువ్వు
చంద్రుడి స్నేహితుడివనమాట

నిన్ను రోజూ చూసి పోవడానికి, నీతో
దాగుడుమూతలు ఆడుకోవడానికి
ఆకాశంలో రాత్రులు ప్రత్యక్షమౌతున్నాడు అతను.
నీలాగే పగలు బడికెళతాడు.
అందుకే వస్తాడు చీకటి వేళల్లో
నువ్వు ఎటు వెళ్ళినా నీ వెనుకే వస్తుంటాడు
నీ దిక్కే చూస్తుంటాడు
నీకుంకో విషయం చెప్పనా!
నువ్వు ఈ గుర్తుని పట్టుకుని
చందమామని తలుచుకుని
ఏది కోరుకుంటే అది మాకిచ్చి నీకిమ్మంటాడు.
ఇప్పుడు అల్లరెక్కువ చేస్తూ
ఎందుకో మరి
అతణ్ణి ఏడిపించావంట.
నీతో పచ్చేలి అని నీతో ఎప్పుడూ మాట్లాడనని
ఏడుస్తున్నాడు.
ఆ కన్నీళ్ళే వెన్నెలలా రాలుతున్నాయి
అసలే నువ్వు చచ్చే అల్లరోడివి
నువ్వు అల్లరి మానేస్తే
తెస్తాడంట నీకు బోలెడు బొమ్మలు.
చందమామకి బొటనవేలు చూపించి
పిలువు వస్తాడు' అని కథనిక్కడ ఆపుతుంది.

నేను కథలోని చందమామని
నా పక్కన ఊహించుకుని రూపాయి
బిళ్ళంత మచ్చను నిమురుకుంటూ
కిటికీ ఆవల చూస్తాను
చీకటిపై పల్చటి వెన్నెల
మిణుకు మిణుకు మంటూ కిటికీలో పట్టినన్ని తారలు.
సన్నగా వినబడే పక్షుల పాట.
ఇటు తిరిగితే,
నిద్రాణమౌబోతున్న పసిపాపలా అమ్మ ముఖం.

– లిఖిత్ కుమార్ గోదా

(ఈ కవితలు ఆల్‌ఇండియా రేడియో ఆధ్వర్యంలో జరిగిన 'యువశోభ'లో చదివినవి)